
REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 13-2-59

జమీన్ రైతు

● ● ● 'జమీన్‌రైతు' జనకుని స్మారక సంచిక ● ● ●



నెల్లూరు వెంకటరామానాయుడు

జననం: 28-5-1891 ● మరణం: 7-2-1959

జమీన్ రైతు

సంపుటి 31 $ శ్రీ విలంబి మాఘ శుద్ధ షష్ఠి $ సంచిక 7

అశ్రు తర్పణం

'జమీన్ రైతు' జనకులు శ్రీ నెల్లూరు వెంకటరామానాయుడుగారు అస్తమించారనే కఠోరవార్త మావలెనే; అసంఖ్యాకులైన, వారి మిత్రులను, అభిమానులను దుఃఖ సాగరమున ముంచ గలదు.

సుఖమెరుగని, ఒక ప్రజాహిత జీవితం శాశ్వత విశ్రాంతిని పొందినది. 'జమీన్ రైతు' పితృహీనమైనది. మరెన్నో సంస్థలు ఒక ఆప్తుని కోల్పోయినవి.

రామానాయుడుగారు సంకల్పసిద్ధులు. ఆదర్శమూర్తులు. నిస్వార్థ నిరాడంబర ప్రజాసేవకులు. త్యాగధనులు.

వారు ప్రవేశించిన ప్రతివుద్యమము సాఫల్యత నొందినది; వారు చేపట్టిన ప్రతిసంస్థ శాశ్వతత్వాన్ని పొందినది. వారు ధన్యజీవులు.

దేశదాస్య విముక్తి పిపాసులై, శ్రీ నాయుడుగారు, కంకణం ధరించి, చిన్నవయస్సులోనే స్వరాజ్యశంఖాన్ని పూరించినారు, అకుంఠిత దీక్షతో ఆ వ్రతాన్ని అనుష్ఠించినారు. స్వాతంత్ర్య భానోదయాన్ని కన్నులార గాంచగలగడమే గాదు; స్వతంత్ర భారత దేశ పౌరుడుగా దాని అభివృద్ధిని పన్నెండేళ్లపాటు గాంచగలిగారు.

జమీన్దార్ల దుష్పాలనక్రింద చితికిపోతున్న రైతుకుటుంబాలను కన్నులారా చూచారు. వారి నిరంకుశత్వాన్నుండి జమీన్ రైతులకు విముక్తి కల్గించాలని సంకల్పించారు. ఉద్యమాన్ని ప్రారంభించారు. వెంకటగిరిలో వారు ఎలుగెత్తి చాటిన ప్రబోధం దశదిశలు వ్యాపించింది; ఒక్క మనరాష్ట్రంలోనే గాదు; యావద్భారత దేశంలో జమీన్దారీలను కుదిపివేసింది. జమీన్దారీల రద్దుకు ప్రప్రథమంగా ప్రబోధగీతం ఆలాపించిన నాయుడుగారు, తమజీవితకాలంలోనే, జమీన్దారీలకు చరమగీతం పాడ గలగడం వారి అదృష్టం.

జమీన్దారీ వుద్యమంనుండి వుద్భవించినదే 'జమీన్ రైతు' పత్రిక. పత్రికా నిర్వాహణలో వారుపడిన బాధలు, ఎదుర్కొన్న కష్టాలు సామాన్యములుగాదు. "నేనే ఎడిటర్, నేనే గుమాస్తా, నేనే జవాను, నేనే స్వీపరుగా తయారైనాను" అని శ్రీ నాయుడుగారు ఒక సందర్భంలో వ్రాసుకున్నారు. అది అక్షరాలా యదార్థం. వార్తాసేకరణ, రచన; చందాదార్లను చేర్పించుట, చందాలు వసూలుచేయుట; పత్రికకు కావలసిన ఇతర సరంజామా సేకరించుట అన్నీ వారొక్కరే నిర్వహించిన రోజులున్నవి. పత్రికలకు బిల్లు [illegible]టించిన రోజులు; ముద్రణాచక్రం తిప్పే [illegible]కుంటే, తానే స్వయంగా తిప్పిన [illegible] మరచిపోలేము. పత్రి సంక[illegible] [illegible]యుడుగారు ఆ కష్టముల [illegible] దానిని కేటి [illegible] [illegible]టే, తాను [illegible] [illegible] అవిచ్ఛిన్నంగా సాగిందా [illegible]ధాన్యమిచ్చారు. కాంగ్రెస్‌వాదిగా [illegible] [illegible]కర్శించుటకు కారణం యిది తప్పు; వారిలో సత్యాగ్రహంలో పాల్గొనాలనే కోర్కె, వుత్సాహం, వుద్రేకం లేక కాదు. దేశభక్తిలో, కాంగ్రెస్ సేవలో శ్రేయస్కర్లైన వారి కెవరికంటే నాయుడుగారు తీసిపోక పోయినా; కాంగ్రెస్ వాదిగా వారి జీవితంలో అదొకలోటుగానే వుండినది. కాని పత్రికకొరకు, వ్యక్తిగతంగా పొందవలసిన యశస్సును త్యాగంచేశారు.

'జమీన్ రైతు' తన తదనంతరంగూడా నిరాఘాటంగా సాగవలెననేది వారి సంకల్పం. అందువల్లనే పత్రికను, ప్రెస్సును, భవనాన్ని ధర్మకర్తల పరంచేసి, దాన్ని శాశ్వతీకరించారు. 'జమీన్ రైతు' యీనాడు నాయుడుగారికి శాశ్వత స్మృతిచిహ్నంగా నిలచింది.

పత్రికారచనలో వారు ఒక విశిష్ట మార్గాన్ని ప్రవేశపెట్టారు. "జమీన్ రైతు" కేవలం పల్లెటూరిపత్రికగా వుండాలనేది వారి ధ్యేయం. ఏవార్త చెప్పినా, ఏ సంఘటన వివరించినా, ఏ విమర్శ చేసినా పల్లెటూళ్లను, గ్రామీణులను దృష్టిలో పెట్టుకొనేవారు. అంతర్జాతీయ వ్యవహారాలు, దేశీయ సమస్యలు, రాష్ట్రవార్తలు ఒకవేళ తప్పిపోతే మిన్నకుండేవారుగాని, 'పల్లెటూళ్ళు' శీర్షిక లేకుంటే వారు సహించేవారుగాదు. "జాతీయ, అంతర్జాతీయ విషయాలలాంటి వాటికి ఎన్నో పత్రికలున్నాయి. పల్లెటూళ్ళను ప్రపంచానికి పరిచయంచేసే పత్రిక లరుదు. అందువల్ల మనం క్రిందివారికి ప్రాధాన్యత నివ్వాలి" అనేవారు శ్రీ నాయుడుగారు.

అక్రమాన్ని, అన్యాయాన్ని ఎదుర్కొనడములో తన కలాన్ని స్వేచ్ఛగా, ధైర్యంగా నడిపేవారు శ్రీ నాయుడుగారు. అన్యాయమనేది తనఆప్తులలోవున్నా వదిలేవారుగాదు. సున్నితంగా సునిశితంగా హెచ్చరించి తీరేవారు. తనకు తెలిసిన విషయాన్ని—అది ప్రజాశ్రేయస్సుకు సంబంధించినదైనప్పుడు—బ్రహ్మదేవుడొచ్చి పలుకుబడి వుపయోగించినా, దానిని ప్రచురించకుండా వుండేవారుగాదు. అందువల్లనే 'జమీన్ రైతు' అంటే ఒక రకమైన భయము, భక్తిగూడా ఏర్పడినవి. వ్యక్తులమీదవుండే రాగ విరాగాలు రచనా సమయంలో నాయుడుగారిలో ఎట్లా పోయేవో ఆశ్చర్యంకలిగేది. తీవ్రవిమర్శకు గురియైన వ్యక్తిగూడా ఆ విమర్శను మందస్మితంతో స్వీకరించేవాడు; వారి విమర్శ అంత సున్నితంగా, చమత్కారంగా వుండేది. అంతేగాదు తన కలంపోటుకు గురియయ్యే వారిపట్లగూడా నాయుడుగారు సహజ మిత్రత్వం నెరపేవారు. అందువల్లనే వారికి శాశ్వత విరోధులంటూ ఏర్పడలేదు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు నాయుడుగారికి ఆగర్భ రాజకీయ విరోధి. కాని రెడ్డిగారి షష్టిపూర్తి సమయంలో నాయుడుగారు 'జమీన్ రైతు' ప్రత్యేకానుబంధాన్ని ప్రచురించి వారిని గౌరవించారు. పత్రికా నిర్వహణలో వ్యతిరేకులపట్లగూడా నాయుడుగారు ప్రదర్శించిన వుదాత్తవైఖరి అలాంటిది.

—కొరవ 8 (సి) పేజీలో



శ్రీ రామానాయుడుగారి భౌతిక దేహం

'జమీన్ రైతు' జనకుని అస్తమయం

జమీన్ రైతోద్యమ కర్త, 'జమీన్ రైతు' పత్రిక స్థాపకులు, దేశభక్తులు, నిస్వార్థ నిరాడంబర ప్రజాసేవకులు, శ్రీ నెల్లూరు వెంకట రామానాయుడుగారు 6 తేది రాత్రి 3-30 గంటలకు (7 తేది సూర్యోదయాత్పూర్వం) మహోదయ పుణ్యఘడియల్లో దివంగతులైనారని తెల్పుటకు విచారిస్తున్నాము. చనిపోవు నాటికి వారి వయస్సు 68 సంవత్సరాలు.

శ్రీ రామానాయుడుగారు 1957 ఆగస్టు 17 తేది వుదయం శ్రీ కస్తూరిదేవి విద్యాలయ నూతనభవనాల నిర్మాణ కార్యకలాపాలను పరిశీలిస్తూ, పక్షవాతానికి గురియయ్యారు. ఆ నాటినుండి కోలుకోక, పడకలోనే వుంటూ, 18 మాసాల అనంతరం పరమపదించారు.

పక్షవాతం వారిని ఎక్కువ బాధించలేదు. అదొక్కటే అయివుండిన ఎప్పుడో స్వస్థత చేకూరియుండేది. కాని మధ్యలో యితర వ్యాధులు సంభవించి, శక్తిపూర్తిగా క్షీణించి, మానవప్రయత్నం నిరుపయోగమై, చివరకు మరణం తప్పలేదు. పక్షవాతానికి గురియైనరోజు మొదలు, స్వర్గస్థులైన ముందురోజువరకు చక్కగా మాట్లాడుతూ, మంచి స్మృతిలో వుంటూ వుండిరి. 6 తేది ఒక్కరోజుమాత్రం వారికి స్మృతితప్పి పోయింది; మాటనిల్చి పోయింది; కాని ఆస్థితిలో చివరి నిశ్వాసం వరకుగూడా అప్పుడప్పుడూ వారికి మనం చెప్పే మాటలు తెలుస్తూ, సంజ్ఞలతో సమాధానం చెప్తూవుండినారు. పక్షవాతానికి గురియైనా నాయుడుగారి జ్ఞాపకశక్తి ఏమాత్రం సన్నగిల్లలేదు. నలభైఏళ్లనాటి చిన్నసంఘటనగూడా వారిస్మృతిపథంలో క్రొత్తగా వున్నట్లు వారి సంభాషణలనుబట్టి తెలిసేది. పద్యాలు, శ్లోకాలు, పాటలు ఏమాత్రం తడుగులేకుండా చెప్పగలిగేవారు. శారీరకంగా దార్ఢ్యం రోజురోజుకు క్షీణించిపోవడంతప్ప, మానసికంగా ఎంతో బలంగా వుండినారు. వారిజ్ఞాపకశక్తి డాక్టర్లకే ఆశ్చర్యం గొలిపేది.

వారు వ్యాధిగ్రస్తులైయుండిన 18మాసాలు వారికి డాక్టరు శ్రీ చక్రవర్తుల రామయ్యంగారు, డాక్టరు శ్రీ కొండూరు రామకృష్ణమూర్తిగారి సహకారంతో చేసినసేవ అపూర్వమైనది, అనుపమానమైనదిగా చెప్పకతప్పదు. ఈ డాక్టర్లిరువురు నాయుడుగారికి తమవృత్తిధర్మంరీత్యా చికిత్సచేయలేదు. తమ ఆప్తబంధువుకు సేవించినట్లుగానే భావించారు. నాయుడుగారు ఏమాత్రం బాధపడకూడదని వారి సంకల్పం. అది అర్ధరాత్రిగాని, మట్టమధ్యాహ్నంగాని కబురుపోతే అక్షణంలో వాలి నాయుడుగారికి బాధానివారణ చేసే

—కొరవ 8 (డి) పేజీలో



నాయుడుగారి అంతిమ యాత్ర

- పేరు ప్రతిష్టలాశించని ప్రజాసేవకుడు,
- చిత్తశుద్ధిగల ప్రచారకుడు,
- అరుదైన తరహా పత్రికారచయిత,
- ఆర్తులకు సహాయపడిన వ్యక్తి

★

శ్రీ రామానాయుడు

—డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి

శ్రీ రామానాయుడుగారి అస్తమయాన్నిగూర్చి తెల్పుతూ మీరుపంపిన తంతి అందినది. వారు శారీరక బాధల నుండి విముక్తి పొందినారు; ప్రశాంతముగా కన్నుమూసినారు.

శ్రీ రామానాయుడు అచంచలమైన కార్యదీక్షగలవారు. తాను విశ్వసించిన ఆదర్శముకొరకు నిర్భయముగా పోరాడే వ్యక్తి వారు. అక్రమాన్నెదుర్కొనుటలో దేవుణ్ణి ధిక్కరించవలసివచ్చినా వెనుదీసేవాడుకారు. జమీన్ రైతోద్ధరణలో వారికృషి అనుపమానమైనది. గతించిన రోజులను వెనుదిరిగిచూచిన, జమీన్‌దారీ రైతులకు వారుచేసిన సేవ ఎంత మహత్తరమైనదా అనిపిస్తుంది. వారి వ్యాసములు, ప్రబోధగీతములు జమీన్ రైతులకు ఎనలేని ధైర్యాన్ని చేకూర్చినవి.

తెలుగు పత్రికారచనలో నాయుడుగారు శక్తివంతమైన ఒక శైలిని ప్రవేశపెట్టినారు. వారి రచనలు సామాన్యులకొరకు వుద్దేశింపబడినవి. చమత్కృతి, పదునుగలిగి, అప్పుడప్పుడు పద్యాలను మేళవించి ఒక విశిష్టమైన శైలిని వారు సృష్టించినారు. తప్పు చేసిన వారినెవరిని వారు వదలిపెట్టి ఎరుగరు. అజ్ఞాత రచయితల నెందరినో వారు ప్రోత్సహించినారు. చెఱసాలకెళ్లక పోయినా, స్వాతంత్ర్యోద్యమములో వారు సాహసోపేతముగా పనిజేసినారు. క్లిష్టమైన ఎన్నికలలో కాంగ్రెస్ విజయమునకు ఎంతగానో సహాయపడ్డారు. జమీన్‌దార్లతో శ్రోత్రియందార్లతో పోరాడి, రైతులలో నూతనోత్తేజాన్ని కల్గించారు. లంచగొండి అధికార్లపై ఎల్లప్పుడూ ఆయన కొరడా ఝళిపిస్తుండే వారు.

కస్తూరిదేవి విద్యాలయంపట్ల వారి ఆసక్తి అపారమైనది. పాఠశాల కార్యకలాపాలు చూస్తూ వ్యాధికి గురియై.

—కొరవ 9.వ పేజీలో



1954 లో 'జమీన్ రైతు' రజతోత్సవ సందర్భంలో ఆచార్య రంగా, శ్రీ కటికనేని కళ్యాణరావు, గౌతు లచ్చన్న, నాగినేని వెంకయ్య-ప్రభృతులతో శ్రీ రామానాయుడు.

ఆనాయుడు, యీనాడు యిక లోకంలో లేరంటే ఎలాగ? —ఆచార్య రంగా

మన నాయుడుగారు స్వర్గీయులైనారనే వార్త నేను ప్రయాణోన్ముఖుడనైన పిమ్మట అందినది. గోభూమివద్ద దేవీ, విజయవాడ "వాహిని", కిసాన్ సమ్మేళన ఆఫీసులో శ్రీ గొర్రెపాటి, విశ్వనాథం, సత్యనారాయణ, అర్జునరావు, ఆచారి, మంగతా మిత్రులంతా, బాధితులై దుఃఖించేయుండిరి.

మూడు సంవత్సరముల క్రితం యిలాంటి దుర్ఘటన కల్గునని భయపడ్డాము; కాని యీమధ్య వారికి స్వాస్థ్యము కల్గినందువల్ల ఆశలతోనే వుంటిమి. ఇప్పుడీ వార్త అందరికీ అత్యంత బాధాకరంగా వుంది.

'రామానాయుడు' లేనిది ఆంధ్ర రచయితలు, వార్తాపత్రికలు, వ్యంగ్య సాహిత్యము, నూతనసృష్టి పూరాతన రచనల, ఆనాటి యీనాటి భావవీధులలో, ఎలాగ వుండునో వూహించలేకుంటిమి క్రిందటి 30 సంవత్సరాలలో! అంతకుముందు, సాహిత్య కళ్యాంతరములలో, ముట్నూరి కృష్ణారావు, లేకో స్థాపకులలాగనే వెల్గుచుండిరి. వారందరు వీరేశలింగపు వంగడము వారే!

"జమీన్ రైతు"ను సృష్టించిరి. దమ్మందర పెంచి, రచయితలుగా దిద్దిరి. ఓ వుద్యమానికి అంకితమొనర్చిరి మన పత్రికను! అట్టి పత్రిక స్వయంపోషకం కాగల్గునని, స్వతంత్రవాదరణీయముగా వుండగల్గునని ఋజువు చేసిరి. శివారెడ్డిలాంటి కొత్తరచయితల, ఆయుర్వేద భిషగ్వరుల, మహిళా సేవకుల నెందరినో ప్రజలముందుంచగల్గిరి. అదో కసృష్టికారకశక్తి! అందు రామానాయుడుగారిదో ప్రత్యేకత.

నాకు గ్రామీణ [illegible] తిక్కన భారతంపై అభిమానం కల్గెను. నాలో ఆరంభ విశిష్టత నాయుడుగారివల్లనే బోధపడ్డది. వేదం వేంకటరాయశాస్త్రిగారి 'ప్రతాపరుద్ర', తిక్కన 'భారతము' రుచులను [illegible] చుటవల్లనే, ఆనాటి 1930–36 జమీన్ రైతు వుద్యమప్రచారములలో అడవులలో, కొండల నెత్తిమీద, జమీందారుల వురుములమధ్య గుండె నిబ్బరించగల్గితిమి.

నూతన వుద్యమ ప్రచారానికి, పెంపకానికి కావలసిన సాధనాలెన్నో, మరో వ్యక్తిలో అందనన్ని సాధనసామగ్రి నాయుడుగారిలో వుండెను. వాటన్నిటి నాకందించిరి. నాలో ఏవేవో శక్తిసామర్థ్యాలు కల్గనున్నారు, మేమిద్దరం కలియుట తోడుగా వుద్యమమును సాగించుట భగవదీప్సితమని నమ్మిరి; నాకు పట్టిభావమే!! పాటలుపాడిరి, పద్యాలురాసి, సంగీతము వాటికి చేర్చి, వ్యంగ్యపురుచుకు అందించేవారు. క్రొత్తక్రొత్త మాటలు, సామ్యాలు, కట్టుకథలు చేర్చిరి, పెంచిరి. అదో నూతనసృష్టి! ఈమధ్య మానుండి ఇతర పార్టీల వారితో చేర్చిరి, పేర్చిరి. అంతటి ఆప్తానుభావులు ఎవ్వరు అందరుండలేరు. ఆమధ్య నాయుడుగారి పెల్లూరిమాటలు, పాటల ఈసందుపై ప్రాసితిని.

ఏ వుద్యమమును [illegible] మానసికబలం, దేహపుష్టి, వ్యక్తిత్వ పటిమ కావాలి. కొల్లలుగా అవన్నీ వారిలో వుండెను. వారు నాకు తోడగుట గొప్ప అదృష్టము. జమీన్ రైతువుద్యమం వారిది; రైతాంగోద్యమాలు [illegible] ఆన్నిటినీ హృదయ పూర్వకంగా పెంచిరి-ప్రేమించిరి.

ఎందరినో నేను పెంచితినంటారు! వారందరికీ సాధనము, మార్గము ప్రోత్సాహమిస్తూవుండినది నాయుడుగారు, గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, నాగినేని వెంకయ్య, [illegible], మల్లా సూర్యనారాయణరెడ్డి, శ్రీ రామునాయుడు, పగడాల [illegible] నాయుడు, లచ్చన్న, కళ్యాణరావు, మహానంద, గోవిందరెడ్డి, మధురాంతకం [illegible] వారందరిని ఆంధ్రప్రజముందు పెట్టుచుండిన గొప్పహృదయం వారిది.

ఆ 1933 లో వెల్లూరుజిల్లాలో జమీందారుల పెత్తనం జిల్లా, తాలూకాబోర్డులలోనుండి తొలగించాలనుకొంటిమి. కొన్ని [illegible] గుట్టుకొంటిమి.

—కొరవ 9 వ పేజీలో



గతమార్చిలో శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున రామానాయుడుగారి చిత్రపటాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు.



ఆంధ్ర ముఖ్యమంత్రిగా నెల్లూరుకు విచ్చేసిన శ్రీ గోపాలరెడ్డి గారికి శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ భవనాలను చూపిస్తున్న శ్రీ రామానాయుడు.

● కార్యశూరత్వమున మోతీలాలు, చిత్తరంజనులకు ● పత్రికాస్థాపన-నిర్వహణలలో అమృతబజార్ పత్రిక శిశిర్ కుమార్-మోతీలాల్ ఘోష్ లను పోలినవాడు రామానాయుడు

ఆది ఆంధ్రోద్యమము ఆరంభ దశయైన రోజులు. మొదటి ప్రపంచ సంగ్రామ మారంభమై యుండెను. సంయుక్త మద్రాసు రాష్ట్రము నెదలను ఆ భూములకు అప్పటప్పుడే ఆంధ్రోద్యమ మారంభమవుచుండెను. యుద్ధవార్తలను తెలిసికొనవలెనని కృష్ణ ఆంధ్రమండలములో కలిగింది. కాని పత్రికలకు చందాదారులు ఎక్కువమంది ఏర్పడలేదు. ఆంధ్రపత్రిక క్రమముగా ప్రచారమునకు వస్తుండెను. పూనా నగరమున, బొంబయి నగరమున లోకమాన్య తిలక్ గారి 'కేసరి' ఉద్యమవార్తలు, శ్రీమతి అనిబెసెంటుగారి మద్రాసులోని 'న్యూయిండియా' పత్రికల వార్తలు కలిగిస్తుండేవి. బెజవాడనుండి న్యాయవాది నూరి నరసింహశాస్త్రిగారు, అయ్యంకి వేంకటరమణయ్యగారు ఆంధ్రగ్రంథాలయోద్యమ వ్యాప్తికి వ్యయముగ వుపన్యసించుచు పత్రికల మూలమున సందేశములను పంపేవారు. వీనియన్నిటి ఏకీకరణవల్ల



శ్రీ రామానాయుడుగారు చివరి పది పన్నెండు సంవత్సరాలలో తనశక్తిని, కాలాన్ని శ్రీ కస్తూరిదేవి విద్యాలయం అభివృద్ధికి వినియోగించారు. శ్రీమతి యం. యస్. సుబ్బులక్ష్మి పాటకచ్చేరిద్వారా విద్యాలయానికి లకరూపాయల నిధి చేకూరింది. ఆ సందర్భంలో చిత్రం యిది. అప్పటి ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి, శ్రీమతి సుబ్బులక్ష్మి; పాఠశాల నిర్వాహకులతో శ్రీ రామానాయుడుగారు చిత్రంలో ఎడమవైపు మొదట నిల్చుని వుండడం చూడవచ్చు.

వ్యంగ్యరచనలో నెల్లూరు మండలమున ప్రథముడు

-శ్రీ బైరవరసు హనుమంతరావు

నెల్లూరుజిల్లాలో క్రమంగా కొంత అలజడి కలిగింది.

నెల్లూరులోని వర్తమాన సమాజానికి వెళ్లి ధారాళంగా వుచితంగా వార్తాపత్రికలను చదువుకొనేవారి, అప్పటి విద్యార్థిసంఘ సమావేశములకు వెడలువారి, రాజకీయోపన్యాసముల నిచ్చువారి, వానిని వినువారి సంఖ్య హెచ్చగుచుండెను. ఇట్టి వాతావరణము మండలమందంతా ఏర్పడుతుంటే నెల్లూరు తాలూకా పొట్లపూడి గ్రామంలో సుజనరంజని సమాజము ఏర్పడి చురుకుగ పనిచేయసాగెను. గ్రంథాలయసభలు, రాజకీయసభలు ఆంధ్రోద్యమానికి బలము చేకూర్చు సభలు ఎక్కువగా జరిగేవి.

పొట్లపూడి నెల్లూరుజిల్లా కంతటికిని గొప్ప విజ్ఞాన కేంద్రమైనది. ఆసభలకు వెడలినవారు ప్రముఖులు వందలకొలదిమంది యుండిరి. వారిలో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారు, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు, రాయప్రోలు సుబ్బారావుగారు, అయ్యంకి వేంకటరమణయ్యగారు, ఆదిపూడి సోమనాథరావుగారు, మరియెందరో వుండిరి. నెల్లూరు నగరమునుండి జిల్లా నుండి వచ్చేవారి సంఖ్యనుగూర్చి ప్రత్యేకముగ వివరింపనక్కరలేదు. ఇరుగుపొరుగు గ్రామాల నుండి వచ్చుచుండినవారి సంఖ్య విపరీతంగా ఉండెను.

పొట్లపూడి కీవిధంగా అందరినీ ఆకర్షించుటకు సుజనరంజని సమాజము కారణము. కార్యకర్తలలో ముఖ్యంగా శ్రీమతి పొణకా కనకమ్మగారు, పొణకా పట్టాభిరామరెడ్డిగారు, నెల్లూరు వేంకటరామానాయుడుగారు. వీరి యిండ్ల కుటుంబములవారును ఆనందముగ ముఖ్యముగ తోడ్పడువారు. పొణకా కుటుంబములోని వారందరూ, రామానాయుడుగారి అన్న జననినాయుడుగారు



శ్రీ రామానాయుడుగారు

ఆనందమున, ఆ సమావేశ సందర్భమునందు పాల్గొనువారు, ఈవల నుండియే.

నెల్లూరు నుండి అత్యుత్సాహముతో పొట్లపూడికి వెడలుచుండువారిలో మన్నేపల్లి రామకృష్ణారావుగారు, చతుర్వేదుల రాఘవయ్యగారు, ఆయన కుమారులు చతుర్వేదుల వేంకటకృష్ణగారు, వెన్నెలకంటి రాఘవయ్యగారు, నేనూ మేమందరము ఒకేమారు కలిసి వెళ్ళియుండలేదు. కాని పలుమారు వెళ్ళేవారము, ఎప్పుడైన ఒకరిద్దరముగనో వెళ్ళేవారము. ఇరుగుపొరుగు గ్రామాలనుండి వచ్చెడిమిత్రులలో కొరుటూరు నివాసి

—తరువాత 9వ పేజీలో

శ్రీ రామానాయుడుగారు

-శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ

సుప్రసిద్ధ దేశారాధకులు, 'జమీన్ రైతు' సంపాదకులు అయిన శ్రీ నెల్లూరు వెంకటరామానాయుడుగారు పరమపదించినారన్న వార్త, నెల్లూరు చేరగానే ఆకస్మికంగా బండిలో నాకు తెలిసింది. అయత్నంగా కన్నీరుధారలు కారాయి. నెల్లూరు జిల్లాలో ఒక ప్రముఖవ్యక్తి అస్తమించారు. సుమారు అర్ధశతాబ్దిగా వివిధ జాతీయోద్యమాల్లో నెల్లూరుజిల్లాలో ఆయన ఒక ప్రముఖపాత్ర వహించారు. విశేషించి పత్రికానిర్వహణలో అందెవేసిన చేయి. జమీన్‌రైతు అంటే-రామానాయుడని, రామానాయుడంటే జమీన్‌రైతు అని మామూలు ప్రజానీకంలో అలవాటు పోయింది. నిజానికి రామానాయుడుగారి విద్యాగానికి అంత విచారించవలసింది లేదు. సుమారు 70 ఏండ్లు బ్రతికారు. ఆయన పెండ్లిచేసుకోనే పోయినా అన్నబిడ్డలను కన్నబిడ్డలుగా భావించి పెంచి పెద్దవారిని ప్రయోజకులను గావించి పెత్తనం అప్పగించారు. తుదకు వారిచేతుల్లోనే బిడ్డలులేని లోపం లేకుండా కనువు చాలించారు. ఆయన చాలాకాలంగా జబ్బుగావున్నారు. కెళ్లిపోయారు. అన్నకుమారుడు జమీన్‌రైతు ఎడిటర్ శ్రీ గామమూర్తి, అల్లుడు శ్రీ సారధి, కూతురు రమణమ్మ, మనుమలు మనుమరాండ్రు అందరూ కంటిరెప్పలా సేవచేశారు. ఋణం తీర్చుకున్నారు. నాల్గో కృతార్థులు; ఆయన చరితార్థుడు.

శ్రీ రామానాయుడుగారు సామాన్య స్థాయిలో-ప్రజాభిప్రాయాలను కదిలించే శక్తిగల కవి, రచయిత, ప్రచారకుడు, సేవకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి. జన సామాన్యాన్ని ఆకర్షించగల- పాటలు, పద్యాలు, వ్రాతలు, ఉపన్యాసాలు కరతలామలకంగా నడిచేవి. ఆయన వ్రాసిన- "మాకొద్దీ జమీందారీ పాండు" అన్న పాట- "మాకొద్దీ తెల్లదొరతనమూ" అన్నంత అలజడిని లేపింది- జమీందారీ రైతు లోకంలో. "ఏమి రాజ్య యువరాజా- ఎందుకొచ్చావయ్యా" మున్నగు పాటలు ప్రజలను ఊపినవంటే అతిశయోక్తికాదు. ఏదో ఒక మకుటంపెట్టి అప్పటికప్పుడు ఆశువుగా పద్యాలు చెప్పడంలో- మాటలను పాటలుగాను, పాటలను మాటలుగాను తమాషాగా నడపడంలో చాల దిట్ట.

కాంగ్రెసు ఉద్యమం రోజుల్లో పూజ్య శ్రీ పొణకా కనకమ్మగారి అనుచరుల్లో ఇట్టి వారంతా ప్రముఖులట. శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు, రాళ్లపల్లి రామసుబ్బయ్యగారు, వెన్నెలకంటి రాఘవయ్యగారు - తిమ్మనం పిచ్చిరెడ్డిగారు, మరికొంత పొణకా పట్టాభిరామరెడ్డిగారు ప్రభృతులు యోధానుయోధులు - బ్రిటిష్‌ప్రభుత్వాన్ని మాకొద్దీ ధిక్కరించి పారద్రోలే సేనానులు. శ్రీ కనకమ్మగారు అధినేత వీరందరికీనట.

—తరువాత 9 పేజీలో


తన ఆశయాన్ని తన జీవితకాలంలోనే ఫలింపజేసుకున్న ధన్యజీవి

-శ్రీ గౌతు లచ్చన్న

—o—

శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు గతించారనే వార్త నిన్న నే విజయనగరం నుండి వస్తూ రైలులో పత్రికల ద్వారా తెలుసుకున్నపుడు నాలో కలిగిన ఆవేదన, ఆలోచనలు వ్యక్తపరచడానికి ఏమని వ్రాయాలో చెప్పలేను. 1933లో ఆచార్య రంగాగారిచే యివ్వబడిన "జమీందారీ విధానము నశించాల"నే నినాదానికి శ్రీ నాయుడు గారికిగల సంబంధము, వారిపాటలు, మాటలు, ఉపన్యాసాలు ఆంధ్రలో జయలు దేరి, భారతదేశాన్నంత ఉద్రేకలూగించిన బ్రహ్మాండమైన రైతోద్యమ చరిత్రలోని రకరకాలైన ఘట్టాలన్నీ, అందులో శ్రీ నాయుడు గారి ప్రముఖమైన పాత్ర ఒక్కొక్కటి మనస్సులోకిరాగా తెలియకుండానే కండ్లు చెమ్మగిల్లినవి. నిర్దాక్షిణ్యమైన విధి గత 2, 3 ఏండ్లనుండి శ్రీ నాయుడుగార్ని దుర్భరమైన, దుర్మార్గమైన వ్యాధిచే కలిగిస్తున్న బాధలు ఆలోచించుకుంటే శ్రీ నాయుడుగారి జీవితానికి శాశ్వత శాంతి చేకూరాలనే ఆలోచన కొంత మందికి కలుగవచ్చును. అంతటి బాధలో మంచంపైనుండి తన పరామర్శకు వస్తున్న మిత్రులను, సహచరులను ఎంతో ఆదరముగా పలుకరించి, నేటి రాజకీయాల వడిదుడుకులను గురించి వారు చూపే ఆవేదన, ప్రజాస్వామిక శక్తుల ఐక్యత గురించి, రైతుకూలి ప్రజల అభ్యున్నతికై వారు ప్రకటించే భావాలు మరచిపోలేను. తాను స్వస్థత చెందడము దుర్లభమని తెలిసుండియు, నిత్యము దేశభవిష్యత్తుగురించే ఆలోచనచేసే దేశభక్తుడు. ఎంతటి విచారములో కృంగిపోతూ నోటమాటరాక నిస్పృహలో నున్నవారినైనా ఉత్సాహపరచి, నవ్వించి, కోపములో తన్మయములో కార్యరంగములో దూకించగలవారి చమత్కృతి ప్రతిభా విశేషాలు అపూర్వము. వెంకటగిరి జమీందారీ రైతుల దీనాలాపాలుచూసి సహించలేక 'మాకొద్దీ జమీందారీ పాండో'నే పాటతో ఆంధ్రదేశాన్నేగాక భారతదేశములోనే యుగయుగాలనుండి పాతుకపోయిన నిరంకుశ అమానుష జమీందారీ విధానాన్ని కూకటివేళ్లతో పెల్లగించి పారవేయడానికి పునాదులువేసి తన ఆశయాన్ని తన జీవితకాలములో ఫలింపజేసుకొని చూచి ఆనందించి గతించిన ధన్యజీవి. వారి కుటుంబానికేగాక వారిని కోల్పోయిన ఆంధ్ర రైతు కూలీ ప్రజానీకానికి నా హృదయపూర్వక సానుభూతిని అందజేయుచున్నాను. అప్పుడప్పుడు పోయి వారిని దర్శించి తగు ఉత్సాహోద్రేకాలు పొందే భాగ్యమిక లేదుకదా అనే ఆవేదనతో బాధపడుతున్న నన్ను నేనే ఓదార్చుకుంటూ, వారి ఆత్మకు శాశ్వత శాంతిని దైవము చేకూర్చగలదని ఆశించుచున్నాను.

—



అమధ్య నెల్లూరులో జరిగిన ఇనాంరైతు మహాసభ సందర్భంలో తీయబడిన చిత్రం. ఇనాంరైతులతో శ్రీ రామానాయుడుగారిని చూడవచ్చు.

నాయుడుగారు లేని నెల్లూరు మాకు చాల లోటు

-శ్రీమతి భారతీదేవి రంగా

రెండు సంవత్సరాలనుండి, ఇట్టివిషాదవార్త యెప్పుడొచ్చునో నని, నాయనములోగలదు. నేటికి, ఈవార్త తప్పనిసరిగా వినవలసి వచ్చినది. ఈ రెండుసంవత్సరాలనుండి, మీచేతులతో, పసిబిడ్డను చాకినట్లు చాకి, మీ ఋణాన్ని తీర్చుకొంటిరి. మీరన్నివిధాల ధన్యులు, అదృష్టవంతులు.

ఎంత పట్టుదలతో అంతటివ్యాధిని జయించినారా, మన నాయుడుగారని తృప్తిపొందుచుంటిమి.

చివరి నిమిషంవరకు "జమీన్ రైతు" నడుపుటలో మీకు తలలోని నాలుకగా వుండిరి. ఎంతటి కార్యనిపుణత వారిది!

వారి రచన ఆంధ్రపత్రికా రచనలో విశిష్టత పొందినది. దానిగురించి, శ్రీ రంగాగారెంతో గొప్పగావ్రాసిరి. మేమంతా వారిమాటలు, పల్కులు చదివి విని ఆనందించుచుంటిమి.

నాయుడుగారు 1929 నుండి మా దంపతులిద్దరితో స్నేహితులుగావుండిరి. మా కుటుంబానికే పెద్దగా వారిని చూచుకొంటిమి. వారో, మా యిద్దరిని ప్రేమించిరి. ఆనాటి జమీందారీ రైతు ఉద్యమాన్ని స్థాపించి నడిపిరి. అందువారికి రంగాగారే, రంగాగారికి నాయుడుగారే. ...

ముప్పది సంవత్సరాలనుండి, వారు, మేము కలిసి ... సేవ చేసితిమి. వారు నల్లరై సంవత్సరాల సేవాకార్యములో పండిపోయిరి.

వారి వృద్ధాప్యములో, మీరుముగ్గురు వారికెంతో సేవచేసిరి. ముచ్చట కల్గించిరి. మీ యెడల మేమిద్దరం కృతజ్ఞులము.

—కొరవ 12 వ పేజీలో

నిష్కళంక రైతు సేవకుని జేజేలు

-శ్రీ రావిపాటి మహానంద

శ్రీ రామానాయుడుగారు చనిపోవు అంత్యఘడియల్లో వారిచెంతవుండు భాగ్యం నాకు కలిగింది. వారు నా రాజకీయ గురువు. మారుమూల ప్రాంతములో వెంకటగిరి జమీందారీరైతుకుటుంబములోవున్న నన్ను, అప్పుడే స్కూలువదలి ఖాళీగా వుద్యోగాన్వేషణలో తిరుగుతుండగా, వారు, ఆచార్య రంగాగారితో కలిసి దర్శిగాలూకాకు 1936 సం॥లో పర్యటనకు వచ్చిరి. రెండుసభలకు అందరు యువకులతో కలిసి వెళ్లితిని. శ్రీ నాయుడుగారి చమత్కారోపన్యాసము, పాటలు నన్ను ముగ్ధుణ్ణిచేసి ఆకర్షించినవి. వెంటనే వారివద్ద చేరి నేను యీ వుద్యమంలో పనిచేస్తానంటిని. నన్ను రెండురోజులు వెంటబెట్టి, అప్పుడప్పుడు అచ్చటి రైతాంగ పరిస్థితుల కనుగొంటూ, వాటికి మిగతా జమీనాలలోవున్న పరిస్థితులకు పోల్చుతూ నాకెన్నో తెల్పుతూ వుండిరి. దరిమిలా 15 రోజులు గడచినతర్వాత నేరుగా యింట్లో చెప్పకుండా నెల్లూరు వచ్చితిని. నాయుడుగారు నన్ను దగ్గరకుతీసి వారం రోజులు వెంకటగిరి తాలూకా తీర్థంపాడు, అల్లూరుపాడు, జయంపు గ్రామాలకు తీసుకపోయిరి. ప్రతినిముషం నాకు కన్నకుమారుని మాదిరి ఎంతో ఆప్యాయతగా ప్రతి విషయం విపులంగా చెబుతూ ఆ ప్రాంత రైతుపెద్దలకు నన్ను పరిచయంచేస్తూ వచ్చిరి. యీనాడు ఏమైనా రాజకీయ పరిజ్ఞానము, జమీందారీ, ఇనాందారీ వుద్యమచరిత్ర తెలుసునంటుంటే నేనెక్కువ పుస్తకాలు చదివినదానికన్నా వారితో తిరుగుతూ వారి వుపన్యాసాలు, వారి సలహాలు నేర్చుకున్న ఫలితమేగాని వేరుగాదు.

ఈ విధంగా కృష్ణజిల్లాలోని జమీనాలలో కూడా సభలకు, సంచారములకు పోతిమి. ఒకసారి ఘంటసాలలో తాలూకా సభలకు 1936 ఆఖరులో పోవలసివచ్చింది. మేమిద్దరం బయలుదేరితిమి. ఆ రోజుల్లో నాయుడుగారి రాక అంటే జమీందార్లకు సింహస్వప్నము. అందువల్ల మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రహస్యంగా ఆ సభకు పోవలసివచ్చింది. కొంతదూరం పోయిన తర్వాత చొక్కావిడిచి తలగుడ్డచుట్టి తలపంచి నా భుజానవేసి ఒక సామాన్య రైతుమాదిరి పోతుంటిమి. నేను ఎమిసార్ "యిట్లా ఎందుకు పోవాలి" అంటే యీ ప్రాంతమంతా జమీందార్లదే; మనమని తెలిస్తే తలలు పగిలిపోతాయి; నిన్నెవరైనా పలుకరిస్తే నెల్లూరని చెప్పొద్దు. జాగ్రత్త" అని చెప్పినారు. అంతటి భయానక పరిస్థితుల్లోకూడా తనప్రాణాన్ని లెక్కచేయక వుద్యమాన్ని పెంపొందించుటకు, నకావకా పోయేవారు. యిలాంటి అనుభవాలు చెప్పాలంటే వేలున్నవి.

ఆయనెప్పుడు మాట్లాడినా ప్రజాసేవ, రైతాంగ సమస్యల విషయంతప్ప వేరే ఆలోచనలేదు. ఎప్పుడూ ఏదో సభ అని, కమిటీ అని, పాటకచ్చేరి సేకరణ అని నిత్యం అందరినీ కదలించుతూ వుత్తరాలు వ్రాయడం, వ్రాయించడమే ఆయనపని. ఎప్పుడైనా సంఘానికి డబ్బులేదు, ఎట్లా పనిచేయగలమంటే, కోపగించుకుంటూ "పనిచేస్తావుంటే డబ్బెందుకువుండదూ. రైతులంత స్వార్థపరులు గారు. మీరేమో పనిచేయకుండా పూరికే కూర్చుంటే డబ్బు ఆకాశంనుండి పూడి పడుతుందా. రాండి మీకు పనిచెస్తా పుందండి— డబ్బు, పోషణభారం నాది" అని మందలించేవారు. వారు కోపములో అరచినా, ఎంత ఆప్యాయతగా, తండ్రిమాదిరి ...

—కొరవ 12 వ పేజీలో

తనజీవిత సర్వస్వం ఉద్యమానికే అర్పణజేసిన వ్యక్తి మన నాయుడు

-శ్రీగొర్రెపాటి వెంకటసుబ్బయ్య

నాయుడుగారి అస్తమయవార్త వినేసరికి నా మనస్సుకు ఆవేదన, విచారం కలిగింది. నాయుడుగారితో నాకు గత 30 సంవత్సరాలుగా "జమీన్ రైతు ఉద్యమం" ద్వారా పరిచయమున్నది. నిరంకుశ బ్రిటీష్ ప్రభుత్వ అండగల జమీందారీల రద్దుకై ఆంధ్రరాష్ట్రంలో సాగించిన అనేక పోరాటాలు తలచుకుంటే నాయుడుగారి వంటి వ్యక్తి మనకెవ్వరు కనుపించరు. జమీందార్లంటే హడలుగావున్న ఆ రోజులలో రైతుల రక్షణకై "జమీన్ రైతు" పత్రిక స్థాపించి నాయకుల్ని సహా కాంతో ఏటికి ఎదురీతగా ధైర్యంతో జమీందార్లు, వారి ఏజంట్లు ఎన్నిబాధలు పెట్టినా, అవమానపరచినా, నష్టపరచినా, సాహసంతో అన్నీసహించి, పత్రికద్వారా జమీన్ రైతు ఉద్యమానికి ఎంతోబలాన్ని చేకూర్చి జమీందారీ నిరంకుశత్వానికి బలిఅవుతున్న రైతులకు ప్రాణదాతగా నిలిచి నిరాడంబరత్వం, నిస్వార్థదృష్టితో తన జీవితాన్ని, సేవాధర్మాన్ని నిర్వర్తించిన ఆదర్శవ్యక్తి నాయుడుగారు. ఆంగ్లభాషలో పరిచయం లేకపోయినా ఆంధ్రంలో పండితులకంటె ఎంతో మిన్నయైన భాషాజ్ఞానం, రచనాశక్తి, హాస్యప్రసంగాలు, ధైర్యంతోకూడిన ఉపన్యాసాలు, "మాకొద్దీ జమీందారీపాండు", "దిబ్బు" మొదలగు పాటలు వారికీర్తిని మన హృదయాల్లో మరపురాకుండా నిలుపు ...

—కొరవ 12 వ పేజీలో

ఎప్పుడెప్పుడు జమీన్ రైతుల కడగండ్లు నెమరుకు వస్తుంటాయో, ఎక్కడెక్కడ బలవంతులు బలహీనులను బాధపెట్టుతుంటారో ★

అక్కడల్లా నాయుడుగారు స్మరణకు రాకపోరు

★ శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ★

స్వాతంత్ర్యపు తూర్పురేఖలు మసులు విరిసి దానికి కొన్ని యోజనాలదూరం ఉంటూ వున్నప్పుడే నెల్లూరుజిల్లాలోని పొట్లపూడిలో స్థాపించబడ్డ సుజనరంజని సమాజం 1913–15 సంవత్సరపు ప్రాంతంలో స్వతంత్ర దుందుభి మ్రోగించింది. స్వాతంత్ర్యోద్యమ ధ్రువుడు తిలక్ మహాశయుడని, స్వరాజ్యం నా జన్మహక్కు అనే నినాదం వారి సందేశమని అందరం అనుకుంటూండిన రోజులవి. హైందవ ప్రజలచే శతాబ్దాలకు దిక్కారంబిగించి, హిందూదేశమునే గంగగోవురొక్క దుర్గములను చుక్క నీరునీయకుండ పీలుకొని, త్రాగుచుండిన ఆంగ్లేయులను తరుముటకు బాంబులే సరియైన సాధనాలని నమ్ముతుండిన కాలమది. పాలకడలివంటి సంసారంలోకి మెట్టి, నరములేని చేతితో దానధర్మాలను చేస్తూ స్వతంత్ర వ్రతాన్ని కమిసృత్వంక్రింద నోచి దేశసేవ కంకణాలను అప్పుడే కట్టుకున్న శ్రీమతి పొనకా కనకమ్మగారు రహస్యంగా బాంబులు చేసుకోవడానికి పల్లిపాటి ప్రక్కన ఏటిలోవున్న తోపుస్థలాన్ని 1916 లో కొని యిచ్చినారు. పుదుచ్చేరినుండి రివాల్వరులు, కలకత్తానుండి బాంబుల పరికరములు, 1857 సంవత్సరపు సావర్కారుగారి స్వతంత్ర సమర చరిత్ర గ్రంథములు, తెల్లదొరలను కాళికాదేవికి బలిగా సర్పించవలెననే ఉద్రేక పూరితమైన సందేశాలను విరివిగా వెదజల్లుచుండిన కరపత్రాలు—వీటి కన్నిటికీ ఆనాటి పొట్లపూడే పుట్టిల్లు. చతుర్వేదుల వెంకటకృష్ణ కీ. శే, పొనకా పట్టాభిరామిరెడ్డి కీ. శే, శ్రీమతి కనకమ్మ, మా రామానాయుడు కీ. శే, పాటూరు సుబ్బరామయ్య, భీమా వెంకటసుబ్బయ్య కీ. శే, తిక్కవరపు వెంకటసుబ్బారెడ్డి కీ. శే, వేమనగో(?)పాలయ్య, నెల్లూరు జనివిసాయుడు కీ. శే, పట్నం వెంకటసుబ్బారెడ్డి కీ. శే, గంధవరపు హనుమారెడ్డి, తైనవరపు హనుమంతరావుగారు మొదలగువారు వివిధ వృత్తులలో ఉండినప్పటికీ స్వరాజ్యాన్ని ఎట్లనయిన సాధించవలెననే వుద్దేశ్యంతో ఒక కట్టగా ఏర్పడి ఆ ప్రయత్నమునందు ప్రాణాలను కోల్పోవ సంసిద్ధులైరి. అకుంఠితమైన కార్యదీక్ష, ఎటువంటి వారినైనా సరకుచేయని ధైర్యము, ఈ చిన్న సైనికదళానికి అప్పటినుండే వుండినవని గడచిపోయిన, జరుగుచున్నవారి జీవితవిశేషములే రుజువు పరుచుచున్నవి.

1914లో రామానాయుడుగారు నెల్లూరుకళాశాలా విద్యార్థికి కరణంగా వుండినారు. ఆ సంవత్సరంలోనే మద్రాసునుండి నేను మూటకట్టుకొని వచ్చిన విప్లవ బీజాలను ఆయన హృదయంలో నాటవిడిచాను. ఇక ఆపైనుండి ముల్లుకర్ర నాయుడుగారి చేతిలోకి పోయింది. కరణీకానికి, మేము నిర్ణయించుకొన్న కార్యకలాపానికి లంకె అందలేదు. వచ్చినపుడు గ్రామంలో వుండడంలేదని నాయుడుగారిని తహసీలుదారు గట్టిగా మందలించాడు. మరుక్షణం సంజాయిషీకిబదులు రాజీనామా అధికారి చేతుల్లోకి చేరింది. నాటినుంచి మొన్నటివరకు రామానాయుడు సర్వస్వతంత్రుడుగానే జీవించాడు. 1921లో దేశమంతట అలుముకొనిన ప్రభుత్వోద్యోగుల రాజీనామాలకు నాయుడుగారి రాజీనామే మొదలైంది.

స్వరాజ్యం లభించేవరకు వివాహం చేసుకోకూడదని చేసుకున్న శపథాన్ని మాతో మా రామయ్యే పరిపాలించగల్గింది.

పొట్లపూడిలో మమ్మలను ఇద్దరిని తెలియనివాడు లేకున్నను జనం, నన్ను ఆయనని, ఆయన్ను నేనని పలుమారు భ్రమపడుచుండేవారు. నేను కనుపడ్డప్పుడు "రామయ్యా! కత్తులెంతో చెప్పకపోతివని", ఆయనకంట పడ్డపుడు "కట్నాన్నుంది ఎప్పుడుపడ్డావు, రాఘవయ్యా! కాలేజిమాసి సెలవిచ్చారా?" అని పలుకరిస్తూ, పొరపాటును అర్థంచేసుకొన్న మా చిరునవ్వును గమనించి నివ్వెరపొయ్యేవారు.

నాయుడుగారితో సమరసభావం ఎక్కువ. ఆయనపైన నేను స్నేహ్యంగా ఓకదగ్గ్యాయం కోసమని "జనగని జమీన్ రైతుపత్రిక" అనే పరిహాసంలో ఆయన్ను "పొట్లపూడి విశ్వవిద్యాలయంలో ఉత్తీర్ణుడైన నాయుడు" గారని వ్యంగ్యంగా వెక్కిరించినందుకు కొంతమైన కినియక, నా వ్యాసాన్ని తన పత్రికలోనే ప్రకటించి చనిపొయ్యేవరకు "అవును, పొట్లపూడి విశ్వవిద్యాలయంలో నీవద్ద చదివిన చదువు వృథాకాలేదులే" అని సగర్వంగా పలుమారు అప్పటి మా స్వరాజ్యమున్నట ఆనమ్మకాన్ని తెస్తుండేవాడు. నిజంగా యోచిస్తే ఆ దినాల్లో మేము పొట్లపూడిలో నెలకున్న స్వరాజ్యపాఠశాలే నమ్ముఅను పదిమందిలో తిరుగునట్లు చేసినవి. నాయుడుగారు ఏ విశ్వవిద్యాలయపు చదువులుచదువక పోయినప్పటికీ, ఏ పత్రికానిర్వహణముతో ఎట్టి సంబంధం చిన్నప్పటినుండి లేనప్పటికీ, ఆయన కలంపోటు యొక్క కాంతులను వెదజల్లుచుండే "నెల్లూరు ముచ్చట్లు" కొరకు అర్రులు చాచని మానవుడేలేడు.

—కొంద 11వ పేజీలో

నాయుడుగారిమరణందేశానికి, స్వయంగా నాకు తీరని నష్టం

—శ్రీ తిక్కవరపు రామరెడ్డి

శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు గారు అస్తమించినారని విని, వారి భౌతిక దేహమును గాంచి చాల విచారపడ్డాను. రామానాయుడుగారి మరణం వన సింహపురికి, నెల్లూరు జిల్లాకేగాక యావదాంధ్ర దేశమునకు తీరని నష్టము అని చెప్పడం సత్యదూరంగాదు. నాయుడుగారు, దేశసేవకుడు, సారస్వతారాధకుడు. ఆయన "జమీన్ రైతు" పత్రికను స్థాపించి, ఆ పత్రికను ముప్పదేండ్లు తదేకదీక్షతో, ఏవిధమైన లోటులేకుండా, నిర్వహించారు. ఆ పత్రికలో, నిర్మొగమాటంగా విమర్శలు సాగిస్తూ, నిర్భయంగా తన అభిప్రాయాలను వెల్లడిస్తూవచ్చారు శ్రీ నాయుడుగారు.

ఆంధ్రదేశంలోని జమీందారీ రైతులు రామానాయుడుగారికి ఎంతగానో ఋణపడి వున్నారన్నచో అతిశయోక్తి ఏమీలేదు. 1937 సంవత్సరంలో జరిగిన చరిత్రాత్మకమైన శాసనసభల ఎన్నికలలో, శ్రీ రామానాయుడు, వారిపత్రిక "జమీన్ రైతు" కాంగ్రెసుకు చేసిన సేవ అపారము, చిరస్మరణీయము. ఆనాటి జస్టిస్ పార్టీ పతనమునకు, కాంగ్రెసు జయభేరికి, శ్రీ రామానాయుడుగారి బహుముఖ ప్రచారము కారణమనక తప్పదు. శ్రీ నాయుడుగారి పత్రిక ప్రచారంవల్ల, జస్టిస్ పార్టీ నాయకులెందరో, ప్రచండమైన సుడిగాలికి మహావృక్షములు సహితము నేలకూలిన విధంగా, అపజయంపొందారు. ఆరోజులలో ప్రతినిత్యము, "జమీన్ రైతు" పత్రికను చూడాలని, చంద్రకాంతమును చకోరములు తపించినట్లు, ప్రతిఒక్కరూ తహతహలాడేవారు.

"కృష్ణాపత్రిక" సంపాదకులు స్వర్గీయ ముట్నూరు కృష్ణారావు గారివలెనే, శ్రీ రామానాయుడుకూడ "జమీన్ రైతు" పత్రికను నడుపుచుండిన విషయం గమనించదగివుంది. ఆనాటి కిని, ప్రతి శుక్రవారమూ, "జమీన్ రైతు" పత్రికను చూడవలెనని ప్రతియొక్కరూ ఆతురత పడుచుండుట సహజము. ఈ తైమ తరగతికి చెందిన పత్రికా రచయితను కోల్పోవుట, పత్రికా ప్రపంచానికి కూడ గొప్ప లోటు. అధ్యాత్మిక, రాజకీయ, సారస్వత విషయాలను, లలితకళలను, పత్రికాముఖంగా, ఉత్కృష్టమైన పదములతో ప్రజలకు అందజేసినవారు కొందరు తెలుగులో వున్నారు. కాని శ్రీ ముట్నూరు కృష్ణారావువలెనే, శ్రీ రామానాయుడుకూడ "జమీన్ రైతు" పత్రికను నడుపుచుండిన విషయం గమనించదగివుంది.

శ్రీ రామానాయుడుగారి సేవలు కేవలం పత్రికా ప్రపంచానికి, జమీందారీరైతు ఉద్యమానికే పరిమితం కాలేదు. సాహిత్య విషయాలలో ఆయనకు ఆసక్తి మెండు. ఇటీవల కొన్ని సంవత్సరాలనుండి విద్యాభివృద్ధికి, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి అపారమైన కృషి చేశారు శ్రీ రామానాయుడుగారు. నేడు నెల్లూరు పట్టణంలో నెలకొనివుండు శ్రీ కస్తూరిదేవి బాలికల హైస్కూలుకు శ్రీ రామానాయుడుగారు చేసిన సేవ అపారము, మరువరానిది. ఆ విద్యాలయ ప్రాంగణంలో నెలకొనియుండు సౌధరాజములన్నియును, శ్రీ రామానాయుడు కృషి, శ్రమవలన వైకి వచ్చినవే. తన స్వంత విషయములకంటె శ్రద్ధగా, శ్రీ కస్తూరి దేవి విద్యాలయమునకు శ్రీ నాయుడుగారు విరాళములు ప్రోగుచేశారు.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ భవనముల నిర్మాణ పర్యవేక్షణ సందర్భంలోనే, శ్రీరామానాయుడు పక్షవాతమునకు గురికావడం విచారకరమైన విషయం. ఆ రోజున, ప్రశాంతమైన విహారము నా మనస్సును కలచివేసి

—కొంద 11వ పేజీలో

కోప్ - షాప్రిక్సు

1. సొగసైన నేతకు
2. ముచ్చటైన డిజైనులకు
3. పక్కా రంగులకు
4. ఎక్కువ మన్నికకు—ప్రసిద్ధిగాంచినవి

ఆంధ్రదేశ మంతటనూగల మా డిపోలలోనూ, మద్రాసు, మరియు బెంగుళూరు, బరంపురం, పర్లాకిమిడి, కటక్ నగరములలోనున్న మా డిపోలలోనూ అమ్మబడును.

* * * * *

ఈ సప్తాహ వారములలో ఒక్కసారి మా డిపోలను దర్శించి, చేనేత వస్త్రములను విరివిగా కొనప్రార్థన.

* * * * *

అంధ్రదేశ చేనేత సహకార సంఘం, విజయవాడ-2

జానపద పత్రికారచన సృష్టికర్త శ్రీ నాయుడు

-శ్రీ గండికోట వెంకటేశ్వర్లు

స్వర్గీయ వెంకటరామా నాయుడు గారితో నాకుగల పరిచయం చాలా కొద్ది. నేను పత్రికా రచనా రంగములో ప్రవేశించునప్పటికి వారికి అయిదు దశాబ్దముల వయస్సు మించినది. కాని వారిని చూచినపుడల్లా యేదో అవ్యక్తమైన గౌరవాభిమానములు నాలో పెల్లుబికేవి. దీనికి ముఖ్యంగా రెండు కారణములు ఉన్నవి. ఒకటి: విద్యార్థిగా నా ప్రథమ రచన శ్రీ నాయుడు గారి 'జమీన్ రైతు'లో ప్రచురించబడుట; రెండు: జాతీయోద్యమం రోజుల్లో ఆ పత్రిక నిర్వహించిన పాత్ర.

నేటి వలె దినపత్రికలు మారుమూలల్లోని పల్లెలకు చేరకపడని ఆ రోజుల్లో 'జమీన్ రైతు' గ్రామీణ ప్రజల్లో 'భారత కల్య'మైన ఆదరణపొందినది. ఆ కాలంలో నేను కూడా దిక్కు మొక్కులేని కుగ్రామాల్లో ఉండేవాణ్ణి. రాజకీయాలపట్ల ఆసక్తి కలిగిన వారే గాక సామాన్యులు కూడా ఈ పత్రిక

—కొరవ 13 వ పేజీలో



ఆమధ్య జమీన్ రైతు కార్యాలయంలో శ్రీ నార్లవెంకటేశ్వరరావు, కప్పగంతుల సత్యనారాయణరావు గార్లకు, తేనేటివిందు జరిగింది. స్థానిక పత్రికా రచయితలతో, ప్రధాన అతిథులతో శ్రీ రామానాయుడుగారు తన పత్రికా నిర్వహణానుభవాలను వివరిస్తున్నారు.

సంకల్పసిద్ధుడు రామానాయుడు

-శ్రీ చుండి విశ్వనాథం

శ్రీ రామానాయుడు గారితో నాకు పరిచయము కలిగినది వారు వెంకటగిరిలో 1931 సంవత్సరములో జమీన్ దారీ రైతుల మహాసభ ఏర్పాటుచేసిన సందర్భంలో. అప్పటికే వారు దేశసేవలో జిల్లాలో అగ్రస్థానము వహించిన వ్యక్తులలో నొకరు. ప్రప్రథమమున వందేమాతరం వుద్యమములో పాల్గొని అరవిందుని శిష్యకోటిలో చేరి, బెల్లూరుసీమలో రాజకీయ రంగంలో బీజములు నాటిన ఆనాటి దేశభక్తులలో వీరొకరు. అటుతర్వాత గాంధీ గారి సహాయ నిరాకరణోద్యమంలో చేరి అహింసావాదులుగా మారి, రాజకీయ ప్రబోధము గావించి పేరుపొందివుండిరి.

బ్రిటిష్ వారు దేశంలో చేసే అక్రమములు చూచి గాంధీమహాత్ముడు స్వతంత్ర్యోద్యమమును విస్తృతం చేస్తున్నతరి, ఆ వుద్యమముతో పాటు, జమీందార్లు చేసే అక్రమాలను కూడా అరికట్టి, బీదరైతులకు అండగానిలిచి, వారి బాధలను తీర్చడంకూడా జాతీయోద్యమములో ఒక భాగముగా నడపడం అత్యంతావశ్యకమని దేశనాయకులకు నచ్చచెప్పి వారి దృష్టిని ఈ రంగమువైపు త్రిప్పిన మహానుభావుడు శ్రీ నాయుడు గారు. అప్పట్లో జమీందార్లు కొందరు స్వతంత్ర పోరాటమునకు ముఖ్యముగా ధనసహాయము చేస్తువుండినందున వారిపట్ల అగ్రనాయకులకు కొంతమందికి సానుభూతి వుండేది. జమీందార్లు వారివారి ఎస్టేట్లలో చెరువులు, ఇతర నీటివసతులు మంచి స్థితిలో వుంచడంగాని, రైతులకు వుపయోగపడు ఏ వసతినిగాని కల్పించక, ఏటేట వచ్చే వరుమానము వారి భోగలాలసత్వమునకు ఖర్చు పెడుతూ, రైతులవద్ద మితిమీరిన పన్నులు వసూలు చేయడం, గ్రామసీమలు శ్మశానసీమలుగా తయారవుతుండడం ప్రత్యక్షంగా చూచి జమీందారుల అక్రమములను ఎలుగెత్తిచాటి, పేదరైతుల స్వతంత్ర సమరమునకు పునాది వేసిన వీరుడు శ్రీ నాయుడు గారు.

అప్పటికే కొద్దిసంవత్సరములనుంచి ఏన్నో బాధలతోను, జమీందార్లవల్ల కలిగే ఈతిబాధలు యావదాంధ్రదేశమున ప్రచారము జరుగుటకు "జమీన్ రైతు" పత్రికను స్థాపించి వారు జరుపుచూవుండిరి.


1931 సంవత్సరములో జమీన్ దారీ రైతు వుద్యమము కేవలం శైశవావస్థయందుండినది. ఆచార్య రంగా గారు అప్పుడప్పుడే ఆంధ్ర రాజకీయ రంగమునందు ప్రధాన పాత్రను వహించుచూ వుండినారు. వారికి మొదటి నుంచీ కర్షకుల పట్లవున్న సానుభూతి ఈ జమీన్ దారీ రైతువుద్యమముపట్లకూడా ఏర్పడి చాలా కాలము కాలేదు. నాయకులు జమీందారులపట్ల కొంత మెతకమోటపడడం ప్రత్యక్షంగా కానపోయినా, పరోక్షముగానైనా వుండినది.

ఈ వుద్యమమును సర్వతోముఖము చేసి, నాయకులందరిని సమావేశపరచి, వారి సమాలోచనలతో వుద్యమమును ముందుకు తీసుకొని

—కొరవ 13 వ పేజీలో



చేనేతనాయకులు శ్రీయుతులు పగడ కోటయ్య, దామెర్ల రమాకాంతరావుగార్లకుకూడా జమీన్ రైతు ఆఫీసులో 'టీపార్టీ' జరిగింది. శ్రీ రామానాయుడుగారినిగూడా వారితో చూడవచ్చును.



జబ్బుపడుటకు కొద్దిరోజులముందు, బ్రహ్మదేవంలోని ఆత్తివరపు మోహనమ్మ సమాధి తోటలో జరిగిన వనమహోత్సవ సందర్భంలో, ఒక కొబ్బరి మొలకను నాటుతున్న శ్రీ రామానాయుడుగారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి

-శ్రీ పొణకా పిచ్చిరెడ్డి

ఇది ముప్పైసంవత్సరముల నాటి కథ. ఒకదినము నెల్లూరు వెంకట్రామానాయుడు, కొండ్రా రామిరెడ్డి, మరియిద్దరు మిత్రులు, నేను సిద్ధముచేసిన ఒక వ్యాసమును చదువుచున్నారు. ఆంధ్రదేశములోని జమీందారీలను రద్దుచేయవలసిన ఆవశ్యకతను గురించి ఆది అందలి విషయము. దాని పరిమితి ఖాళ్ల మాన నష్టము మొదలయిన విషయములకు గురికావలసి యుంటుందా అనే వుద్దేశముతో ఆ వ్యాసము పరిశీలింపబడినది. ఆ చిన్న వ్యాసములో యెవ్వరుగాని ఆక్షేపించవలసిన విషయము యేదీలేదు. కాని యిట్టి పనులకు అందరిమూ క్రొత్తకాబట్టి అట్టి జాగ్రత్త అవసరమని తోచినది. దానిని అచ్చువేయుటలో ప్రమాదమేమీ ఉండదని అందరు అభిప్రాయపడినారు.

అంతకు దాదాపు యిరవై యేండ్లముందు

—కొరవ 13-వ పేజీలో

అమృతహృదయం నాయుడిది

-శ్రీ డి. సూర్యభగవానులు

ఫిబ్రవరి 7-వ తేదీన శ్రీ వెంకట్రామానాయుడు గారి స్మృతి ఆని వ్రాయడానికి కలం తిరగడంలేదు. కారణం నేను పదిసంవత్సరాలు 'జమీన్ రైతు' సహాయ సంపాదకులుగను, మద్రాసు ప్రతినిధిగాను పనిచేయడమే.

శ్రీ నాయుడు గారిది అమృతహృదయం. వీరు తెలుగుపత్రికా ప్రపంచంలో సుప్రసిద్ధులు.

చివరివరకు వీరు తన కాలాన్నీ - కలాన్నీ ప్రజాసేవకు అంకితం చేసిన మహత్తర వ్యక్తి. మహాత్ముని జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన నిజమైన దేశభక్తుడు. జాతీయ సిద్ధాంతాలకోసం సర్వస్వాన్ని త్యాగంచేసిన గొప్ప జర్నలిస్టు.

తన 'జమీన్ రైతు' పత్రికతో, యుగధర్మాలతో, మహోజ్జ్వల భావాలతో జీవించిన మహాపురుషుడు. ఆంధ్రదేశానికి అంతలో బీదరైతులకు సేవచేయాలని యెంతో ఉత్సాహం. అది తీరకముందే. ఆశయం చేకూరకముందే వీరిని భగవంతుడు తీసుకపోవడం ఆంధ్రరాష్ట్రానికి గొప్ప నష్టం.

నెల్లూరు ముచ్చట్లు — విమర్శలు — వీరు తమ సంపాదకత్వాన అతి సమర్థతతో ప్రత్యేక విశిష్టతతో నిర్వర్తించారు. అవి సీయమైన వీరి వ్యక్తిజీవితం ఆధునిక ఎడిటర్లకు మార్గదర్శకం. వీరి రచనల్లో పటిమా, ధర్మమూ జిగిబిగిస్తూ నిర్భయంగా — నిర్మొగమాటంగా — జంకూగొంకూ లేకుండా —

—కొరవ 13 వ పేజీలో

విహారానికి! విజ్ఞానానికి!!
కవితా గ్రంథాలు చదవండి.
కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రి గారి

పల్నాటి రెడ్డి

చరిత్రాత్మక నవల - వెల రు. 6—50
యిప్పుడే వెలువడ్డాయి!
మాట నేర్పరితనం - మునిమాణిక్యం 1—25
భోగకిరణాలు - ఆదిరాజు వీరభద్రరావు 1—50
త్రిశంకు స్వర్గం (నాటిక) విడివిపాల 0—75
మా కితర పుస్తకాలు కావలసినా మాకు వ్రాయండి. గ్రంథాలయాలకు - స్కూళ్ళకు కావలసిన పుస్తకాలు సప్లై చేయగలం. మంచి కమీషన్ ఇవ్వబడును. ఒకేసారి రు. 6/- విలువగల పుస్తకాలు తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితం.

కవితా పబ్లికేషన్స్
ఖి. గవర్నరుపేట పోస్టు - విజయవాడ-2.

టెండరు నోటీసు

యీ దిగువ ఇవ్వబడిన పనికి 25—2—59 తేది సాయంకాలము 5 గంటల లోగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

కోడూరు పంచాయతీ హాస్పిటల్ బిల్డింగు రిపేరు పనులు యెస్టిమేటు మొత్తము రూ. 4300/- లు.

టెండరు డిపాజిట్టు మొత్తం రూ. 50/- లు.

పూర్తివివరము మా పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—వేల్లపాళెం వెంకురెడ్డి - ప్రెసిడెంటు.
కోడూరు పంచాయతీబోర్డు, నెల్లూరుజిల్లా.

ఆవుపెయ్యలు కనుపడలేదు

మూడూ తెల్లవి. ఒకటి 6 సం॥ లది, నిలువు కొమ్ములు కొద్దిలోవంపు, 5½ అడుగులెత్తు. బందాలు వేసిన గుర్తులు వున్నవి. రెండోది: మధ్యాకింపైన, కట్టుప్రాయం, బందాలు వేసిన కాలిగుర్తులు, చక్కని నిలువుకొమ్ములు 4 అంగుళాలు పొడవుంటవి. మూడోది: ఎదది, 2½ సం॥ వయసు, కుడికాలు వెనకప్రక్కన - మోకాలు పైన విరిగి కట్టుకట్టిన మచ్చవున్నది. కొమ్ములు రాబోతున్నవి. ఇవి మరుపూరునుండి 20 రోజులక్రితం తప్పించుకున్నవి. పోబడి తెలిపిన బహుమతి యివ్వగలము.

—రాచపూటి శేషాచలంశెట్టి,
పెద్దపోస్టాఫీసు ఎదుట - నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O, S. No. 202 of 1958,

అరిపాల శంకరరెడ్డి —వాది.

(1) కొమండూరు రామకృష్ణమాచార్యులు (2) నేలటూరు రాజమ్మ (3) నేలటూరు తంగమ్మ వగయిరాలు —ప్రతివాదులు.

ఆదుమానం బాకీగా దాఖలుచేసిన యీ దావా 1, 2, 3 ప్రతివాదులకు నోటీసుకుగా 5—3—59 తేదికి వాయిదా వేయబడివున్నది. ఆరోజు పగలు 11 గం॥కు ఆ ప్రతివాదులు పై కోర్టుకు హాజరుకానియెడల దావా వారి పరోక్షమున తీర్మానించబడును.

—మేనకూరు మోహనరామరెడ్డి—వాదిఅడ్వకేటు

డోను డి॥ ము॥ కోర్టులో

అ. సె. 57/58 రు. ఇ. పి. నెం. 7/59 రు.

కె. జనార్దనమ్మ ... —వాది.
ఇనా. బంటెన్న ... —ప్రతివాది.

వేలంనోటీసు:- ప్రతివాది తా॥ చెర్కుల వారు గ్రామం పొలంలోని స. నెం. 129, 130, 127/1 కు కన్నెర 10 ఎకరాలభూములు డిక్రీబాకీలోకి గాను 19—3—1959 తేదిన పై కోర్టులో వేలము వేయబడును.

—ఇనా. కృష్ణమాచార్లు - వాదిఅడ్వకేటు.

కీ. శే. నెల్లూరు వేంకటరామానాయుడు మిత్రుని యశ్రుతర్పణము

కవిపరమాణువు
శ్రీ అయితం కాళీవరప్రసాదరావు

చనిపోవా? యిది నిజమా!
విసివరి పత్యంబు లేక విశ్రాంతియా! యే
మనవగు వెంకట్రామా!
వినియుట నమ్మంగ లేని విపలవార్తన్.

"నాయుడుగారూ! రామా
నాయుడుగారూ" అనియిక నా నాలుక యిం
కెరియెద నినుగని పిలుచుచు
ధ్యేయం బిక నీకు కీర్తియేగద! మాకున్.

నీ పత్రికా పుత్రి విభులాంధ్రభూమిలో
నెన్నాళ్లు నడయాడు నన్ని నాళ్లు;
నీహార్మి సఖులుగా నిలిచిన నెల్లూరి
పిన్న పెద్దలు నిల్చునన్ని నాళ్ళు;
నీ చెల్మిగతి రుచిజూచిన రైతులు
విశ్వాణముగనున్న యన్ని నాళ్లు;
నీ మూలమున బలంబీమహిని గొన్నట్టి
యున్నలు ప్రభుత నున్నన్ని నాళ్ళు;
ఆంధ్ర దేశాన రాజకీయప్రభావ
మున్నయన్నాళ్ళు, నీనామ ముండితీరు
దశదిగంతరవీధి శాశ్వతా నీకు;
రామనాయుడ! చింతిలరాదు మేము.

ఈ నెల్లూరుపురంబు, నీ మహిమ నా?
యేనాటికింగాని; యి
చ్చోసే యనలేని ఆంధ్ర జనతా
శ్రీదేశస్థలం బెల్ల ని
న్నే నాయుడున్ మఱువంగబోదు; పకలం
బిప్పట్ల నీ నాయకృపేన్
గానన్ వచ్చె 'జమీను రైతు' మతిపన్
కన్నీరు మున్నీరుగన్.

ధన్యుండవు నీవన్నిట
మాన్యా! నినుగూర్చి చింతమా కేమిటికిన్?
విన్యస్తంబగు చెలిమిని
జన్యంబిట మాకు వగపు; సాజంబిదియున్.

నీదు ఫలోక్తులు దలచిన,
నీదగు నమ్రత్వభంగి నెమ్మదిగనినన్
సాదులు నెలకే మఱువరు
యాదృశమగు మిత్రసమితి మఱువంగలదా?

లోకయాత్రను సాగించి, నాకమునకు
జత్యనంబోయినట్టి రామయ్య! వినుమా!
మాకు మానింపపురికిని నీకు దూర
మెప్పుడు గలుగదు మతుల నింకేల వగప.

పాకంబుచేసి నీ పత్రిక కొక్కని
యతడేడి? వాడు బ్రహ్మయగు గాక!
అతిరహస్యంబైనదయ్యె దాగిన దేది?
యది రసాతల విషయంబె యగుత!
తరిచయంబును గాని వార లెవ్వరు నీకు
యాతండు పబ్రహ్మె యగును గాక!
పత్రిక కెదురుగా బలికెడువాడేడి?
అతడు యముండైన నగును గాక!

యిదియె ప్రతిముగ బ్రతికిన బ్రతుకుని నెల్లూరన్ గలవారికెన్నటమంచి యురువ జేడుల యీడున వగినావు రామనాయుడ! మఱువంగ రాదుమాకు.

శ్రామనాయుడ! సందన
పీమాంతికముదు గూడ చిత్తములోనన్
నీ మిత్రుల నీ నెల్లూర
ధామంబును మఱువలేవు; తథ్యమునమ్మా.

మఱువవు నీవున్, మేమున్
మఱువము, దర్శన మొసగదు మఱికెంతయు, నీ
తెలుగులు, సెలవాక్కులు, నీ
మతిమతి స్వప్నానగూడ మాకనుభూతుల్.

పకడా! వెంకటరామా! నీకొలుదుగా
స్వర్గంబులో పెక్కుగా
ఘనముల్ దేవవిభుండు గూర్పగ నుసన
స్తోకంబుగా శాంతి యా
త్మకు పై నిల్చునుగాత! నీ కృతములా
ధర్మంబులానందమున్
పకలప్రక్రియ గూర్చుగావుతను, న
త్రాంతంబు రూఢస్థితిన్.

శాంతిబొందును గాత! సర్వేశుకృపచేత
విశ్వాణముగ నీ మహోన్న తాత్మ;
స్మరియించుగావుత! నిరతంబు నీకీర్తి
మాన్యులు నెల్లూరు మండలంబు;
శాశ్వతంబగుగాత! స్థాపించినట్టి 'జ
మీను రైతు' పత్రిక మేలికళల;
విలసిల్లుగావుత! తులలేని కళలతో
నెలలచ్చి నటియించి నీ కృపావ;
బ్రతికియుండిన ప్రాణి యొప్పట్లనిలిచె
శాశ్వతంబుగ, నేల విచారమింక;
తలచికొందుము గాత! భ్రాంతిలు పతంబు
బ్రతిక నెల్లూరి వేంకటరామయార్య.

శ్రీ రామానాయుని నిర్యాణము

ప్రొఫెసర్ టి. అంజనగారు

ముప్పదేండ్లుగ పత్రికాముఖమునందు
లఘువిమర్శల జేయుచు లాఘవమున
కలముగదలించె, బహుచమత్కారముగను!
ఆంధ్ర పర్వంత, రామనాయుడు ధరిత్రి.

రాజకీయ విభేదముల్ రాజకొనిన
వ్యక్తిగౌరవమింతలేని వృద్ధపుచ్చు
డుభయవాదమ్ములకు చోటు నొసగుచుండు
రామనాయుడు, స్వర్గపురమ్ము జేరె!

చనియె దివికి, "నెల్లూరిముచ్చట్లు" దెలుప
"చిత్రగుప్త" నామాంతిం కేమసీదు
రంధరుండు, మా నెల్లూరు రామనాయు
డకట! తన "జమీన్ రైతు" పుత్రికనువీడి.

నాయుడు అస్తమయం

శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యశాస్త్రి

అరిని యందర నొక్కట నాదరింతు
మంపని పనులను చక్కగా పొందుపరతు
చూడనట్టులె యన్నిట జాచుచుండు
రమ్యగుణధామ నెల్లూరు రామనామ.

పనులుగలవారు నీదరి ప్రాపుచుంద్రు
వారిపనులను సమయాన దీర జేతు
అందరకును విందపై యమరియుండు
విశదచారిత్ర నెల్లూరి ప్రీతిపాత్ర.

పత్యమేదైన వ్యక్తాని పత్పిదములు
అందుచుండుము మేల్మిపై పొందు గాను
ధివమునొందుట మందిద ధన్యచరిత,
తిరిగి స్థలమున బుట్టుట ధన్యుడనను.

రండయ్యో పోదాము

(14 వ పేజీతరువాయి)

ఈ దిశముగ మేపుకొను—చున్నట్టి కంచెల
ఖదితము చేయు జేజే—గా పెంచిరి నేడు॥
కంచెలకు కిస్తులేక—గడచెపూర్వమునుండి
కొంచెము గాగ కొన్ని—కూల్చి వేసిరి నేడు॥
తంత్రదీక్షలరీతి—దలచియే మరితిమి
తమకున్న హక్కులను—ధారబోసితి మెప్డో॥
'రంతుల్లపాహెచ్'కు రగిలించె యీహన్ను
అంతు, పంతులేక—అణచివేసెను నేడు॥
'అయిదు' 'పదు'లంటేను—అప్లికలయాపితిమి
అయిదులే "పదివంద" లాయె నేటికిజూడ॥
కవుమేరకు, ఆకుమెపకే మేకకు, లొక్కండు
పెను, పైన "యినాకంటా—కకు"తో
జాలంగు, మంచె॥
యేమరించిరిమనల—యెన్నిదినములనాడో
యేమాడ్కి పైకేమి—కెధవప్రబకు కాయెను॥
యినములుదీరిపోవ—గునములు ఖేదించె
రణ భేరిమ్రోగె—జే—గణన కెక్కదరింక॥
హక్కులగోలోప్పయి—అల్లాడుమనకు, పది
దిక్కుల రైతులంత—లేకిసాయకదతారు॥
పత్య, అహింసల—శాంతియుద్ధము, జయము
పత్యము గావ, ధైర్య—శౌర్యసాహసములతో॥
ధర్మబల మెటనున్న—దైవబలమటనుండు
ధర్మయుద్ధమదీన—తర్కమేటికిగాను॥
త్యాగకూరునిలక్ష్మి—బాగుగ పరియించు—
భోగలాలసులను—పూర్ణాహుతిజేయుటకు॥
మనదుకు దుపులగొట్టి—మహలు వెన్నోగట్టి—
ఘనులమనుకొను వారి—గర్వమణచుటకు॥
రైతుకొంపలగొట్టి—రాజ్యాల చేపట్టి—
పవరు జేరనువారి—సాధించివందాలె॥
విప్లాంశుజాలమంచు—విద్రవిసుచు, గ
ర్విష్ఠులై చెడువారి—దుష్టమార్గమాద్రిక్కు॥
అతినిరంకుశత చే—అణచి రైతులకొంప
లతిదుర హంకారు—లైనవారలనణచ॥
గొల్లచ్ఛహక్కుల—కొనిరాక పవలము
గొప్పభూముల హక్కు—కొని పత్తము లేక॥
జంకు, కొంకులేల—జాగేల, జడుపేల—
మంకులుప్పలవీడి—మనవారిందరుకూడి॥
పత్యాగ్రహాయుధము—శాంతిపంయుతము—
పత్యాత్ములుగ జేసి—పరవి, విజయముగూర్చు॥
బలహీన జాతికి—బలము నెంతయొగూర్చు—
బలయుతగర్వుల—బలమునంతయుగూల్చు॥
కోట్లకొలది ప్రజలు—గోడుగుడుచుచుండ
యిట్లు మీ కొంపల్లో—యెన్నాళ్లుండగలరు॥
నీ క్షేత్రపంచాన్ని—నిలుకు తిండిస్తున్న
నీకే నిద్రించిన—నిన్నెవరు కేపుదురు॥
అన్ని పమస్యలకంటె—అధికమా నీపమస్య
అలపభావము చేత—ఆదరించరుపరులు॥
హిందూదేశమునకు నీ—యందె కలదుముక్తి
అందరు నిన్ను జూచి—ఆదరింతురుగాన॥
నీదు పంఘము జేపి—నిద్రమత్తును బాపి
భేదభావముబోపి—భిన్నత్వము బాపి॥
తలలు పగిలిన గాని—పలలము తెగు గాని
నిలిచి ధైర్యముతోడ—గెలిచి తీరొందంగ॥
వ్యాధిదంష్ట్రనజిక్కి—వ్యధలచేతినదక్కి—
బాధనొందుటకంటె—పరమ శ్రేయముదీవ॥

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 225 of 1958.

పాలవల్లి రమణయ్య ... —వాది.
మీరా జకరలీ —ప్రతివాది.

వాది నీపైన ప్రాంశరునోటు తా॥ అసలు ఫాయిదాలు మొత్తమును రాబట్టుకొనుటకు దావా చేసి, నీ ఆక్షేపణకు గాను 3—3—59 తేదీ పగలు 10 గం॥కు వాయిదా వేయబడివున్నది. పదరు వాయిదాకు నీవు పై కోర్టుకు హాజరై నీకుగల ఆక్షేపణ తెలుపుకోవలెను.

—వై. రామారావు - వాదిఅడ్వకేటు.

నాయుడుగారు ఒక వ్యక్తిగాదు జీవకళతో ఒప్పే మహాసంస్థ!

-శ్రీ చుండి జగన్నాథం

శ్రీ నాయుడుగారిని గురించి నేనేమని వ్రాసేది. నేనాయనకు ఎంతో ఋణపడియున్నాను. నా జీవితాన్ని తీర్చిదిద్దడంలో పాలుపడిన మహనీయులలో నాయుడుగారొకరు. నన్ను పెంచి పెద్దజేసిన మా మేనమామ శ్రీ కపవరాజు శ్రీరాములుగారి తర్వాత నాయందు, నా కుటుంబమునందు అత్యంత వాత్సల్యంతో వర్తించినవారు శ్రీ నాయుడుగారు. ఇందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేకేలేదు. వారిని నేను కాదన్నా వారు నన్ను కాదనలేదు. ఆయన ప్రేమమూర్తి.

నాటి 'ప్రాగతోట'లో నెల్లూరుమువ్వట్లనే కలంపోట్లు తయారుచేస్తూ, మోకాళ్ళక్రింది కొక ఖద్దరువస్త్రం, పైనొక అంగవస్త్రం వేసుకొని, ఒక్కడాలో అల్పాహారం ముగించి, వెళ్లుతూవుంటే, అడుగో రో రామానాయుడు అని ఆప్యాయంగా, వింతగా ఆయనను గుర్తించినవారంటూవుండినదృశ్యం ఇప్పటికీ నాకు కండ్లకు కట్టినట్టుగానే వున్నది. ఆ తీరువారే, అప్పుడప్పుడూ నన్ను పలకరిస్తూ, ఏదో ఒకవిధంగా ఉత్సాహపరచేవారు నాయుడుగారు. జమీన్ రైతుద్యమంలో మా అన్నయ్య (శ్రీ చుండి విశ్వనాథంగారు), రంగాగారు, నాయుడుగారు మరింత సమానస్తులు గావడంతో, నాకు తరచు నాయుడుగారిని కలిసే అవకాశం కలిగేది. నా సత్యాగ్రహం, టెర్రరిజం అధ్యాయాలైన తర్వాత నేనెప్పుడు, ఎందుకు 'జమీన్ రైతు'లో చేరినానో సరిగ్గా జ్ఞాపకం రావడంలేదు. నేను పత్రికలో చేరిన కొన్నాళ్ళకే నాకు వివాహమైనది. ఓరుగంటి కృష్ణయ్యగారి ప్రోద్బలంతో, నాయుడుగారికి నా సంకల్పాన్నిగూర్చి చెప్పినాను. యింకేముంది. అంతపనీ ఐపోయింది. 'మా జగన్నాథం పెండ్లి' అనే శీర్షికతో ప్రకటనలు, పార్టీలు అట్టహాసంగా జరిగినవి. నాయుడుగారితో నా సంపర్క విశేషాలు తలచుకుంటే, పూర్వజన్మ సంస్కారం ఫలితమేననిపిస్తుంది.

నాయుడుగారు నన్నెంత ప్రేమించినా ఆయనకు కడకు ఆశాభంగమే మిగిలింది. దూరంనుంచి చూచి సంతోషించి ఆశీర్వదించడమే ఆయనకు మిగిలింది. తాను పెంచిన సంస్థకూ, నాకూ యశశ్చంద్రిక లాగనూరేటట్లు రెంటినీకల్పి ముడివేయవలెనని ఆయన విశ్వప్రయత్నం చేశాడు. కాని, కథ ఇంకోవిధంగా నడిచింది. మా మేనమామ స్థితీ అంతే అయింది. నన్ను మహాసంస్కృత పండితుణ్ణిగా, గొప్ప ప్రొఫెసరుగా చేయవలెనని ఆయన కృషిచేస్తే నేను చదువేమానుకొని, పచ్చిరౌడీగా సిద్ధమైనాను. ఇందుకు నా సహచారి రేబాల లచ్చయ్య సాక్ష్యం (లచ్చయ్యా, క్షమించు!) (ఏతే నేనిప్పటికైనా మంచి పత్రికోజకుడవుతానని మా అన్నయ్యకుమాత్రం విశ్వాసం వుండేది.) చదువుమానుకున్న తర్వాత విద్యమీద విపరీతమైన ఆసక్తి కలిగింది. ఆదాహం యిప్పటికీ తీరలేదు. దీనికి ముఖ్యకారకుడు శ్రీ ములుమూడి నారాయణరావుగారు. ఈయన సాహచర్యంవల్ల (శుశ్రూషవల్లా అనికూడా అనవచ్చు) జ్ఞానార్జనకై తృష్ణ కలిగింది. తండ్రికి తెలియకుండా తల్లియిచ్చిన రెండు మూడు రూపాయలు పెట్టి, చేంబర్సువారి పాత 'కరెంట్ హిస్టరీ' పత్రికలు ముప్పైకొని, చదివి దగ్గర పెట్టుకునేవాడు. ఏ సంగతి ఏ గ్రంథంలోవుందో ఏ గ్రంథం ఏ కంపెనీవారిదో ఆయనకు అంతా కంఠపాఠం. ఆయన లైబ్రరీలో సగం పుస్తకాల కాటలాగులే వుండేవి. శ్రీ ములుమూడి నారాయణరావు నాకు విద్యాభ్యాసం చేయించిన తర్వాత కీ.శే. ఓరుగంటి వెంకటేశ్వర్లు నాకు గురువై, సెచ్చెలియై, సమస్తమై నన్ను కడతేర్చినాడు. అదిమొదలు నాలో విజ్ఞానదీపం వెలిగింది. తదుపరి సత్యాగ్రహియై, టెర్రరిస్టునై, కమ్యూనిస్టునై మహాయోగి పుచ్చలపల్లి సుందరయ్య వాత్సల్యాన్నిపొంది, ఆయన యోగాన్ని స్వీకరించేశక్తి లేకున్నా, యథాశక్తి పండితనాన్ని, పిడివాదాన్ని గ్రహించి, సగందారిలో ఆయన్నువిడిచి, నాదోవన నేనోయినాను. ఇక నా రాజకీయం, నా జీవనం నేను నడుపుకోవలసిన స్థితిలో, నేను నాయుడుగారి ప్రేమకు పాత్రుడనై 'జమీన్ రైతు'లో ప్రవేశించాను. నాకిష్టాలంతట (ఆర్థికమైనవి) గట్టెక్కవని చెప్పవచ్చును. ఉద్యోగం పురుషలక్షణమేగాక, నాకొక సాంఘిక హరపతి కలిగింది. అంతట, నాయుడుగారి ప్రోత్సాహంవలన ఒకయింటివాణ్ణయినందుకుగూడా నే నెన్నడు విచారించవలసిన స్థితి లగలేదు. ఇదంతా వారి ఆశీర్వాద బలమేనని నా నమ్మకం.

'జమీన్ రైతు' నేను కొన్నాళ్ళకు వదలి, పిదప 'ఆంధ్రప్రభ'లో చేరితిని. అక్కడా నాయుడుగారు నన్ను వదలలేదు. చెన్నపురి వచ్చినపుడల్లా మా యింటికి వచ్చేవారు. ఆయన మా యింటికి వచ్చినరోజు మాకు పండగే. ఆయన మాటతీరు, ఆ ప్రేమస్వరూపం వర్ణనాతీతం. నా చేత ఏదో వ్రాయించుకున్నదాకా ఆయన కదిలేవారుకారు.

మరికొన్నాళ్ళకు, నాకు 'ఆంధ్రపత్రిక'లో ఉద్యోగం కుదిర్చివచ్చి చెప్పినారు. ఇట్టి ఆవ్యాజకటాక్షం ఆయనకు సహజమైపోయింది. ఏతే నేను 'ఆంధ్రపత్రిక'నుంచి కొంతకాలానికి విరమించుకున్నాను. విరమించుకుని, ఇంకో ప్రదేశానికి, ఇంకోపత్రిక (వారపత్రిక) కొందరితో కలిసిపెడదామని సైకెక్కి, దారిలో నెల్లూరులో దిగినాను. గూడూరు స్టేషనులో నాయుడుగారు నా పెట్టెలోకి

—తరవాత 8 (డి) పేజీలో

వారు లేనిలోటు తీర్చరానిది

-శ్రీ కళా వెంకటరావు

శ్రీ రామానాయుడుగారి అస్తమయవార్త నన్ను దిగ్భ్రాంతుణ్ణి జేసింది. ప్రస్తుతం నా నియోజకవర్గంగావున్న కొత్తపేటలో ముప్పయి ఏండ్లక్రితం జరిగిన జమీన్ రైతుమహాసభలో వారితో మొదటనాకు పరిచయం ఏర్పడ్డది. అప్పటినుండి వారునాకు సన్నిహితులుగా వుంటూ; సంయుక్త మద్రాసులో, అతర్వాత ఆంధ్రలో, నేను జమీందారీరద్దు శాసనకర్తగావున్న సమయంలో, జమీన్దారీ రైతుల పరిస్థితుల అభివృద్ధికి సంబంధించి అనేక విషయాలలో నాకు సలహాలిస్తుండినారు. పుత్సాహవంతుడయిన మిత్రుడు శ్రీ రామానాయుడు. ప్రజాహిత జీవితపరిధులను గుర్తించినవారై, ఎల్లప్పుడూ భూమికి సంబంధించి అభ్యుదయకరమైన సంస్కరణలను కోరుతుండేవారు. అంధ్ర ప్రజాసేవా రంగములోను; ముఖ్యంగా వారు శ్రమించిన రంగములలోను వారిలేనిలోటు తీర్చరానిది. వారు ఏ ఆశయాదర్శాలకొరకై పనిజేసి, దివంగతులైనారో, 'జమీన్ రైతు' వాటి ననుగుణంగా నడుచుకొనగలదని ఆశిస్తాను. వారి ఆత్మకు శాంతికలుగుగాక!

ఒక జ్వాల చల్లారిపోయింది!

-ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

ఒక జ్వాల చల్లారిపోయినది. నలభైయేండ్ల క్రింద నలుగువరె చిందిపడ్డ నిప్పు రవ్వ. పాశ్చాత్య ప్రభుత్వానికి ఎదురుతిరిగిన గ్రామ కుటుంబాలలో అంకురించింది మొట్టమొదట. తరువాత జమీన్దారుల దౌర్జన్యాన్ని కాల్చడానికి జ్వలించింది. పాతికసంవత్సరాలు పట్టుదలతో నిజాయితీకి నిలబడి నెల్లూరు మండలంలో చీకట్లు క్రమ్మకుండా నలుమూలలా వెలిగించింది. ఆలీల నెల్లూరు వెంకట్రామానాయుడు అంటే అతిశయంలేదేమో.

పోట్లపూడి సముద్రతీరగ్రామం. అది కనకమ్మగారి నివాసస్థానము. ఆ గ్రామానికి వెళ్ళాము. ఉన్నవ లక్ష్మినారాయణగారు మాకు నాయకుడు. నెల్లూరునుంచి జట్కాబండ్లు రివ్వున నడిచినవి. నేనున్న బండిలో దువ్వూరి రామిరెడ్డి — రామానాయుడు ఇంకెవ్వరూ లేరు. రామిరెడ్డిగారు తమ తొలి రచనలు చదువుతున్నారు. రామానాయుడు పదేపదే పద్యాలను పరిక్కకుపెట్టి జాతీయోద్యమ ప్రస్తావనలతో ఉద్రేకించసాగాడు. ఆనాటి మా మైత్రి ఇప్పటివరకును అప్రతిహతంగా — అకలంకంగా సాగింది. నేను — ఆనాడు — తీవ్రంగా తిండ్రితో వ్రాసిన పద్యాలెన్నో ఆయనకు కంఠస్థములై — పిమ్మట నాకు అందినవి. శ్రీమతి కనకమ్మ సోదరి అప్పుడు గంపెడు సొమ్ములతో శోభిస్తూ వుండేది. ఆమె స్వయంగా నిగావుంచిచేయించిన ఫలహారాలు — మీగడపెరుగు పెద్ద పెద్ద వెండికంచాలలో పెట్టి — పోసి తినరే మండీ అనేది. నాలుగయిదురోజులున్నాము. అందరికీ ఆత్మీయబాధ కలిగింది. ఉత్తరాశ్వాసం అనే పద్యాలు అక్కడ వ్రాసినవే. వాటిని ఆవేశంతో నాయుడుచదివితే — ఉన్నవవారు ఊగిపోయేవారు. రామిరెడ్డిగారికిలం దేశాభిమాన దీక్షవహించడానికి ఆయన కొంత కారణమనుకొందును.

పెన్న ప్రవహిస్తూనేవున్నది. ఎన్ని వరదలు పెట్టిందో, ఎంత జీవనప్రదానం చేసిందో గణింపలేము. పల్లెలుమారినవి. పట్టణాలకు క్రొత్తరూపువచ్చింది. సమాజం సమూలంగా కదిలి కనిపించి నవనాగరికతలో తేలుతున్నది.

భారత స్వాతంత్ర్యము సంపాదించాము. ఆంధ్రరాష్ట్రమూ — విశాలాంధ్ర ఆనాటి కలలూ కామితాలు — యదార్థములైనవి. ఇటీవల కలుసుకొన్నాము. పార్టీపత్రికల విషయాలలో నా అభిప్రాయాలు అడిగాడు. చెప్పితిని. ఆదర్శమేమిటన్నాడు. 'భారతము అఖండమన్నాను. కాని గర్భవిచ్ఛిత్తికి జరిగే కార్యాలన్నీ దేశద్రోహమేనన్నారు. అట్టి దుశ్చింతలు ఏ పార్టీలోవున్నా సరే పోరాడవలసిందేనన్నాను. జయహింద్ అన్నాడు. ఇంతలోనే మనమువదలిపెట్టి శాశ్వతవిశ్రాంతిని తీసికొన్నాడు.

నిరాడంబర ప్రజాసేవకుడు

-శ్రీ బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి

1929 సంవత్సరం నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘము, నెల్లూరులో స్థాపించినప్పటినుండి, నాకు శ్రీ నాయుడుగారు బాగా పరిచయము. అప్పటినుండి చివరిదాకా, వారు పక్షవాతములో జబ్బుపడేవరకు విరామములేకుండ ఏదోయొక ప్రజాసేవ కార్యక్రమములో నిరంతరము కృషిచేయుచు వచ్చినారు. జమీన్ రైతుసంఘము స్థాపించి జిల్లాలోనే కాకుండ ఆంధ్రరాష్ట్రములోని అన్నిజిల్లాలు పర్యటించి, ప్రతిజిల్లాలోను సంఘములు స్థాపించి, అన్ని జమీన్లలోను తిరిగి, అచ్చటి స్థితిగతులు విచారించి, వారు స్థాపించిన జమీన్ రైతు పత్రికద్వారా ప్రచురించి, జమీన్దారీ విధానము రద్దుపరచుట అత్యవసరమనే భావము రాష్ట్రకాంగ్రెసు పెద్దనాయకులకేగాక, గ్రామీణ, పరిజనులకు పరిచితము వారి మనస్సు కిత్వారు అనుకూల్యమైన విధాన పత్రికలద్వారా, ప్రతికలద్వారా, పాటలుగా, పద్యాలుగా ప్రబోధము గావించి, గ్రామీణ ప్రజలను రాజకీయ చైతన్యము కలిగించిరి.

1937లో వారు జమీన్ రైతు పత్రికద్వారా గావించిన ప్రచారము ప్రజలకు బాగానచ్చినందునే, కాంగ్రెసుకు నాటి ఎన్నికలలో అఖండవిజయము చేకూరినది. జమీన్లు రద్దు అయ్యేవరకు నిర్విరామముగా నిరంతరము అందులకై కృషిచేసి, చివరకు జమీన్లు రద్దుకాగా, చూచి ఆనందపడ్డారు. కాంగ్రెసులో చాలకాలమునుండి వుంటు ఎంతో సేవ చేసినారు. ఏపదవినిగోరని ఎంతో సేవచేసిన నిరాడంబరమైన వ్యక్తి శ్రీ నాయుడుగారు. జమీన్ రైతు పత్రిక, (విధానము) నారు జీవించివుంతవరకుకూడ ఎన్నిపోకడలుపోయిన ఏ ఉపఎన్నికవచ్చినా, చివరకు కాంగ్రెసునే బలపరచుచు, వారికి కాంగ్రెసుకుగల నిశ్చలమైన భక్తిని చాటిరి. దేశ స్వాతంత్ర్యముకొరకు ఎంతగానో కృషిచేసి అది సఫలమగాగానే చూచి ఆనందపడ్డారు. వారి జీవితములో వారు కృషిచేసిన మహత్తర కార్యములు రెండు సఫలమై వారుచూచి తృప్తి

—తరవాత 8 (డి) పేజీలో

శ్రీ రామానాయుడుగారి ఎలక్షన్ ప్రచారంలో సువర్ణఘట్టాలు : 1937 ఎన్నికలు : వ్యంగ్యచిత్రాలు

శ్రీ రామానాయుడుగారి బ్రిటిష్ ఇండియాలోని సినిమాకంపెనీల వ్యాపారం వల్ల 1937 ఎన్నికలలో, కేవలం మీడియా ద్వారా ప్రచారమే జరిపి అసెంబ్లీకి ఎంపిక అవడం సాధ్యం కాదు. నిర్వచనంలోనే కాలిపోయే సినిమా. ఆంధ్రలో ఎన్నికలప్రచారాలు, వ్యాసాలద్వారాలు, బాటిల్ ఫ్రంట్ వ్యాసాలద్వారా సాగిపోయినట్లే, రామానాయుడుగారి ఇంటర్వ్యూలు కూడా ఎన్నికలకు ముందు ప్రచురించబడ్డాయి.

రామానాయుడు ఎన్నికల ప్రచారం మే నుంచి 1934 ఎన్నికలలోకి కొనసాగింది. తిరిగి కాంగ్రెసులోకి రావటం - కొందరు వద్దనడం వల్లనో; కాంగ్రెసులోనే ఉన్నా ఆదర్శాలకోసమో; వారి వ్యతిరేకులు జస్టిస్ పార్టీని కొనసాగించడానికి రామయ్యగారిమీద పోటీ పెట్టడం, ఆ ప్రయత్నం ఎన్నిక ప్రచారం అవడం జరిగింది. ప్రజలకు ప్రాముఖ్యమున్న సూత్రాలపై అప్పుడే కాంగ్రెసులోనూ అప్పుడప్పుడే ప్రజలకున్నట్లుగా; వారింకొక ఎన్నికలలో రామయ్యగారిమీద ప్రజలకు వ్యతిరేకతతో రెండింటిలోనూ మాగ్నిసిరోయింది.

బాలకొండాచార్యులు
బాలంరెడ్డి పోలయ్య
రంగనాయకులు వీరయ్యగారు—
రంగనాయకులు మూర్తిగారు ॥

జమిన్‌దారుల
ఒళ్లుతెలియని సిగం



(పల్లెటూళ్లకు వెళ్లుటకోసం—పల్లవు)

జమిన్‌దారు.

పన్నెమ్మిదకుంబె మన్నుబియిస్తాన
దానుపిటకుంబె పలివిపేయిస్తాన
పంటపుల్యిగిలువుల్ను బండిబెట్టిస్తాన
పంటబాగింటలు పాడుజేయిస్తాన
జబర్దస్తితో అన్ని జస్టిజేయిస్తాన
కాదు! పోదు! జమిందారీదిద్ద అనిపిస్తాన
తాను.

పల్లెటూళ్లలో ఓటు పడవేసివస్తాన
ఎగిరి పల్లెలో ఓటు పడవేసివస్తాన
పంచి, పెంచి, పిది-ఉన్వేసివస్తాన
ఎట్టంగాకార్యాన్ని—చక్క బెట్టుంటాన
—అన్న ఏమంటావో!

కాంగ్రెసువారు పల్లెటూళ్లకు బోతే—



కాంగ్రెసీలభ్యర్థి గోపాలరెడ్డిగారు పల్లెటూళ్లకువెళ్తే ఎక్కడలేని అపూర్వోత్సాహం! ఓ! ఎక్కడస్వాగతాలు! ఎక్కడస్వాగతాలు!!

కాపాడిపట్ల పరిరక్షకిస్తివి—
కావ్యవహారము వివరంచిస్తివి లా॥
కమ్మపంపుల తమపుర్చిస్తివి—
కాస్తలోన్ను ఆస్తివి లా॥
రైతుబిడ్డని మాకొంచాలా—
రైతుసేవక కాకపోవాలా లా॥
ప్రజలకోసం పోరాడేవు—
ప్రజలక పిన్నైన్నిదాసం లా॥
భారిమోటుల దూరకైతివి—
చెయ్యిలాగుమ ప్రజలతోస్తివి లా॥

తమపాట ఎంత వంతలనం కలిగించిందో చెప్పకేయు. ఎవరి మాటబట్టివా యీ పాట!

ఇంకితో పూ హ మ్మా దా—
దా య్య వాదరి ఆకసుపింతకేవు.
ఎవ్వరుకపోయినా వ్యతిరేకి. ఆవాతా
వరణంతో రామయ్యనాదరి వేకి ఒక
పీకపుకంబయిన్ది దాపరికి ఎలా పాట

ఇచ్చినపైపా నటకాయప్పాతో—
ఎవ్వరి కమ్ముకు రంగా ॥
తప్పులహేయంబి నమగొకిందిరి—
తొ ల్లనుండియు రంగా ॥
పుట్టకట్లు పోరుకే చా—
కట్టుమాటతో రంగా ॥
దొట్టి పాయా కడటి చరితము—
కట్టిక్కించరే రంగా ॥
కమ్మపంపమే పలి కిమ్ముకున్నది—
కావర పూర్విలి రంగా ॥
కమ్మణ కాంగ్రెస్—బొమ్మకైకారిరి—
కరవటమస్తే రంగా ॥
రావు, కాన్తుర కమ్మకొంచెయ్—
లాభియశేయని రంగా ॥
బిమవందల దక్కేయ్యగ్గం—
బక్కాచూడర రంగా ॥

ఈ ఎన్నికలో రంగారావు ఆఖండ విజయం పొందారు.

1937

'జమిన్‌రైతు' దినచరంలో 1937 ఎన్నికలు ఒక మహోత్సవం కాలం. ఆ ఎన్నికలలో 'జమిన్‌రైతు' ఆర్థ్యాపూర్వంగా ప్రచారంచేసింది,ఓటుమార్చిపోవడానికి ఓటర్లకు మాటలు కాస్తూలాలు—పలుమాటలు| జమిన్‌దార్లకు, జస్టిస్ పార్టీవారికి ఆ ప్రచారంలో సమస్త రాగాలాపించి, ఏమాత్రంకూడా పూర్తయింది

జస్టిస్‌వారు పల్లెటూళ్లకు బోతే..



జస్టిసు అభ్యర్థి రామచంద్రారెడ్డిగారు పల్లెటూళ్లకు వెళ్లితే
పలిచినాగూడా ఒక్కమనిషైనా రాడే!
—ఇంతా-కాలం మారిందన్నమాట!

సిగ్గట్లు !!
ఇదేనా రెడ్డిగారి దేశసేవ?



ఎలక్షన్ వారంరోజులూ మాత్రమేవున్నది.) సివి ప్రశ్నల్నంగా పూరించలపించిగాని, బహిరంగంగా తిరగవద్దని, కనబడవద్దని చెప్పారు. అభ్యర్థి యిష్టము పటింగా లేదు. అతిమ ఆ డొక్కల్య వంశపుపెద్దలకు రాజ మఖ్యుడు. కానీయా కొన్నిజిల్లాల్ని బహిరంగసభ రమవ్యంగా యీ వర్తమా నమవందింది వెళ్లిపోయాడు. కాని నేను ఆ వారంరోజులు తిరిగి జాగ్రత్తగా కాలం గడపలపివర్చినది".

గూడూరు డివిజన్‌లో వెంకటగిరిరాజా బ్రహ్మయ్యదీ వెంకటనారాయణరెడ్డి గారల మధ్య; కావలి డివిజన్‌లో వేజవాడ రామచంద్రారెడ్డి-వేజవాడ గోపాలరెడ్డి

జస్టిసుతల్లి చతికిలబడ్డది; ఎత్తండి! ఎత్తండి!!



జస్టిసనే వినుగ చతికిలబడ్డది (పార్టీ అనే నరాల బలులేక) పార్టీ నాయకులెంత ఎత్తినా కూలబడిపోతుంది పాపం! ఆఖ్ఖే ఎంతేనుగ! ఎంతేనుగ!! కాలపశార్తు దైవబలం సన్నగిల్లడంతో అలా అయిందిగాని

వచ్చేజన్మలోనైనా మంచికర్మ జేసుకో!

కాంగ్రెసు జయమని కొట్టరా!"

అని చెప్పగొట్టి కాంగ్రెస్ ధ్వంసా నాదాన్ని వినిపించేవారు.

"పర్వతపెద్దలూ పీఠపవర్యులారా! దొర్లపెద్దోడ్డర ఎల్లడ్డారూ!

అనిపాట పాడిచారు. ఈ పాట చేరిగ్రామము, ఎవరినుండి వేడంకే ఆతిథ్యమోక్తిగాని

చివరని సింగంపేట ఆమె వాణి ద్వారా ఎవరెవరి [illegible] వున్నవో తాను పోతచెప్పేవారు. [illegible] రాయుడు. 'సింగ' కల్పన [illegible] రిగా పరిగిణించి, ఎలక్షన్ [illegible] రాదారంలోని విశ్లేషణం. 1937 [illegible] ఎన్నికలలో ఒక్క-

జస్టిస్ చిందులు



సంపాదకీయము

(2 వ పేజీతరువాయి)

"వ్యర్థులబట్ట అభిమానం చూపించుటే తుండ వచ్చునాని, కలాన్నిమూతకోం కుదవపెట్ట లేదు"అనేవాడు శ్రీ రాయుడుగారు.మూడవ యూనత కొట్లు. కనుచూపెవెండ్ల పరిశీలా యూజన్యంలో ఎంతో సేవి, నిజాయితీని కనపరచారు. ఎన్ని ముడిగాణా లాన్నిటా పరిశీలించుటలో పరిశీలనా పక్షి, పేరు విలబెట్టుకోవడానికి రాయుడు గారి విశుద్ధవర్తన, నిర్మల హృదయము కారణాలు.

"పెండ్లిబొమ్మలు', 'చందాలివ్వని పెద్దలు' రాయుడుగారి కళాత్మకవిన్యాసాలని వారి మిత్రులు. పత్రికా ప్రపంచంలో ఇది 'జమీన్ రైతు' విస్తృత లక్షణాలుండే ఆయుక్త కాదే

దొరవారు తోకముడుచుకొని కందుకూరు మార్గంబట్టారే



(గూడూరు డివిజన్‌లో ఓడి, కందుకూరుకు పోతున్నారని భావం)

రాజా, మునిస్వామ్యా, పాత్రో,
పాములపాటయ్య, కుప్ప
స్వామిగారలు పీడితారని ॥

ఈ విధంగా ప్రజలలో పుకార్లన్నిన్ని, పుట్రిలాన్ని చెప్పగొట్టి కాంగ్రెస్ ఘన అఖండ విజయాన్ని సూచించి రాయుడు గారివనలు, వ్యాఖ్యలనిచ్చాలు.


జమిన్‌రైతు కేరింతలో, సువర్ణఘట్టాలుగా చెప్పుకోదగిన 1937 ఎన్నికలకు సంబంధించిన కొన్ని వ్యంగచిత్రాలను పునర్ముద్రిస్తున్నాం. ఎలక్షన్ ప్రచారంలో శ్రీ రామానాయుడుగారు ఆనుపరించిన సూక్ష్మ పోరడలను శోధిత్తిరంచాలి పరిచయించేవి పుస్తకంలో పెట్టిన పున్నుద్రిస్తు న్నామంటే, ఏ వ్యక్తికో బాధకలిగించాలని కాదని చవియుగా మనవిచేస్తున్నాము

—

పోనూరా! రేపు, ఓట్ల భర్యోత్సు కుది సమయంలో ప్రయాణంకుండా యి రేపు విస్మయాలైన పల్లెలకు ఎంతో దూరమ కారణంగా పోటాయెకి వారి అభిపాప్రాయం. దాతృత్వాన్ని ఆరూపంలోనైనా ప్రోత్సహించాలకోవడం వారి ధ్యేయం. దానివారు యూహకుండా భావించేవారుంటారు; ఎంతో గౌరవప్రదమైన ఆదర్శకార్యంగా తలంచేవారు. పత్రికను విస్తృతంచేసి చెప్పించుకొని, చందాలివ్వక, కనుబొమ్మలు మూడా చెప్పని కొందరి పాఠకులతో "చందాలివ్వని పెద్దలు" ద్వారా వ్యవహరించి దండిచ్చు కొయ్యగూడదని వారిచ్చిన్నం. వీరి పుట్యోగులపట్ల ఎంతో ఆదరణ, ఇచ్చిన్యాన్ని ప్రదర్శించేవారు. ఎవరిదగ్గి ఆ ప్రయాణంలో, పనిపుట్టినా లేకపోయినా, ఆఫీసులో చెప్పకుండా వారు. ఆ విషయాలో ఒక్కసారైనా మాటాడి పోయేవారు. కాని ఆ కార్యనిమగ్నత కారణంగా ఆకస్మికంగా కనుమరుగైపోయారు. కాని ఆ కార్యనిమగ్నత కారణంగా ఆకస్మికంగా కనుమరుగైపోయారు. ఆ బాధ ఎంతో ఓచ్చుతుంటుంది.

రాయుడుగారి పుట్టిన, 'జమీన్ రైతు' పత్రిక పుట్టింది 1937 ఎన్నికలలో. ఎన్నిక పరిచారంలో కర్మయోగిత్వాన్ని మొట్టమొదటగా పరిశీలించింది రాయుడుగారు,ఆ సమయంలో 'జమీన్ రైతు', వీరు రాయుడుగారి కాదు కర్తవ్యం ప్రారంభించారు. 'జమీన్ రైతు' వ్యవస్థాపకులలో నిర్వాహకులుగా వీరుకూడా వీరి పేరుని పత్రికలో చూడవచ్చు; కాని వీరు పుట్టుకలు, మిత్రులు, ప్రత్యర్థులు, మీకు అవసరమే ఆ వివరాలు నిర్వాహకులుగా చూడవచ్చు వీరి పేరు

జస్టిసుపార్టి అంత్యక్రియలు



ఎత్తరమ్మ జస్టిస్కు హారతి
—విధవలందరు
కొత్తకుండకు నిప్పులుబోసి
చెత్తకాల్లు ఱుగ్గంవేసి
ఉత్తమాకుడు బోల్లవేసి
చిత్తశేభ చెసిపేయక ॥ఎత్త॥

జస్టిసు ఖర్మక్రతువులు



"తిలోదకన్మమహ!
వాసోదకన్మమ!"

WANTED
Sales manager having knowledge to speak & Write Fluently Telugu fluently. Apply stating Qualifications & Experience.
P. B. No. 114 'ZAMINRYOTH'

జమీన్ రైతు జనకుని అస్తమయం

(2 వ పేజీ తరువాత)

నారు. మేజరు డాక్టరు రాజమన్నారుగారు ఎంతో ప్రేమపూర్వకంగా పలుపర్లు వారికై వా గా గా వచ్చి తగిన సలహాలిచ్చేవారు. డాక్టర్ల యీ అవ్యాజప్రేమ, కృషి నాయుడు గారి అదృష్టం. 18 మాసాలపాటు రోజా తప్పకుండావచ్చి అనుదిన చికిత్సానిర్ణయాన్ని చేసేవారు శ్రీ రామయ్యంగార్; తన తండ్రిని సుస్తుకు తెచ్చుకుంటూ, సేవకు పదవకాశంగా భావిస్తూ, సంతోషంగా సహకరించేవారు శ్రీ రామకృష్ణమూర్తి. వీరి ఋణం ఎలా తీర్చుకోవడం?

నాయుడు గారు అంతజబ్బులోకూడా నిముషం వారలేకుండా మందులు సేవించేవారు, ఆహారం తీసుకునేవారు; డాక్టర్ల సలహాలు తు.చ. తప్పకుండా పాటించేవారు. అంతేగాదు – స్వర్గస్తులగుటకు వారం రోజులు ముందువరకుగూడా, స్నానంపువయం అర్ఘ్యం గనం ఆచరించేవారు. ఆ రుగ్మతలో, అనిరవ స్థితిలో, గంటల పర్యంతరం లైలమూలు పూనుకొని, స్నానంచేయుదం, చూచేవారికి భయంగావుండేది. కాని స్నానమంటే వారికి ఎంతో పట్టుదల. అందువల్లనే కదలమెదలలేని స్థితిలో 539 రోజులు అంపశయ్యపై వున్నట్లు వుంటే, ఒక చిన్నవుండు అయినాగూడా ఎరుగరు. చలిగాలి, జలహీనం కారణంతో స్నానం ఒక్కరోజు మానుకొమ్మని పలవాయిస్తే పైనబడే నాయుడుగారు, చివరివారం రోజులు వారికైవారే ముగించుకున్నారు. వార్తా పత్రికలు చదువడంగూడా ఆ వారం రోజులుమాత్రమే తప్పిపోయినది.

చివరన జీర్ణశక్తి బొత్తుగా నశించింది; మాత్రలంత్రగ్గిపోయినది; నీరుపోచ్చింది–కడకు 6 తేదిరాత్రి 3.30 గంటలకు శారీరకబాధల నుండి శాశ్వత విముక్తిపొందారు.

నాయుడుగారి మరణవార్త తెలియగానే 7 తేది వుదయం వారిమిత్రులు, అభిమానులు వచ్చి వారి మృతదేహాన్ని దర్శించి, నలభై ఆయిదేండ్ల వారి మహోజ్వల పత్రికాహితకరిత్వాన్ని తలపోసి, కడపటి వీడ్కోలు ఇచ్చారు. శ్రీయుతులు తిక్కవరపు రామరెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, ఏ. సి. సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, డాక్టర్ యం. వి. ...స్వారెడ్డి, కాశిం వెంకటరెడ్డి, గంధవరపు ...నుమారెడ్డి, బేమూరు లక్ష్మయ్య, ఏనుగ ...ందరామరెడ్డి, పట్టాభిరామరెడ్డి, ఆనం ...ద్మనాభరెడ్డి, స్థానిక పత్రికా రచయితలు, ...వాహిని సంపాదకులు శ్రీ గోగినేని ఉమా...హేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్య...క్షులు మన్నేపల్లి హనుమంతరావు, రావిపాటి ... మహానంద, ప్రభృతి రాజకీయమిత్రులు; ...ంతులాడి యితర స్నేహితులు, అభిమానులు, ...ంధువులు యింటివద్ద వారిభౌతికకాయాన్ని ...ంచారు.

7 తేది 10.30 గంటలకు వారి మృతదేహం ఖద్దరు వస్త్రంతో, త్రివర్ణ పతాకంతో కప్పబడి, పూలహారాలు అలంకరించబడి, స్మశానవాటికకు కొంపోబడింది. ...యుతులు వెన్నెలకంటి రాఘవయ్య, ... హనుమారెడ్డి, రావిపాటి మహా... ...పల్లి హనుమంతరావు ప్రభృతి ... నాయకులు వారి భౌతికదేహాన్ని ...లో పాలుపంచుకున్నారు. దారిలో ... కార్మికుల పక్షంగా శ్రీ ఎతిరాజులు, ...యం గారి మృతకాయంపై, గౌరవ పు... పుష్పమాలవుంచారు. నాయుడు గారి భౌతికకాయానికి పవిత్ర పెన్నానది గర్భంలో మధ్యాహ్నం 11 గంటలప్పుడు దహనసంస్కారములు మహోన్నతంగా జరిగినవి.

జీవిత సంగ్రహం

శ్రీ రామానాయుడు గారు 1891 మే నెల 2 తేది నెల్లూరుతాలూకా కొత్తూరులో జన్మించారు. 1903-లో ప్రియమెట్రికులేషన్లో వుత్తీర్ణులైనారు.

1905 నుండి 1910 వరకు ఆనమూరు సుబ్బానాయుడు గారివద్ద వుద్యోగంలో వుండి, 1910-లో పొట్లపూడి యాక్టింగ్ కరణీకంలో ప్రవేశించారు. 1912-లో ఇందుకూరుపేట అసిస్టెంటు కరణీకం స్వీకరించారు. కరణంగా నేవుంటూ ఆంధ్రోద్యమము, రాజకీయ మహాసభలలో వుత్సాహంగా పాల్గొంటూ తన పూర్తికాలాన్ని, జీవితాన్ని దేశారాధనకు అంకితంచేయునిమిత్తం 1917 లో రాజీనామా యిచ్చారు. కంకణధారణంచేసి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. స్వాతంత్ర్య భానోదయంవరకు వివాహం చేసుకోకూడదని అప్పటి ప్రతిజ్ఞనమపరించేవారు జీవితాంతం వరకు అవివాహితులుగా వుండిపోయారు.

ఈ మధ్యకాలంలోనే (1913–15) పొట్లపూడిలో సుజనరంజనీ సమాజము, వివేకానంద పుస్తకభాండాగారాన్ని స్థాపించి, సాహిత్యరాజకీయ రంగాలలో పనిచేశారు. అప్పటినుండి 1929-లో జమీన్ రైతు సంఘమును స్థాపించి, ఆ వుద్యమంలో పూర్తిగా లీనమయ్యేలోగా; అరాజక ప్రేరేపిత్ర వుద్యమంలో కొంత కలదూర్చడంగూడా జరిగింది.

జమీన్ రైతు వుద్యమంలో రాష్ట్రమంతటా తీవ్రంగా పనిచేస్తూ, 'జమీన్‌దారీపత్రిక'ను స్థాపించి, 7-3-1930 తేది ప్రథమసంచిక బయటకు తెచ్చారు. ఆ పత్రికే 'జమీన్ రైతు'గా మారి 21-9-1934 నుండి యీనాటివరకు విజయవంతంగా కొనసాగుతున్నది.

శ్రీ చుండి జగన్నాధం

(8 (ఎ) పేజీ తరువాత)

చేరగా వచ్చినారు. నా వైఖరినిబట్టి, సంగతి గ్రహించి 'ఏం కథ?' అన్నారు. నిజం చెప్పక తప్పిందికాదు. 'ఐతే నీవు మనపత్రికలో కొంత కాలంవుండి, మెలుకువలు నేర్చుకొని వెళ్లి, కొత్త పత్రికను పెట్టుకోవచ్చును. నీకిపుడెంత కావలెను?' అని నాయుడు గారన్నారు. 'నలభై' అన్నాను. డెబ్భైఐదిచ్చి వుండమన్నారు. పాత పత్రికే స్థిరమయినది. అందరికీ ఆశ్చర్యం కలిగింది. నాకూ ఆశ్చర్యం కలిగింది.

అంతలోనే పురుగు మళ్లీ తొలిచింది. ఆంధ్రియువజన జాతీయోద్యమాన్ని పునరుద్ధరించడానికి నేనే పూనుకొనవలెననే పట్టుదల కలిగింది. అందుకుగాను ఆంధ్రప్రాంతపు మధ్యభాగంలో వుండవలెననిపించింది. తెనుకువారు నా వుపన్యాస ధోరణికి ముగ్ధులై, అక్కడొక పత్రికను (విజయ) స్థాపించి రమ్మన్నారు. ఎదో ఒక సాకు. హాయిగా దేశభ్రమ్మరంగా కాలక్షేపం చేయవచ్చును. తేదీల లెక్క రుమాయించి వుపన్యాసమీయవచ్చును. రాజకీయ చైతన్యాన్ని యువకులకు కలిగించవచ్చును. ఆ విధంగా ముందుకు పడిపోవచ్చును. ఈ ఆకర్షణను కాదనేశక్తి నాకు లేకపోయింది.

నాయుడుగారు చాలా బాధపడ్డారు. మా యింటికివచ్చి కండ్లనీళ్ళు పెట్టుకున్నారు. ఆ సంగతి నాకు తర్వాత తెలిసింది.

నేను ఎక్కడకువెళ్లినా, నన్ను నాయుడు గారు వదలలేదు. నేను వ్రాసేవంతా అక్షరం మార్చకుండా వేసేవారు. నాకూ 'జమీన్ రైతు'ను వ్రాయకుంటే తోచేది గాదు. ఏమయ్యా ఏదో మాంచెస్టర్ గార్డియన్లో, న్యూస్టేట్స్‌మన్‌లో వ్రాస్తున్నట్లు, మహోగంభీరంగా, క్రమంతప్పక వ్రాస్తూ టావు, ఏపత్రికకేమిటి? అని కొందరు నన్నడిగేవారు. ఏమనుకున్నా, 'జమీన్ రైతు' కు వ్రాయనిది ఆవారం నా కార్యక్రమం పూర్తికాదు.

'జమీన్ రైతు'లో చేస్తున్నప్పటివి రెండు ఘట్టాలు మరపురానివి. ఒకటి ఆచార్య ఆత్రేయకు సంబంధించినది. బుద్ధునిగూర్చి ఆయన రచన 'ఆంధ్రపత్రిక'లో పడకంకాగానే, నాయుడుగారు రచయితను పత్రికలో ప్రవేశపెట్టించారు. యధాశక్తి రచయితను ప్రోత్సాహాలనే ఉద్దేశ్యం కావచ్చును. ఐతే ఆయనకు ఏంపని యియ్యవలెను? నాయుడుగారంటే నేను, నేనంటే నాయుడు గారేగనక, కథానాయకుడైన నా మీదనే ఆ భారం వేశారు. నేనింతే అన్నాను: 'ఇతడు ముమ్ముందు సుప్రసిద్ధుడు కాగలడు. కార్యాలికంగా కలదాచుకునేవారికి పేరెందుకు? ఆయనకు మనశై ప్రూఫ్‌రీడనివ్వండి. కాగా, ఏదైనా ఆయనకు తోచిన పనిచేయనివ్వండి' సారధికి ఈ మాటలు జ్ఞాపకం వుండగలవు.

రచనను, రచయితను ఆదరించేనేర్పు నాయుడు గారిలో వుండేను.

రెండవఘట్టం గోపాలరెడ్డిగారికి సంబంధించినది. మా యిద్దరికీ ఈయన ఆప్తుడు. ఆయనయెడల మాకుగల ఆదరాభిమానాలు మెండు. ఒకసర్యాయం నాయుడు గారికి చాలా కోపంవచ్చింది; 1942-లో ఉద్యమాన్ని విరోధించిన వారిసభలకు రెడ్డిగారు వెళ్ళడం, వారికొక పరపతిని కలిగించడం నాయుడుగారికిష్టంలేకుండెను. ఆసభలు సాంప్రదాయిక సభలైనా సరే, ఆ సమయంలో వారి పాత్రేకూడదని నాయుడుగారి పట్టుదల. రెడ్డిగారి నైజం వేరు. పట్టువిడుపులు విశేషంగా గలవారు రెడ్డిగారు; వారు ఉదారాశయులు.

ఆ సమయంలో ఒకనాడు ఇద్దరం (నాయుడుగారు, నేను) చర్చించుకున్నాం. నాయుడుగారి తీవ్రతనుజూస్తే, ఇంకొకరైతే కలబడ్డవాడేమో! కాని సాహసం కొంత వుండడంచేత, 'కోపంలో ఏమీ వ్రాయకూడదు' అన్నారు. నా మాట రుచించిందో లేదోగాని, నాయుడు గారు మారుమాట్లాడలేదు.

ఇది జరిగిన కొంతకాలానికి, 1942 ఉద్యమం ఓగినతర్వాత 1945-లో కాంగ్రెసు ఆసెంబ్లీలకే కాంగ్రెసుసంస్థ ఉద్యమిస్తూ వుండగా వాటిలో తమకూ ప్రవేశం కావాలని '1942 విరోధులు' కోరగా, ఆ కోర్కెను బలపరుస్తూ గోపాలరెడ్డిగారు బహిరంగ ప్రకటన చేశారు. దానిమీద వెంటనే, నాయుడు గారితో చెప్పకుండానే, నేను రెండున్నర పేజీల వ్యాఖ్య, కేవలం విమర్శనాత్మకంగా వ్రాసేశాను. అందరికీ ఆశ్చర్యం కలిగింది. నాకుమాత్రం కలగలేదు. గోపాలరెడ్డిగారూ ఏమనలేదు. వారిలోగల గొప్పవిశేషమే అది. సహజంగా ఆయన మితవాదయినా, అతివాదాన్నీ, అతివాదులను గౌరవించేవాడు. తనపై విమర్శకు ఎన్నడూ చికాకుపడలేదు. ఆయన అధ్యక్షతన నేనెన్ని వేదికలలో ఆయన అభిప్రాయాలకు విరుద్ధంగా ప్రచారంచేశానో లెక్కలేదు. ఆ రోజులలో నిజానికి మాటిట్లన్నీ వారికి దీవెనలైనవి. ఆ మర్మాన్ని ఆపాత్రజ్ఞడెరుగును.

మా వేగానికి మేమే మురిసిపోయేవారము. కాని మానరాని తన పక్షానికి ఎంతక్షేమమో రెడ్డిగారివంటి వివేకులెరిగిరి.

నాయుడు గారు ఎన్నోసార్లు–నాకుగూడా సిద్ధిలా ఫలానివానిని అన్నా చేయని అనలేదు. ఫలాని విధంగా, పక్షంగా విమర్శవుండాలని అనలేదు. నేను మహాపెంకిపాతిని. నాకు న్యాయమైనదని తోచిన పక్షంవైపుకుంటి కల్యవృష్టి ఆరంభమైతే దానికి అంతుండదు. నాయుడుగారు నా కెన్నడూ, అడ్డురాలేదు.

'జమీన్ రైతు'లో వుండి పోటూమవర్కర్లను అగ్నికైట్ చేస్తుంటే, అంతా చూస్తూ, నాయుడుగారు ఊరుకునేవారు. కడకు, నెల్లూరువదలి వెళ్లేముందు ఆ వర్కర్లసంఘం వారు నన్ను సన్మానించిన సభకువచ్చి 'మీరైనా ఈ యన్ను నిల్పలేకపోతిరో' అన్నారు. ఆయనబాధ సార్ధమైంది. కాని కాలమూర్తి క్రియాకలాపాన్ని ఆపగలవాడెవరు?

ఇంతకూ చెప్పవచ్చిందేమిటంటే నన్నొక మనిషినిచేసింది నాయుడుగారే. అనేకమంది పెద్దలవద్ద, పిన్నలవద్ద నేనేక పాఠాలు నేర్చుకున్నాను. వారికందరికీ నేను కృతజ్ఞుణ్ణి. కాని, వారందరికృషి నాయుడుగారి వుద్యమంద్వారా ఫలించింది.

ఇంత దేశంతిరిగి, ఇంత దూరంవచ్చి, అందరి ఆదరాభిమానాలనుపొంది కాలక్షేపం చేయగలగడం నాయుడుగారి ఆశీర్వాదబలమేనని నా విశ్వాసం.

నాయుడుగారిని నేనెన్నడూ కేవలం ఒక వ్యక్తిగా భావించలేదు. వారొక జీవకళతో ఒప్పే మహాసంస్థగానే నాకు కన్పడేవారు, అదెక్కడికీ, ఏంకథా?

నాయుడుగారు ప్రజ్ఞాధురంధరులైనా, ఆయనకు పూర్తిగా తెలియని విషయాలపై ఎన్నడూ ఆయన వ్రాయలేదు. దాని మనిషెవడో కనిపెట్టి, ఓపికతో ఆయనవద్దకు వెళ్లి, నాయుడుగారు వ్రాయించుకొని వచ్చేవారు. అదీ గొప్ప ఎడిటర్ లక్షణం. ఎడిటర్ అంటే రామానాయుడే ఎడిటర్.

ఇల్లుకట్టి, పెండ్లిచేసి చూడమన్నారు. ఇప్పుడిక పత్రికపెట్టి చూడమనండి. ఐతే రామానాయుడు పత్రికపెట్టి, చూచి, ఆనందించి, దానిని పెద్దదానినిచేసి, దాటిపోయినాడు. ఆంధ్రావనిలో యిది అసన్యసామాన్యమైనది. రామానాయుడు ఆర్గనైజింగ్ శక్తి అమోఘమైనది.

శ్రీ బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి

(8 (ఎ) పేజీ తరువాత)

పడినారు. కాని అంతటితో, విరమించలేదు. శ్రీ కనకమ్మ గారు స్థాపించి దినదినాభివృద్ధి చెందుచున్న కస్తూరిదేవి విద్యాలయమునకు తనకాలాన్ని, శక్తిని పూర్తిగా వినియోగించుచు, విశేషముగా పాటుపడుచుండిరి. చివరవరకు, ప్రజాసేవ కార్యములలోనే, కాలము గడిపిన శ్రీ నాయుడు గారు ధన్యజీవి. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని ప్రసాదించు గాకయని ప్రార్థించుచున్నాను.

తుమ్మెదపాట

(15-వ పేజీ తరువాత)

తేనచేమీవారి తుమ్మెదా–
మత్తు–రాపతేమీవారి తుమ్మెదా–
కాపుగాచుకతోట–కరవేసిపువ్వుల–
దాపుజేరిమధువు–ద్రావియానందించ॥
పూచెట్లుజచ్చినే తుమ్మెదా–
మొండ్ల–పాదలుమిగిలినాయి తుమ్మెదా–
పాపపుకాలము బడిపోయె యింకనీ–
దాపుజేరువాడు దైవాంశభూతుడు॥
జగతిలోనీ పేరు తుమ్మెదా–
దాస్య–జాతిగాజెంచిరి తుమ్మెదా–
జగతికంతకుముప్పు తుమ్మెదా–
నీవు–చెప్పితివిజ్ఞానము తుమ్మెదా॥
నీపాటమరచితివె తుమ్మెదా–
యిప్పు–నీమాటమరచితివె తుమ్మెదా–
పసులపాటలుకాడి–పసులకుదెంబుజాని–
పసులభావముచేత పరమునుమరచితివి॥

ఆచార్య రంగా

(3-వ పేజీ తరువాయి)

ఎటుల? వాయుడుగారి పాటలపాళాలతో "యిసుమ్మ్ మ్మ్ మ్మ్ మ

దేశంలో జమీందారీల రద్దుకు విత్తనం వేసిన వ్యక్తి శ్రీ నాయుడు

నెల్లూరు సంతాపసభలో చెలికువాడ ప్రభృతుల ప్రసంగాలు

—o—

స్మారక చిహ్నాన్ని నెలకొల్పుటకు నిర్ణయం:

ఈ నెల 8 తేది సాయంత్రం నెల్లూరు టిప్పు రాజువారి సత్రం వద్ద, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, "జమీన్ రైతు" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు గారి స్మారక సభ జరిగింది. పురజనులు నేతలు పలువురు హాజరైరి.

హనుమంతరావు

శ్రీ మన్నేపల్లి హనుమంతరావు, శ్రీ రామానాయుడు గారి జీవిత విశేషాలను వివరించి, 1937 సంవత్సరం కాంగ్రెసు ప్రమాదావస్థలో వుండగా వారి పత్రిక కాంగ్రెసుకు ఎంతో సహాయం చేసిందన్నారు. సంవత్సరం పైగా వ్యాధిగ్రస్తులుగా వుండి 7 తేది తెల్లవారుజామున స్వర్గస్థులైరని చెప్పిరి.

రాఘవయ్య

పిమ్మట శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు మాట్లాడుతూ, నాయుడు గారితో తనకు 1913 సంవత్సరంనుండి స్నేహం కలదని, అప్పట్లో వారు కరణంగా వుండినారన్నారు. నాయుడు గారి కోరికపై ఒక చేనేతవస్త్రాలయం ప్రారంభించామనీ, అప్పట్లో కరణంగా పని చేస్తూ, పై పరిశ్రమకు తోడ్పడుతున్నందుకు పై అధికారులకు కన్నెర్రనై, రెవెన్యూ యిన్‌స్పెక్టరు మొదలు తాసిల్దారు వరకు వారిని బెదిరించి, చాలా బాధలు పెట్టి, ఆ ఉద్యమాన్ని విరమించమని ఒత్తిడి చేశారన్నారు. కాని వారు పై అధికారుల ఒత్తిడిని నిర్లక్ష్యం జేసి, చివరకు వారి ఉద్యోగానికి రాజీనామా యిచ్చేసారని చెప్పారు. శ్రీ నాయుడుగారు చాల పట్టుదలగల మనిషి అనిన్నీ, భయమనునది ఎరుగని అసమాన ప్రజ్ఞగల, సాటిలేని మేటి అని అన్నారు. వారెన్నో ఉద్యమాలను లేవదీసి, ఫలితమును యితరులకు అందజేసేవారేకాని, ఆ ఉద్యమం తాను లేవదీసినట్లు, ఫలితాన్ని పొందినట్లు ఎవ్వరికీ చెప్పేవాడు కాదని, వారు నిష్కామమైన వ్యక్తి అని ఉద్ఘాటించారు.

1929 సంవత్సరంలో జమీన్దారుల అవినీతి పరిపాలనను నిర్మూలన చేయుటకు, దాని వల్ల ఏర్పడే పరిణామాలను ఎదుర్కొనుటకు, దీక్షాకంకణము ధరించి, జమీన్దారీ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించిన అగ్రపురుషుడు శ్రీ రామానాయుడు గారని చెప్పారు. తన పేరంటే జమీన్దారులు పాద శక్తి పోవునట్లు చేసిన ప్రజ్ఞాశాలి శ్రీ రామానాయుడు అని కూడ అన్నారు. ఎచ్చట అన్యాయము, అవినీతి వుందో అచ్చట నాయుడు గారు ప్రత్యక్షమయ్యేవారని చెప్పారు. అట్టి అవినీతి, అన్యాయములను పటాపంచలు చేసేవరకు నిదురపోయేవారు కారన్నారు. జమీందారీ ఉద్యమంలో నాయుడు గారు చూపిన ధైర్యస్థైర్యములు మరువరానివన్నారు. ఆ విషయంలో వారు వ్రాసిన వ్రాతలు, ఆయన పాటలు రాళ్లను సైతం కరగ చేసేవన్నారు. అప్పట్లో గవర్నమెంటు వారు జమీందారుల పెట్టుపోతలకు లొంగి వుండేవారని, అట్టి సందర్భంలో నాయుడు గారికి గవర్నమెంటువారు పెట్టిన బాధలు వర్ణనాతీతములన్నారు. ఒక రైతు ఒక చిన్న దరఖాస్తు పెట్టుకుంటే దానికి రైతువద్ద దౌర్జన్యముగా 64 రూపాయలు వసూలు చేశారనీ, దానిని నాయుడుగారు విని, అట్టి జమీందారుల అవినీతిని ప్రచారం చేస్తూ, అంతటితో ఆగక దాని మీద ఒక "విలకపాట" వ్రాసి దానిని ప్రచురణ చేసిన ధైర్యశాలి అన్నారు. మన హిందూదేశంలో జమీందారీ రద్దుకు విత్తనం నాటినవాడు శ్రీ నాయుడు గారే నన్నారు. జమీందారులు పోతేనేగాని స్వరాజ్యం మనకు చేకూరదని అంచనా వేసిన మహామేధావి శ్రీ నాయుడుగారని అన్నారు. దేశక్షేమంకోసం, ఎన్నిగొడవలొచ్చినా, సమరసంగా నడుచుకొనేవారన్నారు. నాయుడుగారి ఉద్యమం కొనసాగినందువల్లనే రైతులు పైకిరాగలిగారని చెపుతూ, శ్రీ రాఘవయ్య గారు సంతాపతీర్మానాన్ని ప్రతిపాదించారు.

మహానంద

తర్వాత శ్రీ రావిపాటి మహానంద తీర్మానాన్ని బలపరుస్తూ, నాయుడు గారు తనకు రాజకీయగురువు, తండ్రి అని అన్నారు. వారిని చూచి, జమీందారీ రైతుఉద్యమంలో తాను పాల్గొన్నానని చెప్పారు. గవర్నమెంటుకు, ప్రజలకు మధ్య దళారీలను కాగా కని పెట్టి, వారిని నిర్మూలించింది రామానాయుడు గారేనన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లోవున్న జమీందారీ యినాందారీ రద్దుచట్టంలోవున్న సిద్ధాంతాలు నాయుడు గారినుండి కాపీ చేసినవేనన్నారు. "ప్రస్తుతం పరిపాలనలోవున్నవారు చేయు రైతాంగ శాసనాలలో రైతులకు అవసరమైనంత సహాయం జరుగుటలేదు. ఇనాం రైతుల సమస్యలు సక్రమంగా పరిష్కారం కాకపోగా జటిలమగుచున్నవి. నాయుడు గారు జీవించివున్నంతవరకూ ఏ జమీందారీ రైతులకు, ఇనాం రైతులకు సంపూర్ణ సహాయం చేకూరి రక్షణ కలగాలని కలలుగన్నాడో, ప్రచారం సాగించాడో, కృషిసల్పినాడో, ఆ వుద్యమాన్ని మనం చేపట్టాలి. వారి ఆత్మకు శాంతి కలిగించాలంటే వారి అంతిమ సందేశాన్ని వాడవాడలకు తీసుకపోయి రైతాంగాన్ని చైతన్యవంతులజేసి ప్రభుత్వాలు చేయబోవు శాసనాలు ప్రజానుకూలంగా ముఖ్యంగా జమీందారీ, యినాందారీ, మొఖసాదారీ రైతులకు రక్షణ కల్గించినవిగా వుండునట్లు జాగ్రత్త వహించుటకు మనమీనాడు దీక్ష పూనాలి. అదే వారికి సరైన ఆత్మశాంతిని కలిగించగలదు" అన్నారు శ్రీ మహానంద. నాయుడుగారికేర్పరచబోవు చిహ్నా నిర్మాణముకు ప్రజలు అందరు విరాళములిచ్చి తోడ్పడాలని విజ్ఞప్తి చేసిరి.

చెలికువాడ లక్ష్మీనరసింహంపంతులు

సంతాప సభలో మౌనం ప్రధానం అని శ్రీ చెలికువాడ లక్ష్మీనరసింహంపంతులు గారు చెపుతూ, తీర్మానం ఆమోదించుటలో అందరూ లేచి నిలువబడాలని చెప్పారు. తనకు 73 సంవత్సరాలు, నాయుడు గారికి 69 సంవత్సరాలు గలవన్నారు. శ్రీ నాయుడు గారు లోకహితైషి అనీ, తన జీవితయాత్రను సార్థకం చేసుకుని, కీర్తిని సముపార్జించిన వ్యక్తి శ్రీ నాయుడు గారన్నారు. ఆ కీర్తి కొంత కాలానికి పుణ్యంగా మారిందనీ, శ్రీ నాయుడు గారు పురాణగ్రంథాలనుకూడ పరిచయం చేసుకుంటూ వుండేవారని చెప్పారు. అట్టి మహోత్తర వ్యక్తి అస్తమించినందుకు "స్త్రీ వలె కన్నీరుగార్చి, పురుషుని వలె దుఃఖాన్ని భరించవలెను." (Shed tears like a female and bear it like a man) అని చెప్పారు. నాయుడు గారిని 1913-14 ప్రాంతంలో తాను పరిచయం చేసుకున్నాననీ, శ్రీమతి పొణకా కనకమ్మ వద్ద వారితో కలిసి ఒక పాకలో కొంతకాలం గడిపినామనీ, విదేశీవస్త్రాలను బహిష్కరించామనీ, చేనేత పరిశ్రమను వృద్ధికి తీసుకరావాలని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశామని చెప్పారు. 1913-14లో తాము ఒక సభలో జమీందారీలను రద్దుచేయమని తీర్మానం ప్రతిపాదించి, ఆందోళన సహా చేసి, అట్టి ఉద్యమాన్ని గురించియు, ఆ తీర్మానమును "కృష్ణాపత్రిక"లో ప్రకటింపచేశామని చెప్పారు. దానిమీద జమీందారులు విజృంభించి, తమపై మాననష్టం దావా చేయాలనీ, న్యాయవాదుల సలహా సైతం పొందారనీ, అట్టి దావాలు చెల్లనేరవని చెప్పగా, దానిని జమీందారులు విరమించుకున్నారనీ, కాని తాము తర్వాత పూర్తి ప్రచారం చేసి, పాటలు వ్రాసి, ఆందోళన సాగించి, ప్రజలలో ఎక్కడలేని ఉద్రేకమును కలిగించగలిగామని చెప్పారు. శ్రీ రామానాయుడు గారు చాల పట్టుదలగల వ్యక్తి అనీ, భయమనునది ఎరుగనివారని అన్నారు. శ్రీ నాయుడు గారు ధన్యజీవి అనీ, సార్థకజన్ముడనీ, వారి ఆత్మకు పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించునట్లు ప్రార్థిస్తున్నానని చెప్పి శ్రీ లక్ష్మీనరసింహం పంతులు గారు వుపన్యాసాన్ని విరమించారు.

హనుమారెడ్డి

అటుపిమ్మట శ్రీ గండవరపు హనుమారెడ్డి గారు మాట్లాడుతూ, తనకు వెంకటగిరి రాజా గారికి విరోధం కల్పించినవారు శ్రీ రామానాయుడు గారేనని చెప్పారు. తనను కూడా రాజా గారిపైకి ఉసికొల్పి, పోరాటం సాగించినవారు నాయుడు గారే నన్నారు. అప్పట్నుంచి తాను నాయుడు గారితో సహకరించి జమీందారీరద్దు ఉద్యమంలో చేయూత నిచ్చానని చెప్పారు. అప్పట్లో నాయుడు గారు చూపిన ధైర్యసాహసములు యిప్పుడు తాను నోటితో చెప్పజాలనని అన్నారు. అట్టి వ్యక్తిని, యిప్పుడు తలచుకుంటే, దుఃఖం ఆపలేకున్నాననీ, నాయుడు గారిని గురించి తన స్నేహితులు ముందు మాట్లాడియున్నారని, అంతకంటే ఎక్కువగా తాను మాట్లాడలేనని, శ్రీ హనుమారెడ్డి గారన్నారు.

సంతాప తీర్మానం

"ఆంధ్రదేశానికేకాక హిందూదేశానికంతా ప్రథమంగా జమీన్ రైతు ఉద్యమాన్ని నెల్లూరుజిల్లాకు చెందిన వెంకటగిరి జమీన్దారీ గ్రామాలలో 1929లో ప్రారంభించి, ఉద్యమ సాఫల్యానికై జీవితాన్ని ధారబోసి, జమీన్దార్ల దుష్పరిపాలననుండి లక్షల కొలది రైతులను విముక్తులను జేసి, తరువాత కాంగ్రెసు పరిపాలనలో జమీన్దారీ పద్ధతిని రద్దుచేయు ప్రయత్నానికి పునాదులను వేసి స్వర్గస్థులైన శ్రీ నెల్లూరు వెంకటరామానాయుడు గారి మరణానికి ఈ సభ వారు సంతాపమును తెలుపుతూ, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ, శ్రీవారి స్థాపకార్థము శాశ్వతమైన చిహ్నాన్ని నెలకొల్పవలెనని తీర్మానించుచున్నారు.

స్మారక సంఘం

"పై నిర్ణయాన్ని అమలు జరుపుటకు దిగువవారిని కమిటీగా నియమించుచున్నారు.

1 శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారు, 2. బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి, 3. ఆచార్య రంగా, 4. శ్రీ కటికనేని కళ్యాణరావు, 5. శ్రీ రావిపాటి మహానంద, 6. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, 7. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, 8. శ్రీ బద్దిపూడి పేరారెడ్డి, 9. శ్రీ గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడు, 10. శ్రీ మనపూరు పిచ్చిరెడ్డి, 11. శ్రీ పెళ్లూరు గోవిందరెడ్డి, 12. శ్రీ దూడి విశ్వనాథం, 13. శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, 14. శ్రీ కె. యల్. నారాయణరావు, 15. శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, 16. శ్రీ తిరుమూరు కృష్ణారెడ్డి, 17. శ్రీ కాగితేని వెంకయ్య, 18. శ్రీ పాములపాటి బుచ్చినాయుడు, 19. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, 20. శ్రీ తేరాల దశరథరామరెడ్డి, 21. శ్రీ నాగినేని వెంకటసుబ్బానాయుడు, 22. శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డి, 23. శ్రీ భైరవరపు హనుమంతరావు, 24. శ్రీ తూపిలి పార్థసారథి, 25. శ్రీ శాస్త్రిరెడ్డి పిచ్చిరెడ్డి, 26. శ్రీ బాతల్లి రామకృష్ణారావు, 27. ఏ. సి. సుబ్బారెడ్డి, 28. వాల్లి వెంకటేశ్వరరావు, 29. పండితారాధ్యుల నాగేశ్వరరావు, 30. రక్తదాత యస్. వి. నరసింహారావు, 31. పసుపులేటి కొండయ్య నాయుడు, 32. గారు అచ్చన్న గారలు. ఇంకా ఎవరినైనా కోఆప్టు చేసుకొనుటకు అధికారమిస్తూ రావిపాటి మహానందను కన్వీనరుగా వుండుటకు తీర్మానించారు.

జర్నలిస్టుల సంతాపం

ఈ నెల 7 తేది సాయంత్రం నెల్లూరుజిల్లా జర్నలిస్టుల సంఘంవారు, పురమందిరంలో, సంఘాధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన సమావేశమై, "జమీన్ రైతు" మేనేజింగ్ ఎడిటరు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు గారి మరణానికి తమ గాఢ సంతాపమును తెలుపుతూ తీర్మానం గావించారు. ఆ తీర్మాన పాఠమును యీ దిగువ యిస్తున్నాము:

"నెల్లూరులో ప్రముఖ పత్రికా రచయిత, "జమీన్ రైతు" మేనేజింగ్ ఎడిటరు అయిన శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు గారి మరణానికి యీ సభవారు తమ గాఢమైన విచారమును తెలియజేస్తున్నారు.

"నిర్భయమైన విమర్శకుడుగా, ప్రజాసేవకుడుగా విశేషమైన ప్రసిద్ధి గాంచిన స్వర్గీయ వెంకట్రామానాయుడుగారి సేవలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ, వారికి ఈ సభవారు అభివందనము అందజేస్తున్నారు.

"శ్రీ రామానాయుడుగారి మరణంవల్ల దుఃఖసముద్రంలో మునిగివున్న వారి ఆప్తబంధువర్గానికి తమ హృదయపూర్వక సానుభూతిని యీ సభవారు అందజేస్తున్నారు"

—మా. వి.

నెల్లూరు సబ్ కోర్టులో

S. C. No. 251 of 1958.

వల్లపూడి వెంకటసుబ్బయ్య —వాది.

మిడుతూరు సుందరం, బృందావనం—నెల్లూరు } —ప్రతివాది.

వాయిదా నోటీసు: యీ కేసులో వాది పైన ప్రొసీడింగులు జరుగుచున్నందున రావాలెన్ని యిచ్చినారు. మీరు పేరున ఆక్షేపణలున్నయెడల 26-2-59 తేది ఉదయం 10 గంటలకు హైకోర్టు హాజరై తెలుపుకోవలయును.

—మోచర్ల రామకృష్ణయ్య,
వాది అడ్వొకేటు.

శ్రీ రాఘవయ్య

(6-వ పేజీ తరువాత)

నాయుడు గారు వ్యవహారాల్లో ఎంత కాఠిన్యా న్ని ప్రదర్శించినప్పటికీ పత్రికా నిర్వహణంలో ఏమరుపాటు, ఏవరికి ఎంత మాత్రం వెన్ను చూపేవాడు కాడు. చిన్ననాటి స్నేహితము, త్రెంచరాని బాంధవ్యము, తోసిపుచ్చలేనటువంటి పెంగమాటము అతని రసధరితమైన కలానికి అడ్డువచ్చి యెరుగవు. కడుపులో నిమాట కపటంలేకుండ వెల్లడిచేసి నందువల్ల అతనికి వచ్చిన కష్టాలకు లెక్కలేదు. "ఇకమీదట నీ పత్రికను చదువను" అని శపథం (కొన్ని ఏండ్లవరకే) చేసిన నావంటి బాల్య స్నేహితుని బుజ్జగించి పెంచుకొని, కూలిచ్చి కొట్టించిన బలవంతుని వరకు ఎంతోమంది సాధించారు. సంవత్సరాలకొద్దీ స్వీకరించి, తనకు కానివారిని విమర్శించినప్పుడు సహించి, చందాలడిగినప్పుడు ఇగిలించి, ఎగగొట్టిన చందాదార్ల పేర్లను ప్రకటించినప్పుడు కంట్రైర చేసిన పెద్దమనుష్యులకు లెక్కలేదు.

"జమీన్ రైతు" పత్రికకు అంకురార్పణ చేసింది నెల్లూరు రాజవీధిలోని జమీన్ రైతు సంఘపు కార్యాలయమునందు 1929 లో. జమీన్దార్ల అక్రమ ఆవేశానికి ఆహుతియైన ఒక దేశభక్తురాలి కుటుంబాన్ని సంరక్షించు ఉద్దేశ్యముతో పై సంఘము అంకురించినను ఈ విధంగా చితికిపోయిన సంసారాలను రక్షించి రైతులను గట్టెక్కించు ప్రధాన సంకల్పము సంఘానికి మొదటినుండి లేకపోలేదు. సంఘముయొక్క విశాలమైన సందేశాన్ని వినిపించుటకే పత్రిక అవసరమైనది. నాయుడు గారి కోరికపైన శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, ఆమంచర్ల కృష్ణరావు పంతులు, దొడ్ల రామిరెడ్డి, కటికనేని సోదరులు, నేను మరికొందరు మిత్రులు, సమావేశమై పత్రికను స్థాపించ నిశ్చయించాము. దేవునిదయవల్ల నాయుడు గారి పట్టుదలవల్ల ఇంతవరకు నిర్విఘ్నంగా జరిగి, ఆశయాల నన్నింటిని ఫలింపచేయ చెప్పుకొన్న పత్రికా నిర్వాహకులను మనము అభినందించవలసి యున్నది. "శుక్రవారం రానీ నీ సంగతి తెలుస్తుంది" అన్న బెదిరింపులకు, "వాడికేంలే పోపోకురా, జమీన్ రైతు నాయుడితో చెప్పుకుంటాడు" అన్న అదిలింపులకు, నెల్లూరుజిల్లాలో అర్థంలేక పోలేదు.

అనుకున్నా ఆడుకున్నా రామానాయుడు గారితో పోట్లాట్లు హెచ్చుస్థాయిలోనే జరిగిపోతుండేవి. ఇతరులు ఆనేకులతోటి సఖ్యానికన్నా అతనితోడి విరోధంకూడ సొంపుగా వుండేది. తిట్టినా తిమ్మినా రామానాయుడు గారి ఘోక్కేరు. మూతి విరిచుకొన్నవారి నెందరినో అతను పిలిచి పలుకరించేవాడు.

నాయుడు గారి కవిత్వం ఈనాటిది కాదు. కల్లాకపట మెరుగని పామరజనానికి హృదయరంజకంగా ఆయన పాటలను పద్యాలను అల్లేవాడు. కీర్తిశేషులైన పురాతన నెల్లూరు కవుల యక్షగానములను, వీధి నాటకాలను అచ్చు వేయించవలెనని కుతూహల పడుతుండేవాడు. వికటకవిత్వంలో ఆయనదే పైచేయి. వెంకటగిరి రాజాలపై కడుపు కాలిన బ్రాహ్మణుని చేత వ్రాయబడ్డ 'శార్దూలకటకం' అతనికి కంఠోపాఠం. ఈ కవన పద్ధతి రాజకీయ ప్రచారంలో నాయుడు గారికి పాశుపతాస్త్రంగా పనికివస్తుండేది. ఈ బాణాల గురిని రుచి చూచినవారు కలలో కూడ మరువలేరు. అందువల్లనే నాయుడు గారి చిలకపాట, తుమ్మెదపాట ఓదలు పులకరించే కమ్మని కవిత్వంగా కేకా ప్రమోదమాలలో చిరుల్లు పెట్టించే రేతోవంతమైన సందేశంగా నిలిచిపోయినవి.

అస్వస్థత ప్రారంభించిన తరువాత చాలా కాలం జీవించవని నాయుడు గారికి ఆత్మైక్యం కలిగింది. మంచంలో ఉండిన గడచిన సంవత్సరమంతా కడపటి ప్రయాణానికి మనస్సును కూర్చు చేసుకుంటూ ఉండేవారు. తనయొక్క తనకు ఆప్తబంధువులైన మాయొక్క పూర్వ రాజకీయచరిత్రను, జమీన్ రైతు ఉద్యమ చరిత్రను వ్రాయవలసినట్లు నన్ను ఇటీవలవరకు కోరుతుండేవారు. తాను వ్రాసిపెట్టిన పాంశములను జ్ఞాపకపరచుకొంటుండేవారు.

రామానాయుడు గారి భౌతిక శరీరం మాత్రమే మనలను వీడిపోయింది, కాని ఎప్పుడెప్పుడు జమీన్ రైతుల కడగండ్లు పెనుకకు వస్తుంటాయో, ఎక్కడెక్కడ బలవంతులు బలహీనులను బాధపెట్టుతుంటారో అక్కడక్కడల్లా నాయుడు గారి నామం సంస్మరణకు రాకపోదు. ఆంధ్రరైతులు త్వరలో నాయుడు గారికి ఉచితమైన జ్ఞాపక చిహ్నాన్ని నెలకొల్పగలరని నా నమ్మకము.

శ్రీ రామరెడ్డి

(6-వ పేజీ తరువాత)

నది. ఆ విద్యాలయమును అన్ని విధముల విచారణచేస్తూ, కార్యభారము వహిస్తుండిన శ్రీ రామానాయుడు, వ్యాధిగ్రస్తులై, పడక పెట్టుటచే, నాపై మోయరాని భారము పడినట్లైనది. తిరుగా రామానాయుడు గారు ఆరోగ్యవంతులై మరల యీ కార్యభారమును వహించగలరనీ, మరల ప్రజాహిత జీవితాన్ని గడపెదరని నేను బొందిన ఆశ నిరాశయైనది.

శ్రీ రామానాయుడు మరణమువల్ల, మా కుటుంబములోని ముఖ్యుల్లో ఒకరు అస్తమించినట్లుగా, సహింపరాని మనోవేదన కలుగుచున్నది. శ్రీ రామానాయుడు నాకు నుహృద్బాంధవుడు, అత్యంత ప్రియమిత్రుడు. మా క్షేమమును, మా అభివృద్ధిని, మా గౌరవాభివృద్ధిని శ్రీ నాయుడు గారు సర్వదా కోరుచుండెడివాడు. మా గోపాలరెడ్డి యందు నాయుడు గారికి అత్యంత ప్రీతి, గౌరవము కలదు. శ్రీ గోపాలరెడ్డి నిజాయితీకి నాయుడు గారు సంతసించుచుండిన విషయం, నా హృదయమునకు తెలుసును. ఆయన నిజాయితీని క్రమేణ అందరూ తెలుసుకొన్నారు.

శ్రీ రామానాయుడు గారు, స్వలాభం కొరకు ఏపనిజేసెడివారు కాదు. అటువంటి వారి మరణము దేశానికంతటికినీ, స్వయంగా మాకును, తీరనినష్టమనుటలో అతిశయోక్తి ఏమీలేదు.

వారి అన్నకుమారుడు శ్రీ రామమూర్తి, నాయుడు గారి వలెనే, ప్రజాహిత జీవితమును గడుపుచూ, "జమీన్ రైతు" పత్రికను, నాయుడు గారి సాంప్రదాయంలో, నడుపగలరని ఆశిస్తున్నాను.

శ్రీ రామానాయుడు గారియొక్క ఆత్మకు శాంతి చేకూర్చు గాక యని, దైవమును పరిపరి హృదయపూర్వకముగా ప్రార్థిస్తున్నాను.

దుఃఖసముద్రంలో మునిగివున్న రామానాయుడు గారి ఆప్తబంధువులు శ్రీ రామమూర్తి, పార్థసారథి గార్లకు, నా హృదయ పూర్వక సానుభూతి అందజేస్తున్నాను.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము.
24 బిళ్ళల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

తెనాలి స్మాల్ 560/56. ఇ. పి. 476/58.

డి. వెంకటసుబ్బరావు —వాది.

బిచ్చాలి వెంకటసుబ్బయ్య (ఫ్రూఫ్) ము వెంకయ్య, S/o వెంకటసుబ్బయ్య —ప్రతివాది.

ప్రతివాదికి:- యీ నెంబరున వాది జప్తు చేయించిన నీ తాలూకు స్థిరాస్తికి సర్కారు పాట రూ. 500/- నుండి రూ. 300/- లకు తగ్గించి వేలం వేయుమని వాది Sale papers దాఖలు చేసినారు. నీ కేమైనా ఆక్షేపణలున్న యెడల 6-3-59 తేది పగలు 10 గం॥కు పై కోర్టుకు నీవు హాజరై తెలుపుకోవలెను.

—ఉప్పలపాటి పెద్దరంగయ్య,
వాదిప్లీడరు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 2/1959 రు.

పున్నగిరి చినకోటయ్య —వాది.

దేవినేని గురవయ్య —ప్రతివాది.

యీ నెంబరు దావాను ముప్పగంగవరం గ్రామస్తులందరి తరపున రెప్రజంటేటివ్ కెపాసిటీలో దాఖలుచేయుటకు పర్మిషన్ ఇప్పించమని కోరి వాది పిటీషన్ దాఖలు చేసినందుకు ఆక్షేపణ గలవారందరికి నోటీసు నిమిత్తము 2-3-59 తేదికి వాయిదా వేయబడివున్నది. గనుక ఆక్షేపణలున్న వారు తెలుపుకొనేది.

—చిమట రామారావు,
వాదిఅడ్వకేటు.

ప్రకాశం
ఇంజనీరింగు
వర్క్సు
సుబేదారుపేటరోడ్డు
నెల్లూరు
★
ఎలక్ట్రికల్,
మెకానికల్
స్ట్రక్చరల్ కంట్రాక్టర్సు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట - నెల్లూరు.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు
అలమూరు పోస్టు * తూర్పు గోదావరిజిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రప్రదేశమందంతటను బ్రాంచీలు - ఏజన్సీలు గలవు
బ్రాంచి :: ట్రంకురోడ్డు - నెల్లూరు

కాకర్ల
కామాక్షయ్యగారి పక్షవాతనివారణ డిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధమునుమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 రు.
బ్రాంచి:- 7, పారంగపాణివారి తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

ఆరోగ్య లేహ్యము
మలబద్ధకము - అతిదప్పము - అజీర్ణములకు దివ్యౌషధము - కడుపు నొప్పులు - మలేరియా జ్వరములను నివారించును.
అన్ని మందులషాపులలో దొరకును. 20 తు॥ డబ్బి రూ. 2-0-0
బాబిలాల్ ఫార్మసి, సుబేదారుపేట—నెల్లూరు

Notification

* * *

Sealed tenders are invited so as to reach the Office of the Undersigned before 4 P. M. on 27-2-59 for the supply of books to the Dist. Central Library, Nellore & Branch Libraries in the District during 1958-59. Further particulars can be obtained during office hours from the office of the undersigned.

—S. VENKATA RAJU,

Dist. Educational Officer and Secretary, Local Library Authority NELLORE.

కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం 474/1958 రు.

కాంతా లింగయ్య —వాది.

(1) షేక్ హుసేన్ సాహెబు. (2) ఆక్నం వెంకటసుబ్బమ్మ —ప్రతివాదులు.

యీ నెంబరున ప్రోనోటుబాకీ రు. 500/-లకు వాది ప్రతివాదులమీద దావా చేసియున్నాడు. 2-వ ప్రతివాదికి నోటీసును 16-2-59 తేదీకి వాయిదా వేయబడినది. యీ దావాలో 2-వ ప్రతివాదికిగల ఆక్షేపణలను వాయిదా రోజు పగలు 11 గంటలకు యీ కోర్టులో హాజరై తెలుపుకోవలయును.

—వై. జానకిరామయ్య - వాదిఅడ్వకేటు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

Guntur D. M. C. File

O. S. 57 of 48. E. P. 588 of 58.

వెలగూరి కోటయ్య సన్ను మేజేజింగు భాగస్తుడు వెలగూరి వెంకటరత్నం —వాది.

దాసరి రెడ్డియ్య వగైరాలు—ప్రతివాదులు.

వాదిచేసిన దాఖలు చేసిన పెద్యూలు:-

గుంటూరు డి॥ కొల్లూరు సబు డి॥ ఇలాకా పెరవలి శివారు, పెరవలిపాలెం గ్రామములో యున్నటువంటిన్ని 2-వ ప్రతివాదికి స్వాధీన హక్కు-భుక్తములలో యున్నటువంటిన్ని ఈ నెంబరు డిక్రీబాకీ క్రింద జప్తుఅయి యేలము కావలసిన ఆస్థి వివరము:-

(1) డి॥ నెం 918/3 రు, రు 10-10-0 లు శిస్తు గల య 1-18 ట్లు శేరీపల్లం పూరా సర్కారుపాట రూ. 1500/- లు.


(2) డి॥ నెం 967/2 రు, రు 2-10-0 లు శిస్తు గల య 0-29 ట్లు శేరీపల్లం పూరా సర్కారుపాట రూ. 700/- లు.

(3) డి॥ నెం 963/3 రు, రు 10-11-0 లు శిస్తు గల య 1-19 ట్లు శేరీపల్లం పూరా సర్కారుపాట రూ. 2000/- లు.

(7) డి॥ నెం 1239/2 రు, రు 5-15-0 లు శిస్తు గల య 0-74 ట్లు శేరీపల్లం పూరా సర్కారుపాట రూ. 700/- లు.

E. C. దాఖలా అన్యాక్రాంతములులేవు. యేలము వాయిదా 23-2-59 తేది.

—మండలి సుబ్రహ్మణ్యం - వాదిఅడ్వకేటు.



ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు:-
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ - సికిందరాబాదు.

జమీన్ రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10-0-0
6 నెలలకు	5-0-0
విడి ప్రతి	0-3-0

కావలి సబార్డినేట్ జడ్జి కోర్టులో

N. S. C: O. S. 6 of 52. E. P, 36 of 58

(1) యినకొల్లు సూర్యమణి వగయిరాలు —వాదులు.

(1) యినకొల్లు లక్ష్మీనరసు వగయిరాలు —ప్రతివాదులు.

యీ నెంబరున 1-వ ప్రతివాది యీక్రింది పెద్యూలు దాఖలా వాదులు తా॥ స్థిరాస్థిని యేలమును కోరియున్నందున సదరు యేలము చేయుటకుగాను 30—3—1959 తేదీకి వాయిదా వేయబడియున్నది.

—: షెడ్యూలు :—

1-వ వాది తా॥ జప్తికోరిన ఆస్థివివరం:-

(1) నెల్లూరు రి. డి. ఇలాకా కందుకూరు సబ్ రి. లో చేరిన బిట్రగుంట గ్రామములో నెం 120 రు కట్టా దాఖలా సర్వే నెం 308 రు య 4-74 సెంట్లలో య 1-21 ట్లు మెట్టకు హద్దులు: [తూ] ఇనకొల్లు లక్ష్మీనరసుభూమి [ద] మాదిగమాన్యం [ప] యినకొల్లు వెంకటేశ్వర్లు తా॥ యీ నెంబరులోనిభూమి [వు] ఆముదాల చింపిరిపగైరా భూములు. యీ నెంబరులోవుండే బొంతరాతికట్టుబడి గుండు బావిలో 1/3 వంతు నీటిపారుదల హక్కుతో సహా మండలపు రామానాయుడు పేరటికి 1-వ వాది వ్రాయించియిచ్చిన అస్వాధీన అడుమాన పత్రం తా॥ 100-కి నెల 1-కి రూ. 0-8-0 లెఖను పెట్టిన ఆడుమానము కులో బడి సర్కారుపాట రూ. 800/- లు.

(2) డిటో గ్రామంలో నెం 101 రు దాఖలా సర్వే నెం 200 రు య 0-35 ట్లు శిస్తు రు. 3-2-0 గల మాగాణిభూమిలో 1-వ వాదికి హక్కుగల య 0-11 ట్లుకు హద్దులు: [తూ] బిట్రగుంట వెంకటప్పభూమి [ద] ఇనకొల్లు వెంకటేశ్వర్లు తాలూకు యీ నెంబరులోనిభూమి [ప] ఇనకొల్లు సుబ్బయ్య భూమి [వు] పంటకాలవ. యీ హద్దులలోని య 0-11 ట్లు మాగాణి. సర్కారుపాట రూ. 330/- లు.

(3) డిటో గ్రామంలో నెం 132 రు కట్టా దాఖలా సర్వే నెం 434 రు య 2-68 ట్లు శిస్తు రూ. 9-1-0 లు గల మెట్టలో 1-వ వాదికి హక్కుగల య 0-33 ట్లుకు హద్దులు: [తూ] యినకొల్లు యీశ్వరి భూమి [ద] వట్టిగుంట సుబ్బయ్యభూమి [ప] పరంబోకుడొంక [వు] యినకొల్లు వెంకటసుబ్బయ్య భూమి. యీ హద్దులలోని య 0-33 ట్లు. సర్కారుపాట రూ. 200/- లు.

—చివుకుల రాఘవయ్య,
1-వ ప్రతివాది అడ్వకేటు.

తణుకు డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 255/1958 రు.

బంగారు రాఘవయ్య - సాకిన్ - పాలకొల్లు —వాది.

పెన్మెత్స రాజంరాజు - సాకిన్ - రేలంగి —ప్రతివాది.

వాదికి ప్రతివాది యివ్వవలసిన మొత్తము రూ. 1473-80 న. పై. కు దావా చేసి ప్రతివాది తాలూకు స్థిరాస్థి జప్తు చేయించినాడు. అందుపైన 26-2-59 తేదీకి వాయిదా వేసినారు. అందుకు ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణ వున్నయెడల పగలు 11 గం॥కు పై కోర్టువారి యెదుట స్వయంగాగాని, వకీలుద్వారాగాని హాజరై తెలియపర్చుకోవలెను.

—పోతాప్రగడ శ్రీరామారావు,
వాది అడ్వకేటు.

శ్రీ రావిపాటి మహానంద

(5-వ పేజీ తరువాయి)

సభలకొలయిచ్చేవారో నాకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా శరీరం పొంగిపోయేది.

ఆంధ్రదేశంలోని అన్ని జమీందారీలు, ముఖ్యంగా వెంకటగిరి జమీందారీలో ఏ ప్రాంతములో ఏ శిస్తులు, ఎట్టి పరిస్థితులు, ఆచారాలు వున్నవో కంఠతా చదివి పారేశేవారు కదవుకోకుండా. ప్రకాశం కమిటీ విచారణప్పుడు ఎంత పాతరికార్డు ఎన్ని ప్రాంతాలనుండి సేకరించి దాఖలుచేశామో జ్ఞాపకం తెచ్చుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. మూలన దాచివుంచిన తాటాకుల కట్టలనుండి కూడా సంగ్రహించారు. ఎన్నోచోట్లకు వుత్తరాలువ్రాసి, వాళ్ళనిపంపి తెప్పించారు. వేలుచేరిన సభనైనా వక్కపాటతో ముగ్ధుల చేసేవారు. ఒకసారి పొట్లపాడులో 20 వేలమంది రైతులు చేరినసభకు, కళా వెంకట్రావు, గోపాలరెడ్డి, అమ్మన్నరాజా, తెన్నేటి విశ్వనాథం, కల్లూరు చంద్రమౌళి మొదలగు పెద్దలంతా వచ్చిరి 1942 లో. నేనాసభకు సమావేశకర్తను. స్తలాలాలక, నాయకుల వుపన్యాసాలు రాటేంచక ప్రజలు గల్లంతు చేయసాగిరి. నాయుడుగారు వెంటనే లేచి చిలుకపాట కొన్నిచరణాలు, నాకొద్దీ జమీందార్లపొందు అను పాట పాడేవరకు అమిత నిశ్శబ్దంలో ఎక్కడివారక్కడే శిలల మాదిరి వుండిపోయారు. యికేమి చెబుదు. నాయుడుగారు అమిత కటువుగా నానాతిట్లు పలహాల రూపంలో తిట్టి ''ఏమి మీ అమ్మ కడుపులు కాల్చుకుంటారు. యింకా బుద్ధి లేదా? వెంకటగిరి రాజా మీరిత్తాన్ని, కందలను ఆహుతి చేసుకొని మీపై దౌడుచేస్తుంటే దానికేదపక యిలా గోలచేసుకుంటే మీ కొంప, గొడ్డు, బిడ్డ బాగుపడేదట్లా? యింకా మీకు బుద్ధి రాకపోతే ఎట్లా'' అని మందలించాడు. వక్కడు కదిలితేవట్టు— నాలుగు గంటలు జరిగినసభలో. అంతటి శక్తిగలవారు. ఆయన జీవితకాలమంతా జమీందారీ, ఇనాందారీలరద్దు, వాటికొరకు గావించబడిన శాసనాలలోని లోట్లు బహిరంగపరచి చక్కదిద్దు ఏర్పాట్లుచేయడం, ప్రజాస్వామ్యశక్తుల సమైక్యతకు నాయకులమధ్యవున్న అభిప్రాయ భేదాల సమన్వయ పరచుటకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. యీనాడు ఆంధ్రదేశంలో పేరుమోసిన రైతు నాయకులు లచ్చన్న, మంత్రి తిమ్మారెడ్డి, బాలిరెడ్డి, గౌర్రెపాటి, ఓబులురెడ్డి, చనిపోయిన శ్యామసుందరరావుగారలంతా నాయుడుగారినుండి ఎంతో నేర్చుకున్నారు. జమీందార్లు, ఇనాందార్ల గుట్టు, కిటుకులు ఆచార్య రంగాగారికి తెలియని వెన్నో నాయుడుగారు తెల్పువారంటే అతిశయోక్తిలేదు. వెంటనున్న మాకు తెలుసు.

మాదంతా ఒక వుద్యమ కుటుంబము. వారు పక్షవాతంతో మంచములోవున్నా ప్రతిసారీ, వుద్యమ ముఖ్య ఘట్టాలు వ్రాయమని, రైతాంగ వ్యవస్థను సుస్థిర పునాదులపై నిర్మించుటకు కృషి చేయమని హెచ్చరికలు తప్ప వేరే ఆలోచనలేదు. ఒక్కసారి వారితో నాకున్న యీ 23 సంవత్సరాల పరిచయంలో ఎన్ని సభలు, ఎన్ని యాత్రలు, ఎన్ని విషమ ఘట్టాలు, తిండిలేకుండా కాలినడకను డొంకదాటుగా తిరిగిన ప్రాంతాలు జ్ఞాపకానికి వస్తవి. పిల్లకాయల్లో పిల్లవాడు, పెద్దల్లో పెద్దగా రాణించారు. వీరి ఆప్తమయం మాకెంతో దెబ్బ. వారి అనుభవాలన్నిటిని సంపుటాల్లో సేకరించుకోలేకపోతిమి. యింకా ఇనాం రైతులు, మొఖసా రైతులు, జమీన్ రైతుల బాధలు, శాసనాలేమో చేరదు జరిగినా పూర్తిగా పోలేదు. యీ లొట్లన్నిటికీ ఎప్పటికప్పుడు విడుగుడు సూత్రాలు నేర్పేవారు. కమ్యూనిస్టులుకూడా వీరితో యీ విషయాల్లో సలహాకు వచ్చేవారు. అందుకే ఇనాం రైతు రక్షణసంఘంవారి సలహాతో ఓ ఏర్పాటు చేసుకున్నాం అందరం. ఏ మంత్రి వద్దకు పోయినా, ఏ వకీలుతో మాట్లాడినా యీ శాసనాల విషయమే. స్వార్థ మెరుగని నిష్కళంక రైతాంగ నాయకుడు, దేశభక్తుడు, వీరులేని లోటు రైతాంగానికి ఎక్కువ.

వీరి స్మృతి కేదైనా చిహ్నం ఏర్పరచ తలంచి యీ వుద్యమ సాఫల్యతకు చేయూత నిచ్చిన పెద్దలతో ఒక కమిటీని ఎన్నుకొంటిమి. జమీందారీ వుద్యమ నాందీ ప్రస్తావన దేశం మొత్తంలో మొదటిసారిగా జరిగిన వెంకటగిరిలో నాయుడుగారి కంచు విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రతి సంవత్సరం జర్నలిజంలో బహుమతి ఒకటి యిచ్చుటకు మూడారు 15 వేల నిధి ఏర్పరచాలని తలంచితిమి. తగు విధంగా తోడ్పడాలని ప్రార్థన.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

(5వ పేజీ తరువాయి)

తలిగదా! అనేకమంది ప్రముఖవ్యక్తులు కాల గర్భంలో కలిసిపోతున్నారు. రైతువుద్యమానికి కుడిభుజంగా నిలిచియుండుటయేగాక తమ జీవిత సర్వస్వం ఉద్యమానికే అర్పణ చేసినవ్యక్తి మన నాయుడుగారు. రంగాజీతో ప్రారంభమైన 1928 వెంకటగిరి రైతుఉద్యమం తలచుకొంటే ఆనాటి యువకులకు ధీరత్వం, నాయకత్వం, ప్రబోధం ''జమీన్ రైతు'' పత్రికద్వారా నాయుడుగారు అందించినవేకదా! జమీందార్లను, ఇనాందార్లను గడగడలాడించి రైతులకు బలం కలిగించారు. అలాంటి రైతాంగ ప్రేమపాత్రుడు, ఆదర్శప్రజాసేవకుడు, ధీరుడు అయిన మన నాయుడుగారిని మరచిపోజాలము. వారి పట్టుదల, గుణగణాలు చిరస్మరణీయంగా ప్రజానీకంలో నిలిచిపోవుటకు, వారి జీవిత చరిత్రకు జ్ఞాపకచిహ్నం ఏర్పాటుచేయుట వారి సహచరుల మైన మనందరి యొక్కయు, రైతాంగంయొక్కయు పవిత్ర కర్తవ్యం. చిరకాల మిత్రుడు మనలను వదలి పోయినందుకు ఎంతో దుఃఖకరముతో వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తూ విచారసాగరంలో మునిగియున్న వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీమతి భారతీదేవి రంగా

(5-వ పేజీ తరువాయి)

మాకుమాత్రం, నాయుడుగారి లేని నెల్లూరు చాలా లోటుపొందును. వారే నెల్లూరు, నెల్లూరే వారనుకొను చుంటిమి.

జమీన్ రైతు భవనానికి వారుపెట్టిన పేరును మనమున్నలో పెట్టుకొనే హైదరాబాదులో అఖిలభారత కిసాన్ సమ్మేళన భవనానికి ఆదే పేరు పెట్టినారు మనవారు. ఆ రైతు నాయకులు, ప్రజల ప్రియతమ సేవకులు మన నాయుడుగారి ఆత్మకు శాంతిగల్గు గాక.

శ్రీ చుండి విశ్వనాథం

(7-వ పేజీ తరువాయి)

సావు కార్యక్రమమును రూపొందించుటకు వెంకటగిరి సభలు శ్రీ నాయుడుగారు శ్రీ కటికనేని సోదరుల సహాయమున వెంకటగిరిలో ఏర్పాటు చేసిరి. ఈ వుద్యమమునకు ఆ సభలు ఒక చరిత్రాత్మకమైన ఘట్టము. జమీందార్ల పక్షమువారికి పెట్టనికోటలుగా పరిగణింపబడుతున్న రోజులవి. ఈ సభలు జరుగకూడదని జమీందారు వర్గమువారి వత్తిడులపై సర్కారువారు 144 సెక్షను నిషేధాజ్ఞను నాయకులపై జారీ చేసిరి. అదే సమయంలో వుప్పు సత్యాగ్రహము గాంధీగారి నాయకత్వమున జరిగి, దేశంలో స్వాతంత్ర్యభావాలు చెలరేగివున్న రోజులవి. సర్కారువారు ఈ వుత్తరువు ఇచ్చినంతనే, సభలకు వచ్చిన జనంలో నాయకులలో కొందరు ఆవేశపరవశులై, సత్యాగ్రహము చేసి వుత్తరువును ధిక్కరించ నిశ్చయించిరి. శైశవంలోవున్న వుద్యమము, అనుభవంలేని రైతుజనం, వీరిమధ్య ఈ రాజకీయ సాధనమైన సత్యాగ్రహమును వదలితే, విపరీత పరిస్థితులేర్పడునని కాబట్టి సత్యాగ్రహం ప్రమాదకరమని కొందరు అభిప్రాయపడిరి.

ఇట్లేర్పడిన విపరీత పరిస్థితులలోనే, నేను నాయుడుగారి కార్యదక్షతను, వారి కార్యాచరణ సమర్థతను, దూరదృష్టిని ప్రత్యక్షముగా చూచి, వారి ఆధ్వర్యమున ఈ వుద్యమము వర్ధిల్లగలదని నమ్మితిని. ఆ సభలకు శ్రీ ఆచార్య రంగాగారు, శ్రీ విశ్వనాథదాసుగారు, వెన్నెలకంటి రాఘవయ్యగారు, శ్రీ సత్యమూర్తిగారు ఇతర ప్రముఖులు వచ్చి వుండిరి. శ్రీ నాయుడుగారు సభలకు వచ్చి వుండిన రైతాంగమును శాంతపరచి, పై నాయక ప్రముఖులతో సంప్రదించి, అన్ని భావాలను సమన్వయపరచి, ఏకోన్ముఖమైన కార్యక్రమమును ఏర్పరచిరి. తత్ఫలితంగా ఆ రోజు రాత్రి మహాసభ వెంకటగిరిలోనే జరగడం, నాయకులు తమ సందేశాలను యివ్వడం, భావి కార్యక్రమము ఏర్పడడం జరిగింది. వుద్యమానికి గట్టి పునాదులు ఏర్పడినవి. జనంలో ధైర్యము కలిగింది. సభలు తాము వద్దన్నను జరిగినవనే బాధ జమీందారి వర్గమునకు కలిగినది. అధికారులు జరిగినదేమో ప్రశాంతముగా జరిగిపోయినందునను, తాత్కాలికంగా వారు ఆవేశపూరితులైనా, తొందరలోనే సర్దుకున్నారు. ఆ తర్వాత ఆ వూరి జమీందారీ వర్గమునకున్నూ, రైతులకున్నూ కలిగిన నానా వివాదములలో రైతుల పక్షముననే న్యాయము నిష్పక్షికంగా విచారించి చేస్తూకూడా వుండినారు.

వెంకటగిరిలో జరిగిన రైతుజన ప్రబోధము ఎక్కడికక్కడ ఆంధ్రదేశమంతట వ్యాపించి, జమీందార్ల దురాగ్రహములకు [illegible], [illegible] కాలమునకే జరిగిన ఎన్నికలలో రైతు నాయకుల చేతిలో పరాజయమైనది. తనంటే చేతిలో ఏ బలములేని (దైవబలము తప్ప) మన బత్తిన పెరుమాళ్ళనాయుడుగారు శాసనసభ ఎన్నికలలో వారి జమీందారీలో వారివర్గమువారిని ఓడించుట సామాన్యమేమికాదు.

శ్రీ నాయుడుగారి పాటలు "మాకొద్దీ జమీందారీ పొందు" అనునది; ఎలక్షనులో వారి సింగిసోరు, వారి కలముపోటులకు, రచనాశక్తికి ప్రబలసాక్ష్యం. ఆ రోజులలో అంకురము వేసి, నాటిన ఈ వుద్యమము నాటినాటికి పెరుగుచు [illegible], కాలము కర్మము [illegible] ఈ జమీందారీ అను సంస్థ ఆమూలాగ్రముగా నిర్మూలించబడినది. శ్రీ నాయుడుగారు సంకల్పసిద్ధులు. వారు తమ జీవితంలో ప్రారంభంచేసిన ఈ మహోద్యమము అంతిమకాలంలోనే పరిసమాప్తమయినది. వారు తమ భౌతిక శరీరమును వదలివేసినారు. జమీందారీ విధానంలో క్రుంగి కృశించి పోతుండిన లక్షలాది పీడితజనాల జీవితాలలో వెలుగును ప్రసాదింపచేసిన శ్రీ నాయుడు గారు చిరస్మరణీయులు.

నాయుడు గారు నిరాడంబరజీవి. వారితో పరిచయమున్న [illegible], ఏదో ఒక పన్ని [illegible] జ్ఞాపకానికి తెచ్చి [illegible] నవ్వించు చమత్కృతి సహాసైర్ధమము కల వారు. స్నేహపాత్రులు. తీవ్ర అభిప్రాయభేదాలు వున్నను, వ్యక్తిత్వ స్నేహితత్వమును [illegible] [illegible] అనరాని పెట్టిన స్థితి [illegible]. [illegible] [illegible] వారి కార్యతత్పరతకు నెల్లూరు పట్టణంలోని కస్తూరిదేవి విద్యాలయ నూతన భవనములు, వారి కార్యదీక్షకు, సమర్థతకు, వారు నిర్మించి చక్కదిద్దిన "జమీన్ రైతు" పత్రిక విదర్శనములు. వారి కీర్తి నెల్లూరి సీమలోనేగాక ఆంధ్రావని యందంతట చిరస్థాయినందినది. దైవము వారికి శాంతి చేకూర్చుగాక.

శ్రీ పాణకా పిచ్చిరెడ్డి

(7-వ పేజీ తరువాయి)

మద్రాసు ప్రభుత్వములో కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా వుండిన ఒక యూరోపియను యొక్క వుపన్యాసము (సభలో) ఆధారముగా ఆవ్యాసము వ్రాయబడినది. ఆ దినాలలోనే ఆ మెంబరు జమీందారీలు అనవసరమని భావించినాడు. కాని యేదువల్లనో తరువాత ఆ విషయమై ప్రభుత్వమువారు యెట్టిచర్యగాని తీసుకొనలేదు.

"జమీందారీరైతు" పత్రిక మొదటి సంచికలో ఆ వ్యాసము ప్రచురింపబడినది. నెల్లూరు వెంకట్రామానాయుడు ఆ వార పత్రికకు యెడిటరు ప్రచురణకర్త అన్నీ. తరువాత కొంతకాలానికి [illegible] జిల్లాలో ప్రారంభమయిన వుద్యమములో 'జమీన్ రైతు' అనే పేరు వుపయోగించినారు. జమీన్ అనగా భూమి. భూమిలేనిదే రైతువుండడు గాబట్టి జమీన్ రైతు అన్నమాట సరియైనది కాదు. జమీన్ దారీ రైతు అంటేనే అర్థము స్పష్టముగా వుంటుంది అని మా అభిప్రాయము. రామానాయుడు అభిప్రాయముకూడా అదే. తరువాత యీ పత్రిక పేరు యెట్లుదు 'జమీన్ రైతు' అయిందో నాకు జ్ఞాపకము లేదు.

యిట్లు ప్రారంభమయిన పత్రికగాని, వుద్యమముగాని అంతత్వరలో దేశములో సంచలనము కలిగింపగలిగి వుంటుందని మేము వూహించలేదు. కాని శీఘ్రకాలములోనే వెంకటగిరిలో కలవరము ప్రారంభమైనది. అప్పుడు వెంకటగిరి కుమారరాజా (యిప్పటి రాజా) మద్రాసు శాసన సభకు భూస్వాముల తరఫునగాక ప్రజల ప్రతినిధిగా పోవలెనని తలచినాడు. యీ వుద్యమము అందుకు అభ్యంతరము కలిగించకుండుటకు దీనిని మొదటనే అణచివేయ సంకల్పించినాడు. మాకు బంధువయిన చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డి (వీరు మనుబోలు వాస్తవ్యులు, వెంకటగిరి సంస్థాన సేవకులు) ద్వారా నాకు చెప్పిపంపినాడు తన్ను కలుసుకొనవలసినదని. వెంకటగిరిలో జమీందారు నగరులో వారితో సంభాషణ జరిగినది. వెంకటరామానాయుడు కూడా ఆ సంభాషణలో పాల్గొన్నాడనుకుంటాను. సంభాషణము యెవ్వరికిగాని తృప్తిని కలిగించలేదు.

రామానాయుడు ఒకవిధముగా కవి. ప్రతి విషయముమీద పద్యములు వ్రాయగలిగిన నేర్పు ఆయనకు వుండినది. యీ శక్తిలో ఆయన అన్న బసివినాయుడు అంతకంటే ప్రతిభాశాలి. యీ యెన్నికల సందర్భములో రామానాయుడు కొన్ని పాటలు వ్రాసినాడు. అందులో 'మాకొద్దీ జమీందార్లపొందు' అనే మకుటముగా అది ఒకటి; యింకొకటి 'రైతుకే ఓటివ్వవలెనన్నా' అనేది యీ పాటలు యెన్నికలలో యెంతో పనిచేసినవి. రైతుకే ఓటివ్వవలెనన్నా అనేపాటను తరువాత కొంతకాలానికి తయారైన 'రైతుబిడ్డ' అనే చలన చిత్రములో ఉపయోగించుకొని బహు రమ్యముగా పాడినారు. అందుకుగా రామానాయుడికి చిత్ర నిర్మాతలవల్ల ద్రవ్యమేమీ ముట్టలేదు. acknowledge మాత్రము చేసినారనుకుంటాను.

మొత్తముమీద రామానాయుడు బహుముఖమైన ప్రజ్ఞకలవాడు. ఆతడు వుద్దేశించినవన్నీ ఫలించినవనుటకు లేదు. కొన్ని ఒకవిధముగా వికటించినవనికూడ చెప్పవచ్చును. యీ సందర్భములో బసివినాయుడు తన తమ్మునిగూర్చి పరిహాసముగా కొన్ని పదములు వాడేవాడు. వానిలో అన్నిసూక్తులలో వలెనే మంచి చెడ్డ కలిసి యుండేవి. ఒక్కవిషయము మాత్రము చెప్పకతప్పదు. రామానాయుని వల్ల కొందరు వ్యక్తులు పెద్దవారైనారు. వారిలో ఆయుర్వేద వైద్యుడు శ్రీనివాసాచారి యొకడు. సివిలు వ్యవహారములలో పేర్గాంచిన దొడ్లా రామిరెడ్డి యింకొకడు. తిక్కవరపు రామిరెడ్డి పెద్దతనమునకు రామానాయుని భాగము అల్పముగాదు.

శ్రీ గండికోట వెంకటేశ్వర్లు

(7-వ పేజీ తరువాయి)

సంచికల కొరకు తహతహలాడేవారు. దీనికి మరొక కారణంకూడా వున్నది. జానపద సాహిత్యంవలె కీ॥ శే॥ నాయుడుగారు 'జానపద పత్రికా రచన' ఒకటి సృష్టించారు. సార్వత్రిక సమర విశేషములు కానివ్వండి, ప్రపంచయుద్ధం వార్తలు కానివ్వండి – ఏదైనాసరే పల్లెటూర్ల పాఠకులకు సులభంగా బోధపడగల భాషలో రచన సాగించి తెలుగు పత్రికా రచనలో ఒక వినూత్న సాంప్రదాయాలను సృష్టించారు నాయుడుగారు. ప్రతికతోడుగా, ఎన్నికల సమయంలో జన బాహుళ్యమును ఉత్తేజితుల చేసిన వారి పాటలు, పత్రికా రచయితగా నాయుడిగారి కీర్తి ప్రతిష్టలను పెంపొందించినవి.

అంతేకాదు – సునిశితమైన విమర్శలను వ్యంగ్యంగా చెప్పటకూడా నాయుడుగారి ప్రత్యేకత. ఉగాది సంచికల్లో, వారి "చిత్రగుప్తుడి పంచాంగం", "[illegible]" మరపురానివి. ఆ దేవిధంగా జిల్లాలోని నాయకులను, వ్యక్తులను, వివిధ సంఘటనలను చిత్రీకరించుటలో ఆయన సిద్ధహస్తులు.

తను నమ్మిన సిద్ధాంతమును జంకూగొంకూ లేకుండా, మొక్కవోని ధైర్యంతో ప్రచారం చేస్తారు శ్రీ నాయుడుగారు. కొన్ని సందర్భముల్లో నాటి అధికారుల, జమీందార్ల ఆగ్రహావేశములకు గురైనప్పటికి తను కలాన్ని మరోవిధంగా తిప్పలేదు; ఎంతపెద్దవారికైనా సరే అన్యాయమని తోచినపుడు విమర్శించుటకు వెనుకాడలేదు. తను కలంద్వారా యీసడించి, నాడించినవ్యక్తులను తిరిగి కల్సుకున్నపుడు మామూలు స్నేహితుడివలె ఆప్యాయంగా పలకరించి పత్రికా రచయితగా తమకుతాను, ఉన్నతస్థితిని ప్రదర్శించేవారు. తెలుగు పత్రికా ప్రపంచంలోని ఇతర మేధావులతోపాటు శ్రీ నాయుడు గారికి ఒక ప్రత్యేకస్థానం వున్నది.

వయసుమళ్ళిన మీదటకూడా తిరుగుటకు ఓపికవున్నంతకాలం ఆయన పట్టణం చుట్టూ ప్రదక్షిణాలు చేయడం మానుకోలేదు అంటే వారిలోని విమర్శ పరిశోధనాశక్తి స్పష్టమౌతున్నది. జమీన్ రైతు ఉద్యమమునకు కీ॥ శే॥ నాయుడు గారు ప్రతిభ [illegible] అతిశయోక్తిలేదు.

ఆయన సాధుస్వభావమూ, స్నేహశీలి, వారిలోని కార్యదక్షత, ఆత్మనిర్భావము నేటి వారికి, ముఖ్యంగా యువకులకు అనుసరణీయములు.

శ్రీ డి. సూర్యభగవానులు

(7-వ పేజీ తరువాయి)

పౌరుష జ్వాలీకృతులతో – ఆత్మగౌరవంతో – నిష్పాక్షికంగా – విశాలదృష్టితో పోరాడినవాడివి. పరిశుద్ధాత్మతో పవిత్రమైన పత్రికా జీవనంతో – స్వార్థరహితంగా తన జీవితకాలాన్ని జమీన్ రైతులకు అంకితంచేసి కీర్తికాయునకు, 69 ఏండ్లు నిండిన అవిశ్వమూర్తికి మా జోహార్లు! ఏక సేవా జీవితానికే మా నమోవాకాలు.

విశాఖపట్నం డి॥ ము॥ కోర్టులో

Viglanagaram D. M. C. File

O. S. 399 of 47. E. P. 949 of 58.

జి. కన్నాలాల్ సావుకార్ – డిక్రీహోల్డర్.

ధర్మాల రామమూర్తి వగైరాలు – జడ్జిమెంటు డెటర్సు.

యీ నెంబరు ఆమలు వారంటు మొత్తము రాబట్టనిమిత్తం జడ్జిమెంటు డెటరుకు హక్కు అనుభవములు గలిగియుండిన విశాఖపట్నం దరిచేసవువాని పాలెం గ్రామంలోవున్న దినువ, పైని మొత్తం 6 గదులు పంచపాళీలు వగైరాలతో కూడుకున్న మేడసహితమైన యిల్లు అందుల నివేశనం కాళీజాగాతో సహా:- [తూ–కు] 30 గజాలు [వు–ద] 15 గజాలు కొలతలుగలది పై కోర్టు యెదుట 18–3–59 తేది పగలు 11 గం॥ లగాయతు సా॥ 5 గం॥ వరకు యేలము వేయబడును.

సర్కారుపాట రూ. 2500/- లు.

–యం. వి. క్రిష్ణారావు, వాదిఅడ్వకేటు.

రాజాం డి॥ ము॥ కోర్టులో

O. S. 94 of 58. E. P. 473 of 58.

పాట్నూరు పవిటయ్య – వాది.

పాట్నూరు విష్ణుమూర్తి – ప్రతివాది.

యీ నెంబరు యిస్తియారు దాఖలా పైకం రాబట్టుటకుగాని ప్రతివాదికి శ్రీకాకుళంజిల్లా పాలకొండ తాలూకా సంతకవిటగ్రామంలో దేవాంగులవీధిలో ఉత్తర శ్రేణిని వుండుచున్న [తూ–ప] 10 మూరలు [వు–ద] 70 మూరలు కొలతలుగల పూరియిల్లు, పెరడు, మునివాకిలి యున్నూ నె 1/5 రు పట్టా బాపతు పల్లం – గాయఅనుమడి పుహూరు యు 0–50 ట్లు పరిమితిగలదిన్ని. నె 1/20 రు పట్టా జిరాయితీ పల్లం అనుమడి–పుమాలిమడి రెండూకలిపి ఒకే మడిఅయినందున పుహూరు యు 1–50 ట్లు పరిమితిగలభూమిన్ని 18-6-56 తేది రు. 3000/- లకు ప్రతివాదివగైరాలు పాట్నూరు గారా [illegible] నెల 1-కి 100-కి రు. 0-8-0 లు [illegible] నష్టంతో ఇచ్చుటకు వ్రాయించి యిచ్చిన రిజిస్టరీవ [illegible] తాకట్టు [illegible] పై కోర్టులో 23-2-59 తేది పగలు 11 గంటల లగాయతు సా॥ 5 గంటల వరకు యేలము వేయబడును.

–వై. సూర్యనారాయణ–వాదిఅడ్వకేటు.

★ ★ ★ జమీన్ రైతోద్యమానికి రైతులనుద్రేకపరచి, సంఘటింపజేసిన ★ ★ ★

రామనాయుడుగారి ప్రబోధగేయాలు, పద్యాలు

బంగారు చెఱువు

(ఒక గ్రామానికి జమీందారుని ఏజెంటు అమీనాతోకూడా జప్తికిపోయి వుండగా ఒక సంపన్న గృహస్తురాలు జొన్నలు దంచుకుంటూ పాడుతూ వున్నది.)

మంచిరోక్కాడుదాపరిస్తే—
మంచిలి జీతాలెరిప్పా
మంచిదైన రైతులగోడు—మూడదో యమ్మా||

అప్పుపప్పులిచ్చేవారు—
తిప్పలబడికిస్తుగడితిం
అప్పులిచ్చేదారులుగూడ—
తప్పిరో యమ్మా||

యిత్తువాలకు కష్టపడి—
యిత్తితిమి వాలు గేద్లు
భోర్తుగా జేయుండె; గొడ్లను—
చెల్లెట్లోయమా||

కిస్తులబాధ తప్పదాయె—
చిట్టెడుగింజలు పండకపోయె
పస్తులతో నెయింత కాలం—
బ్రతికేమోయమ్మా||

ఆడిపోతుంబు, పాడిగొడ్లు—
మాదకిస్తుకు పాడిరియాలం
యేమిస్తావాడికీ వానికి—యెల్లెదమోయమ్మా||

పన్నెండేళ్లు కాపురముచ్చి—
పండే దన్నదిన మేలేదు
దండగకిస్తులయెంత కాలం—దర్శిం చేవమ్మా||

చెరువులబాగు చెయ్యమని—
చెప్పకుంటే దిక్కేలేదు
పన్నుదండే కింకర్లుండిగితే—తన్నవస్తారు||

యీ నైరేళ్ళది చెరువుకట్ట—
యెన్నుకుదాని పెత్తినతట్ట
యెన్నికదవల నీళ్ళుబట్టి—యేడ్చిపండేను||

కల్లయేసు మంచినీరు—కట్టలేని చెరువుమాది
యెన్నికదవల నీళ్ళుబట్టి—యేడ్చిపండేను||

కంభంచెరువుకు కడో చెరువు—
కట్టను తెల్లెదు మట్టిలేదు
యెన్నికదవల నీళ్ళుబట్టి—యేడ్చిపండేను||

కలిగిరి చెరువు కంబేచపతి—
కట్టనుపారెడు మట్టిలేదు
యెన్నికదవల నీళ్ళుబట్టి—యేడ్చిపండేను||

పశువులను బ్రతికించే దట్లా—
కపవుగాంద్రా దొరికేదట్లా
పక్కారుగ్రామాదులకైనా—
పాగిండోయమ్మా||

—

దండాలండోయ్

దండాలండోయి—మే—
మెండకేమండోయి—బాబు ||దం||
మెండమోపే జమీందారి—
లెంపలేని బ్రతుకేము ||దం||
ఊరిమట్టునందుకంచె—
లోకయేనంటోయిబాబో—
నకోటులివ్వకుంటే—
గోదటమే పనుల బ్రతుకు ||దం||
యేటికట్టెక్కువలకిస్తు—
పెద్దుకేస్తారోయిబాబో—
గావుసాదదం బెకపల—
కాలమెకనీనుబాబో ||దం||
పక్కారుగ్రామాలకేట్ల—

మాకొద్దీ జమీన్దారీ పొందు

మాకొద్దీ జమీందారిపొందు—
మా ప్రాణాలపైపొంచి—
మాజాలు మారియుంచె ||మా||
పంటపోయిన గాని—పన్నులు విడువక—
"కంటుమాట్లు"ను జేయిస్తాడు—
ఆ—పై టపె జప్తిజేయిస్తాడు—
కుంటియేజంటు పంపుతాడు—
వాడికింటగాలిపోను—పెంటముండాకొడుకు||
ఏడాది, కేడాది, కెక్కువపన్నేసి—
యీభూమి నాదేనంటాడు—
మమ్ము—కూలికి దున్నమంటాడు—
కడుపు—మండించి దోచుకుంటాడు—
వాడి దౌర్జన్యమెపుడు—తలగిపోవునో దేవ||
చెరువులు తెగనంచు చెప్పకుంటె మాకు—
పెంరశేపెదచెవి బెట్టుతాడు—
కరువు—కాటకాలను చూడరాడు—
కిస్తు—తరువుబెట్టి గుంజుతాడు—
ఏడి కరకుపాలనవేగ—కదలించుమోదేవ||
ఎకరాకు 'రెమునబది' యెన్నాళ్లు బ్రతికేము—
పశులము గుంజేసినాడు—
మమ్ము—వికలాంగులను జేసినాడు—
కొంపలకట గుల్లలు జేసినాడు—
యికమాకు దిక్కెవరు—యీబాధబడలేము||
పన్నులభారము—పడలేము మాకింద్రి—
కన్నుల నీరొలుకుతాయి
మా—కష్టాలు జేనజెలోయి—
చెపితె—వినపహించగను రాకోయి—
సర్కారు గ్రామాలకైన—సాగిపోతంగాని
ప్రక్క గ్రామాలకైన—పారిపోతంగాని ||మా||
శాసనసభకంట—చెపి చేసిస్తలచేటు—
మా ప్రక్క బోతాడటోయి—
పోయి—మాకొంపగూల్చుతాడోయి—
కడకు—మాకెవరుదిక్కు రాకోయి—
యిట్టిమాటలన్నారంటే—మాడ్చి జేస్తాడోయి||
డిక్రీ అమలుకు బెట్టి—డిప్ప—చేతులొబట్టి—
ఓట్లభిక్షకు తావస్తారు—
వారు—గలదంటె మాటవినుకోరు—
మాకిష్టాలుజాస్తేన నూరు—
యిక—కాదంటె మమ్ములను—కాల్చిపారేస్తారు||
పశుల దొడ్డికిగొట్టి—పాడిబర్రెనుగట్టి—
ఓటివ్వమని చంపుతాడు—

పేరుమాట నోటికిని రానీడు—
మస్తకోటిని ఉసిగొల్పుతాడు—
మాకు—నోటికి పంకెళ్లేస్తాడు—
కడకు—ఓటుదీసుకపోయి—చేటుమూడుస్తాడు||
రైతుప్రక్కనబోయి—రాజకీయసభలో—
రైతు కెదురు పెట్టుతాడు—
కిస్తు—మజరాచట్టమునురానీడు—
అది—భూస్వామి యిష్టమంటాడు—
అందు కందర్నిలోగట్టుతాడు—మమ్ము—
తొలగి యుందరువాడి—వలలోనబడతారు||
లంచాలైన బెట్టి—రాజకీయకర్తల—పంచి
తమప్రక్క ద్రిక్కుతాడు—తమ—
వంచనమును తెలియరానీడు—
ఐతె—మంచివాడని వ్రాయిస్తాడు—
ప్రపంచానికిపీరు—బాగుబాగనిపిస్తారు ||మా||
పన్నులభారాలు—పల్లెకులంచాలు—
పైగా కోర్టులఖర్చులోయి—వీటి—
భారం మెప్పుడు తొలగునోయి—
రైతు—హాయిగ బ్రతుకెప్పుడోయి—
యీ—దుష్టప్రభుపాలన తొలగించుమోదేవ!||
పన్నులు విధించుటలో—హద్దులేమిలేక—
కన్నుగానక దంచుతాడు—
పండినవన్ని కిస్తుకుపూడుస్తాడు—
కూలికన్నా రైతును మిగులనీడు—
యి-క్లెన్ని నాళ్లురైతు—యేడ్చి బ్రతికుండేను||
రైతుమేలుకొక్క—రాగిదమ్మిడైన—
ఖర్చు నేయుగ బూనుకోరు—
దుఃఖకరము తెస్తే వీరలీరు—పోలా—
ఆటలకు ధారపోస్తారు—
ప్రజలడబ్బుని వీరు—సరిగలెంచగ కోరు ||మా||
ఎన్నాళ్లు పంచగా—దున్నగాని పెంర—
దిన్న పాపంబుః బోరు—
వారు—కన్నుగానక తిరిగేరు—
ప—స్తున్న గాని దరియరారు—
యి-ట్లున్న రాజులపాల్తు—యెన్నాళ్లుయేడ్చేను||
కలకాల మెందనః—కష్టించితండించి—
కదవాడు మాకడుపుగొట్టి—మాకు—
కొంప దిగ్గనముంట బెట్టి—మాకు
కళ్లల్లా దుమ్మెత్తికొట్టి—వాడు—
కళ్లమలో గింజైన—మగ్గకుండ జేస్తాడు ||మా||

—

చాలపరపమోయిబాబో—
మార్కారుల లంచాలె—మ—
మ్మణచివేస్తుంచాయిబాబు ||దం||
ను క్తిబంజర్ల మజరా—
కూన్యంగాయీరు బాబు—
క క్తిగలుగువరకుగుంజి—
చావజేసినారుబాబు ||దం||
అవిధేయులంట యీ—
దమ్మకడుపు మాడబాబు—
పవినయంగావుంటె—చెవులు—
పాగదీస్తారోయిబాబు ||దం||
కయిగ్ల వారికిమ్తతో నె—
పాడయిపోలేన్నాంరాబో
ముజావులో టలంటకొంప—
ముంచిపారేసాయిబాబో ||దం||
పక్క-పక్క-పూళ్ళలోనె—
పలుపలువిధాల రేట్లు
పద్దులేమిలేక రైతును—
పొడుజేసి రాసాబాబు ||దం||

ఒక్కపూళ్లో అరుదోటకు—
పరాకంటె హెచ్చులేదు-మ—
రొకూళ్లో రెట్టైయెదు—
మాడ్చిచేస్తున్నారుబాబు ||దం||

—

పద్యపంచకము

కడుపుకోతలగోసి కాయకూరలుగూసి
పరమసాధుల కష్టపరచినారు,
పాడిని గొడ్లగట్టి పాలకుండలగొట్టి
సంసారులను జేవసాగినారు,
పక్కబెడ్లను, లేగ దూడలబంధించి,
నేయ్యంబులను పాడుజేసినారు,
పండినపంటను, పళ్లెమకాయను
జప్తి జేయించి రైతులనెడిపినారు,

చేయవలసినపనులన్ని జేసినారు
యింక వీరలతో పొత్తు చేలమాకు
వీరితో లెగించుటకమమ్ము జేరరయ్య

సత్యనిష్ఠైక వ్రతనిష్ఠ సాధులార!
ఏడాదికేడాది కెక్కించిపన్నుల
రైతుకొంపల కాలరాచినారు
ఎండినచేలకు పెరిగిమజరాలేక
యిలబాధచే కొంప లణచినారు
పైరుకొక్కక్క-కిస్తు కాధించి, జేధించి
చెడిపి రైతును పమాల్ జేసినారు
తోటపైరులటంచు తోలికారు, మలికారు
యిబ్బడిసిస్తుల దొబ్బినారు

రాక్షసులుమున్నలరపిన శిక్షలెల్ల
మాదుపట్టిభువులుమాపైన మసలజేసి
మమ్ము జేధించుచున్నారు మాన్యులార
బ్రోవరారయ్య ధర్మైక పూజ్యమతిని

కఠినపాషాణ, కర్కశహృందాంతరులైన
ఈజమీందార్ల మాకేలమాకు;
అతిదారుణాపాయ కృతకార్యకరులైన
ఈజమీందార్ల మాకేలమాకు;
పాలితులనిమరి పాటించిరియెనని
ఈజమీందార్ల మాకేలమాకు;
తండ్రిబిడ్డల న్యాయధర్మంబులుపీడిన
ఈజమీందార్ల మాకేలమాకు;
తీరెబుణములువీరితో దీనమైన
మమ్ము కాపాడమంతైన మమతయున్న
... ...
బ్రోవరారయ్య భారత పూజ్యులారా||

మాదుకష్టంబుల మాన్పరమ్మని వేడి
తిరిగి వారమువిడా తెలిపిలేక
లంచాలకోపిదులాపి బ్రోవుమటంచు
మనవిపవులనిసిగి తెనిసినాము
చెరువుకట్టలమట్టి చేరదుతేదని
విలపించి విలపించి విసిగినాము
కంచెలబాధల కనివినిరియెనని
కష్టాలవినిపించ కలిగినాము

కానియొక్కటి చెవినిడి కృతమునరని
మమ్ము పాలించి రెయగని మహితవరుల
పాలనమువద్దు వారిసంబంధమెంద్దు
కరుసత్యాగ్రహమె వారి గర్వమణచి
నిమలమతులనుజేయుకే శరణమనఁడీ||

కడుపుకన్నము లేక కట్టబట్టయులేక
కడుపేదరైతుమి, కృషికులేము
ఎవడికివాడె నిస్తెక్కించియెక్కించి
పండినపంటెల్ల పన్నుద్రింగె
చెరువుమరామత్తు చేయునికతమున
పక్షాలతో పనే వదలిపోయె
లంచాలక్రిందనే లాగికొరవాపరవ
అధికార్లపరఫరా అణచివేసె

రైతుబ్రతుకేద గతుకేద లాభమేద
పిల్లబిడ్డలబ్రతికించు విధమువేద
క్రొత్తనాశ్యమకరయ్య పంకోచపడక
తేవముల గోడ వెలిబడ జేయరయ్య||

—

రండయ్యాపోదాము

రండయ్యపోదాము—రైతుయుద్ధముకేయ
ఖండితముగకంచపుల్ల—మండనూదకనామనకి||
రైతుమాక్కల కాల—రాచివేసినారు
రైతినమటిక్కి—కలిగిపోతిమినా||
పనులగోడినిపించి—బందిలీ కొడ్లమంచి
కపవుమేపెడికంచె—కాలుమెదపకమంచె||
ఆల, "సిపాయిల" పెట్టి—ఇలువాటి కెట్టి
చలమువేరినతిట్టి—సాధించెకొట్టి||

—కొండవీటి పేరిశోం

జమీందార్లను, జస్టిస్‌పార్టీవారిని ఓడించుటలో ప్రజల నుత్తేజపరచిన

రామానాయుడుగారి ఎలెక్షన్‌పాటలు, స్వాతంత్ర్యగీతికలు

ఓటుగావాలనా!

ఓటుగావాలనా! ఓయి కుమారరాజా ॥ఓ॥
వేటికి మీ చుట్టరిక–మెట్లుపచ్చెనయ్యో ప్రజ్ఞ ॥ఓ॥
ఎన్నికార్లు దేవిడిగా–చున్నగాని రైతుమిందర
విన్న పాపావలోని–విన్నియుపరాజా నీకు ॥
పాలపడవంచు మా–పాట్లు కెక్కినోనురా
హోలా ఆటలలో మా–పాలకైనజాదని నీ ॥
ఆలీమెర్జాలో పుట్టి–లమ్మించి దోచినది
చాలక శాసనపథిలో–పాధించుటకుపింగి ॥
చెరువుకట్టలం తెగెనంచు–చెప్పకుంటె దిక్కులేదు
తరమిన్ను హెచ్చగట్టి–దాచాజేసి చంపునీ ॥
నుక్తిలోయికొట్టుకొంటె–మాదపైరైతులగోరు
ధక్తియెట్లగలుగు నీ–పాలనంటె రోతలుట్టె ॥
మంచినుంచి మాటలచే–మమ్ము మోసగించి–కడ
ముంచినావు–నీదుప్రజ్ఞ–మించినావుచాలంచాలు
ఒకవంకజస్టి–వే–రొకవంక–ఓటుభిక్ష–
ఆటనీ పాలనంక–అంతుచెలుము కొంటిమింక ॥
నిన్నుజూచి చెరుకుకోని–నిలిచిననిన్ను శాస్త్రమూ–
లెన్నుచూడమంటివింక–తీరెనయ్యనీకుబుణము ॥
అగచాట్లు పెట్టినావు–ఆటిక చేతికిచ్చినావు–
తెనుదునంచునలుగురిలో–మగతెవముజూపినందు ॥
మీ–ప్రక్కనున్న వారికార్లు–
పట్టుకోలేమయ్యయింక–
దిక్కులేని పక్షులమై దేవులాడుకొనుగాని ॥
ప్రభుశక్తిని మాత్రమింప–బడితివేనిమర్యాద–
ప్రజలశక్తానికీవు–ప్రతినిధివనుట నీగ్గుచేటు ॥
పాలుకు పద్దనిమిదిలక్షలు–సీలిచి పిప్పిజేసి తెచ్చి
కాలదారైతులకుగాను–కర్చుపెట్టనట్టినీకు ॥
మూంగుగానీకున్నవదుల–తొంగిచూచుదోవలేదు
తుంగభద్రిపాపెట్టు–రంగమునకు దెచ్చుటకు ॥
నలుగురి ఆర్డర్లతో నె–నలిగిపోతుంచేయింక
కలగ దివాంజినొకని–కాల్చుటకు దెచ్చినందు ॥
మాలోనము మ్మకేల్చి–పాలింపజాచినావె
కాలముమించిదగుట–కాల్చినది చాలకింక ॥
ఎలుకలపై యాధిపత్య–మిత్తుర పిల్లికినియెంతు
తెలుగనే ప్రాతినిధ్య తత్వమిట్టిదేను సింగి ॥
ఉన్నహక్కులు చాలవని–తిన్నగ పథలోనికెక్కి–
మన్నగలిపిరైతులనుమీ–యున్న తనిబొందుటకు ॥
ప్రజలపక్షి– నీవుబోయి–
పాటుబడుట నమ్మరెవరు
నిజముదెలుసుకున్నారు–నిక్కమింక మోసపోరు ॥

జమీందారు అభ్యర్థి: ఓటుకన్య సంవాదం

అభ్యర్థి: నన్ను పెండ్లాడవే ఓభామా!
నావంకజూడవే ఓభామా! ॥
ఓటుకన్య: నీపొత్తునాకేల పుల్లన్నా!
నీసొత్తునాకేల పుల్లన్నా! ॥
అభ్యర్థి: మాతాతతండ్రులు ఓభామా!
మహిమించు శూరులే ఓభామా! ॥
ఓటుకన్య: మీతాతతండ్రుల, పుల్లన్నా!
చేతలునాకేల పుల్లన్నా ॥
అభ్యర్థి: పత్రాలుగట్టికే ఓభామా!
చావిట్లుగట్టికి ఓభామా! ॥
ఓటుకన్య: పత్రాలగొడవేల పుల్లన్నా!
నీ చావిట్లగొడవేల పుల్లన్నా! ॥
అభ్యర్థి: చెరువులు తవ్వికే ఓభామా!
కాలువలు తవ్వికే ఓభామా! ॥
ఓటుకన్య: చెరువుల కాలువల పుల్లన్నా!
నీవు చెరుపుండినచాలు పుల్లన్నా! ॥
అభ్యర్థి: నాతాత పుండితుడు ఓభామా!
నాతండ్రి ఉత్తముడు ఓభామా ॥
ఓటుకన్య: నీతాతగోడొద్దు పుల్లన్నా!
నీచేత చూపించోయి పుల్లన్నా ॥
అభ్యర్థి: ఒడ్డుపాడుగుచూడు ఓభామా!
దుడ్డురాబడిచూడు ఓభామా ॥
ఓటుకన్య: ఒడ్డుపాడుగుంటేమి పుల్లన్నా!
నీ–దుడ్డుతోనాకేల పుల్లన్నా! ॥
అభ్యర్థి: అందచందాలతో నోభామ!
కొండగా అందరు ఓభామా ॥
ఓటుకన్య: అందాలుచందాలు పుల్లన్నా!
నీ–క్రింద తొక్కుజూపు పుల్లన్నా ॥
అభ్యర్థి: కట్టుకుడుపులతోను ఓభామా!
నా–కంటె పెద్దలులేరు ఓభామా! ॥
ఓటుకన్య: కట్టికుడుచుటకేమి పుల్లన్నా!
కుక్క–కతికిబ్రతకఁజెమాడపుల్లన్నా
అభ్యర్థి: ఈనీచువారిలో నోభామా!
నాపాటిజూపించు మోభామా! ॥
ఓటుకన్య: పలికిబొంకుటలోను పుల్లన్నా!
నీ–పాటివారెవరయ్య పుల్లన్నా! ॥
అభ్యర్థి: మాటనుతప్పకే ఓభామా–
మట్టు–మర్యాదదప్పకే ఓభామా ॥
ఓటుకన్య: పాటీపాటీకేమి పుల్లన్నా!
లోక–పాత్యమేచాలదాపుల్లన్నా ॥
అభ్యర్థి: వాదువిరోధులు ఓభామా–
నను రట్టుచెడుదురే ఓభామా! ॥
ఓటుకన్య: చేతిల్లోచెడ్డుంచె పుల్లన్నా!
ప్రజలం–
చెప్పకొందురునిజమె పుల్లన్నా ॥

రైతుకే ఓటివ్వవలెనన్నా

రైతుకే ఓటివ్వవలెనన్నా–
నీకష్టములు రైతుప్రతినిధి చెప్పగలడన్నా!
రైతనని పిట్టలిగితీసుక–
రైతుకొంపల గూల్చబట్టను
నీతిగాదను జ్ఞానమున నీ–
గోతిలోపల ద్రోయుసందెను ॥రైతు॥
విందుతిండికి లొంగవలదన్నా!–
ఒకపూటతిండికే ముందుఆకలి దీరుచెట్లన్నా!
విందుతిండితో మోసపోయి–
మందమతులకు ఓట్లనిచ్చి
అందులోధనుడెలిసి వెనుకను–
ముంద లాభములేదు నిజమగు ॥రైతు॥
మంచిచెడ్డల వరయవలెనన్నా!–
లోకంపునడవడి–కొంచమైనను
తెలియవలెనన్నా
మంచిచెడ్డల బోలిమాని–
వంచెనచె నీకడుపునింపిన
పొందినిన్ను యధ్రోగతికి ద్రో–
యించుకాలము వచ్చుచున్నది ॥రైతు॥
ముందుసాలక జారవలదన్నా!–
అధ్యర్థులెవరో–పొందుగా
యోచించిచెప్పన్నా
ముందు పాలుపారి యోగ్యుల–
క్రిందజేరియు పరులకొపగిన
అందుగలిగెడు చెరుపురైవన–
మందరము కుందెదమగావున ॥రైతు॥
ముందుకాలము రైతుదేనన్నా!–
నిదురించకనుసీ–వందుపాల్గొన సిద్ధపడుమన్నా!
ముందుకాలములోన నీవా–
నంద పడగల శేఖలంన్నవి
కందువదె శెలశెల్ల వారక–
ముంచెస్థానము పాక్రమింపను ॥రైతు॥
పన్నులతో చంపేసివారన్నా!–
నీ కష్టసుఖముల–తిన్నగా చెప్పేటివారన్నా!
నీవేక చూపించోయి పుల్లన్నా ॥
అభ్యర్థి: ఒడ్డుపాడుగుచూడు ఓభామా!
దుడ్డురాబడిచూడు ఓభామా ॥
ఓటుకన్య: ఒడ్డుపాడుగుంటేమి పుల్లన్నా!
నీ–దుడ్డుతోనాకేల పుల్లన్నా! ॥
అభ్యర్థి: అందచందాలతో నోభామ!
కొండగా అందరు ఓభామా ॥
ఓటుకన్య: అందాలుచందాలు పుల్లన్నా!
నీ–క్రింద తొక్కుజూపు పుల్లన్నా ॥
అభ్యర్థి: కట్టుకుడుపులతోను ఓభామా!
నా–కంటె పెద్దలులేరు ఓభామా! ॥
ఓటుకన్య: కట్టికుడుచుటకేమి పుల్లన్నా!
కుక్క–కతికిబ్రతకఁజెమాడపుల్లన్నా
అభ్యర్థి: ఈనీచువారిలో నోభామా!
నాపాటిజూపించు మోభామా! ॥
ఓటుకన్య: పలికిబొంకుటలోను పుల్లన్నా!
నీ–పాటివారెవరయ్య పుల్లన్నా! ॥
అభ్యర్థి: మాటనుతప్పకే ఓభామా–
మట్టు–మర్యాదదప్పకే ఓభామా ॥
ఓటుకన్య: పాటీపాటీకేమి పుల్లన్నా!
లోక–పాత్యమేచాలదాపుల్లన్నా ॥
అభ్యర్థి: వాదువిరోధులు ఓభామా–
నను రట్టుచెడుదురే ఓభామా! ॥
ఓటుకన్య: చేతిల్లోచెడ్డుంచె పుల్లన్నా!
ప్రజలం–
చెప్పకొందురునిజమె పుల్లన్నా ॥

కుమారరాజా ఏలపదాలు

మాయమాటలన్ని జెప్పి–
మావు ఓటులన్నదీసుక
మమ్ము యేడిపించుట న్యాయమా–
ఓ కుమారరాజా!
మామకునురు తిప్పక తిరుగుమీమా ॥
ఊరకమేపులో పెరుకంచెల–
నూర్లకొలది పెంచిపేడు
తోరనట్లు నడవమంటావా–ఓ కుమారరాజా!
నేరములేకుంటె నంటావా ॥
కంచెకిస్తు కట్టలేము–
గ్రామమొదిలి పోదామంటే–
దారిన పోనివ్వనంటావా–ఓ కుమారరాజా!
డొరకుంటె కేసులంటెడుతావా! ॥
పాతదిక్రీలన్ని తెచ్చి–
పరమదౌర్జన్యముతోవచ్చి–
పండువంటి కాపురాలనూ–ఓ కుమారరాజా!
పాడుజేస్తివి కనికరములేక ॥
కిస్తుబాకీ కట్టలేసి–
సివిలుజైలులోన ద్రోసి–
చేయరానిపనులు చేస్తావా–ఓ కుమారరాజా–
పెద్దకాలం కొంపముదస్తావా ॥
లంచాలింకపెట్టలేము–
రాజ్యమైనా వదిలేయుంటే–
కించిత్తైనా మనసులాగవుగా–
ఓ కుమారరాజా!

మంచిచెడ్డల వరయలేవుగా ॥
కంచెలోపిపోక చిరుపు–
గర్భంలో మేయకపులుల–
దంది బండిల్‌దొడ్లో పెడతావా–
ఓ కుమారరాజా!
కొంచెమైనా న్యాయమురూపవుగా ॥
అక్రమంగా దొడ్డోగొట్టి–
అన్యాయంపు జేనులంపెట్టి–
అమనుజేమనుతో రాజ్యంచేస్తావా–
ఓ కుమారరాజా–
ఆపలుకొంతకె మోపందిస్తావా ॥
నిరపరాధుల కొంపలుకూల్చి–
నిత్యహస్తులతోనూ దిల్చి–
రామమాని రాజ్యమేలేవా–ఓ కుమారరాజా–

చిలుకపాట

మిన్నుమున్నెరుగక–మీదుకంచెరుగక
మెలగెదవేటికే చిలుకా–
ఎన్నార్లబ్రతికినా–ఏమిపాప్రాజ్యమే
కొన్నాళ్లైగా రామచిలుకా ॥
నీతోటవండ్లయిన, నీకుకొంకపోయె–
నీకెంతగర్వమే చిలుకా!
నీతోటివారిలో–నీచమాయెనుబ్రతుకు–
నిన్నెవ్వరెంతురే చిలుకా ॥
పరులపంచకుచోయి–ఫలములను ఆసింక–
పనిదేమిగలిగెనీ చిలుకా!
పరులనీతోటలో–బడిలొల్లగొట్టంగ–
పలుకవేమే రామచిలుకా ॥
వాకట్టుగట్టినీ–వైభవమురాయింప–
వారినెమ్మదించ చిలుకా!
తోటలన్నియులోలిచి–ఎగరమనుచున్నారు–
ఎట్టులెగిరెదో రామచిలుకా ॥
కండ్లల్లోమమ్మేసి–కాయలన్నియుగోసి–
కడుపుమాడ్చిరిన్ను చిలుకా!
కటకటా! నీవమ్మకించిక చాలింది–
కడుపవేమీవారి చిలుకా ॥
నీతోటకాలారా–నిన్నుదిరుగగనీక–
నీకాళ్లునిత్తిరిచే చిలుకా!
నీకిల్లిసౌత్తంచు–నీలచేమురిసేవు–
నీసొంటమ్మట్టిగా చిలుకా ॥
ఇనుపకమ్ములమధ్య– నిరికించిననుగాంచి–
ఇకిలించుచున్నారు చిలుకా!
తినుటకుఫలములా–వనుటకురెక్కలా–
కనవేమోనము రామచిలుకా ॥

తుపాకిదపాట

కావెరావే రైతుతుమ్మెదా–
యింక–రావేలకేవె తుమ్మెదా–
నీవాడ నోరులున్నారు తుమ్మెదా–
పచ్చి–వారి పోద్రోలవే తుమ్మెదా ॥
దొంగతుమ్మెదలాచ్చి తుమ్మెదా–
నీదు–తోటలోబడ్డాయి తుమ్మెదా–
నీతోటెల్లచెడిపోయె తుమ్మెదా–
యింక–తొందరగమేల్కొవె తుమ్మెదా ॥
కొమ్మలవిరిచెవే తుమ్మెదా–
పూవు–రెమ్మలాచెరిచెవే తుమ్మెదా–
మొగ్గలంచిరియ తుమ్మెదా–
యింక–నుగ్గిపోతున్నాయి తుమ్మెదా ॥
అందమంతకెడిపోయె తుమ్మెదా–
తోట–చందమంతకెడిపోయె తుమ్మెదా–
అందచందములేని ఆతోటమొనుకే–
పాండుగావారిని పామ్మనితిమనవె ॥

—గంధర్వ (డి) కేతిలో

నా జీవిత విశేషాలు

శ్రీ రామానాయుడుగారు 'నా జీవిత విశేషాలు' శీర్షికతో స్వీయచరిత్ర కొంతవరకు వ్రాసినారు. దానిని యీ వారం ప్రారంభిస్తున్నాము. ప్రతి వారం జమీన్ రైతు పాఠకులకు దీనిని అందించగలము. నాయుడుగారి స్వహస్తూరి పరిచయ వాక్యాలతోనే మొదలు పెడుతున్నాము.

— సం. జ. రై.

(ఆత్మకథా ప్రారంభం)
నా స్వీయచరిత్ర వ్రాయవలయుననే
ఉద్దేశ్యంలేదు. ముఖ్యమైన వారెందరో
తమ గ్రంథాలు [illegible]
[illegible] "నా జీవిత విశేషాలు"
వ్రాయ బూనుకున్నాను.

4-4-1954 ఉగాది నాడు [illegible]
[illegible] "ఆంధ్రప్రభ"
(దినపత్రిక) సంపాదకులు నార్ల వెంక
టేశ్వరరావు గారు నన్ను [illegible]
[illegible] వారికి
తగు కృతజ్ఞతలు.

[illegible]
[illegible]
[illegible] అందువలన
[illegible]
[illegible]

నెల్లూరు [illegible]
[illegible]
గాంధీ [illegible] దినం.



జమీన్ రైతోద్యమ పుడుకురోజులలో శ్రీ రామానాయుడుగారు

జననం

నా జననం, ఖర నామ సంవత్సర, వైశాఖ [illegible] వారం, 1891 సం|| మే నెల తే [illegible] వివరాలు తెలియవు.

నా తల్లి అచ్చమ్మ, తండ్రి రాఘవులు నాయుడు గారలు.

నెల్లూరు తాలూకా, ఇందుకూరుపేట ఫిర్కా, కొత్తూరు (దీనిని యిదివరకు [illegible] పేట అని నా చిన్నతనంలో వాడు [illegible] విన్నాను.) గ్రామంలో పడమర ప్రక్క నేమూడి ఖండ్రిగలో కొత్తగా కట్టిన ఒక పూరింటిల్లో నా జననం.

నా సోదర, సోదరీమణులు

నా పెద్దన్న శేషయ్యనాయుడు, రెండవ అన్న బక్కినాయుడు, నా అక్క వెంకట సుబ్బమ్మ, నా చెల్లెలు సుబ్బమ్మ అనువారలు—

నా పెద్దన్న కోవూరు తాలూకా పార్ల [illegible] పార్లపల్లి యానాదినాయుడు గారి కుమార్తె సంజీవమ్మ గారిని వివాహమాడి నాడు.

నా రెండవ అన్న బక్కినాయుడు గారు గంగపట్నంలో రాయపు లక్ష్మమ్మ గారి కుమార్తె మీనమ్మను వివాహమాడినాడు.

నా అక్క వెంకటసుబ్బమ్మను కొత్తూరు [illegible] దువ్వూరు పిచ్చినాయుడు గారి కిచ్చిన్నీ, నా చెల్లెలు సుబ్బమ్మను మా మేనత్త కొడుకు [illegible] ఆదెయ్యనాయుడు గారికిచ్చిన్నీ వివాహము చేసినారు.

విద్యాభ్యాసం

కొత్తూరులో జానకిరామయ్య గారి వీధి బడిలో కొంత కాలం, పాటూరు [illegible] గారి వీధిబడిలో కొంత కాలమున్నూ, తర్వాత 3, 4, తరగతులు ఇందుకూరుపేటలో శ్రీ ధరణికోట [illegible] గారి అధ్వర్యాన నడుప బడుతుండిన బోర్డుస్కూలులోను విద్యాభ్యాసం జరిగింది.

నేను 1903లో ప్రైమరీ పరీక్ష అయినాను. ఇంగ్లీషువిద్య అంతకుముందెప్పుడో మా పూర్వీకులు ప్రారంభించడం, వారు చనిపోవడం జరిగినందున నాకుగాని, నా అగ్రసోదరులకు గాని యింగ్లీషు చెప్పించలేదు. యింగ్లీషు చదువుకుంటే చనిపోతారనే ఒక అపవాదు ఏర్పడ్డది.

నా తండ్రి

1900–1903 సం||లోపల నా తండ్రి చనిపోయినట్లున్నది. అప్పటికి నాకు 10యేండ్ల వయస్సు వుంటుంది. పూర్తిగా తెలియదు. మా తండ్రిగారు చనిపోయినప్పుడు అందరు యేడుస్తుంటే, నాకు అర్ధణా యివ్వవలసివుండి అది యివ్వకుండా చనిపోయినాడేఅని ఏడ్చాను.

నా తండ్రిగారు గూడూరు తాలూకా గునపాటిలో కొంతకాలం దత్తువున్నట్లు, కోవూరు తాలూకా గోగులపల్లెలో కొంత కాలం కరిణీకం చేసినట్లు, కొంతకాలం సన్యాసులలో కలిసిపోయి తమిళనాడులో ఘటికాచలంలో వుండగా, మా పినతండ్రి పట్టాభిరామయ్యగారు వెళ్లి తీసుకువచ్చినట్లు తెలుస్తుంది. నాకు వూహ తెలిసిన తర్వాత మా తండ్రి యిందుకూరుపేట పెద్దకాపుగా వుండడం, యిద్దరిలో ఒకరిని [illegible] మా తండ్రిగారిని తీసివేయడం జరిగింది.

మా యాస్తిపాస్తులు

పూర్వం కరణాల మా పెద్దలు కావడం వల్ల భూములు హెచ్చుగా సంపాయించారు. అప్పుడు భూములివ్వడం కరణాల చేతుల్లో వున్నందున అడిగేవాళ్ళు లేరు. మా పెద తండ్రి [illegible] నాయుడు, మా తండ్రి ఏకకుటుంబంగా వున్నప్పుడు 300 యకరాల దాకా భూములు వున్నవట. విపరీత వరుమానాలు, అమిత ఖర్చులు, కావలసినంత దర్పం వున్న దినాలవి. వరుమానానికెక్కువ ఖర్చులు హెచ్చి నానాటికి ఆస్తిపాస్తులు కరిగిపోయినవి. మా తండ్రి చివరిదినాల్లో షుమారు 29 యకరాల మాగాణివుండి, అది కూడా శేషుశెట్టి స్వాధీన ఆయకంలోవుండి అట్లానే పోయింది. నా విద్యాభ్యాసం పూర్తి అయ్యేప్పటికి నిరాధారత ఏర్పడ్డది.

(సశేషం)

నెల్లూరు మున్సిపాలిటీ ప్రకటన

మున్సిపల్ మార్కెట్లు, [illegible], బండ్లదొడ్లు, బస్టాండ్లు, లారీస్టాండు వగైరాలలో 1959–60 సంవత్సరములో రుసుము వసూలు చేయుహక్కును మరియు మున్సిపల్ స్థలములలో ఆడ్వర్టైజుమెంటు బోర్డులు యుంచుకొను హక్కుయున్నూ, మద్రాసు - ఆత్మకూరు బస్టాండులలోని మునిసిపల్ స్టాలులు, మునిసిపల్ డిపార్టుమెంటు బంకులు 1–4–59 నుండి 3 సంవత్సరములు వాడుకొను హక్కుయున్నూ మునిసిపల్ ఆఫీసులో 26–2–59 తేది శుక్రవారం పుదయం 9 గం|| నుండి బహిరంగముగా ఏలము వేయబడును. సదరు ఏలము షరతులు, గుత్త నిబంధనములు వగైరాల వివరములు మునిసిపల్ ఆఫీసు పని చేయు కాలంలో విచారించి తెలిసికొనవచ్చును.

— జి. నరసింహస్వామి, కమిషనరు.
మునిసిపల్ ఆఫీసు - నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.